epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Srikakulam ,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

12-10-2024
శనివారం సంపుటి: 30
సంచిక: 255 పేజీలు: 14 వెల: 6.50

విశాఖపట్నం
: fb.com/vaartha




**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ సోమవారం



# మూడు కోట్ల మందికి చంద్రన్న బీమా

## పేదలందరికి వర్తించేలా పథకం సిద్ధం, కుటుంబంలోని అందరికి బీమా వర్తింపు

### ఐఎఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో కమిటీ, త్వరలో సర్కార్‌కు నివేదిక: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదలందరికీ వర్తించేలా చంద్రన్న బీమా పథకం సిద్ధమవుతోందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఎక్స్ సామాజిక మాధ్యమం వేదిక ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ గతంలో తమ ప్రభుత్వంలో అమలు చేసిన ఈ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.ఈ పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చి వాగ్దానాలకు అనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. కుటుంబంలో సంపాదనపరుడికే కాకుండాఅందర్నీ బీమా పరిధిలోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 1.21 కోట్ల కుటుంబాల్లో 3.07 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం కలిగేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. 18-70 ఏళ్ల వయస్కులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షల బీమా మొత్తం చెల్లిం చాలని ఆరుగురు ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో ఏర్పాటైన కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. చంద్రన్న బీమా పథకంపై ఈ కమిటీ ప్రభుత్వానికి త్వరలో సమగ్ర నివే దిక అందజేయనుంది. ముఖ్యమంత్రిచంద్రబాబు సూచనల మేరకు దీనికి మార్పుచేర్పులు చేసి పథకం అమలుకు ప్రభు త్వం చర్యలు తీసుకోనుంది. వైకాపా ప్రభుత్వంలో వైఎస్సార్ బీమా పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. వైకాంగ్రెప్ పార్టీ ప్రభుత్వంలో వైఎస్సార్ బీమా పథకం అమలు అస్తవ్యస్తంగా తయారైంది. క్లెయిమ్ చేసిన 15 రోజుల్లో బీమా మొత్తం బాధిత కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. గత మూడేళ్లలో భారగా క్లెయిమ్‌లు పెండింగ్‌లో పెట్టారు. కూటమి ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం పేరును చంద్రన్న బీమాగా మార్చడంతో పాటు ఎక్కువ మంది సేవలకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటోంది. బీమా మొత్తాన్ని కూడా పెంచుతోంది. గతప్రభుత్వంలో అమలు చేసిన వైఎస్సార్ బీమా పథకంలో భారీగా క్లెయిమ్‌లను పెండింగ్‌లో పెట్టారు. ఆ >>2



# పోలవరానికి రూ.2348 కోట్లు విడుదల

## కేంద్రం ఆదేశం

2లో





# 'రాజకీయం' మీకెందుకు?

**అధికారులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు**

**నిర్దేశిత లక్ష్యాలు, విధుల పరిధిలోనే పని చేయాలి**

**రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు: సిఎం**

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులు రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు,తమ విధుల పరిధిలోనే ఉండాలన్నారు.ఇందుకు భిన్నంగా తమ పరిధిదాటి రాజకీయ ప్రకటనలు చేస్తున్న కొందరు అధికారులను కట్టడి చేయాలని ప్రభుత్వ ప్రధాన కర్యాదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితరంశాలపై అందుకు సంబంధించి మాత్రమే మాట్లాడాలన్నారు.ఇది కచ్చితమైన నిబంధనగా గుర్తించాలన్నారు.చాలా సందర్భాలో ప్రభుత్వ విధాన నిర్ణయాలకు భిన్నంగా అధికారులు మాట్లాడుతున్నారన్నారు.కార్యచరణ లేకుండా ప్రకటనలు చేయడం వలన ప్రజలు సందిగ్ధంలో పడతారన్నారు. ముఖ్యంగా మీడియా ముందు పరిపాలనా అంశాలు మాత్రమే మాట్లాడాలని రాజకీయ అంశాలను నాయకులు చూసుకుంటారన్నారు.ఎందుకు అధికారులకు రాజకీయాలని ఆయన వ్యాఖ్యానించారు. సచివాలయంలో ఒక కీలక సమావేశంలో మంత్రి లోకేశ్ ఇందుకు సంబంధించిన కొన్ని ఘటనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. విశాఖలో ఇసుక ధరకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితిని నాయకులు వివరించినా ఉన్నతాధికారులు వాస్తవాన్ని కప్పిపుచ్చి అదేమీలేదని చెప్పే ప్రయత్నం చేయడం, అనంతపురంలో రాములవారి రథాన్ని వైకాంగ్రెస్‌పార్టీ నేతలు తగలబెడితే అందులో రాజకీయ ప్రమేయంలేదని ఎస్పీ చెప్పడం విజయవాడలో వరదలపై కొందరు అధికారులు అత్యుత్సాహంతో చేసిన ప్రకట నలు ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేవిగా ఉన్నాయని వివరిం చారు. అధికారులు ఇలా బహిరంగ ప్రకటనలు చేయ డం తగదని చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలిసింది. మంత్రులు ప్రజాప్రతినిధులు సైతం సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను వివరించే సందర్భాల్లో చాలా సమన్వయంతో ఉండాలన్నారు.ముఖ్యంగా మద్యం పాలసీ, ఇసుక వ్యవహారాల్లో జోక్యం సహించనని స్పష్టం చే >>2




# జపాన్ సంస్థ 'హిడాంక్యో'కు నోబెల్ 'శాంతి'


**స్టాక్‌హోం, అక్టోబరు 11:** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి-2024 జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థకు దక్కింది. ఆ దేశంలోని హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన ఈ సంస్థ పోరాడుతోంది. ప్రపంచాన్ని అణ్వాయుధ రహితంగా మార్చేందుకు కృషి చేస్తుండడంతోపాటు బాధితుల జీవితగాథల్ని ఉదహరిస్తూ మరోసారి అణ్వాయుధాలను వాడకుండా ప్రయత్నాలుచేస్తున్నందుకు ఈ ప్రతిష్టాత్మక >>2



# మళ్లీ తుఫాను ముప్పు

## 3 రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. >>2




# రేషన్ కార్డుపై తక్కువ ధరకే వంటనూనెలు

## -మంత్రి నాదెండ్ల

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని దుకాణాల్లో శుక్రవారం నుంచి నెలాఖరు వరకు పామోలిన్ లీటరు రూ.110 సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.124చొప్పున విక్రయిం చనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డుపై మూడు లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్‌ఫ్లవర్ ఆయిల్ చొప్పున నిర్ణయించిన ధరలపై అందిం చనున్నట్లు వివరించారు. ప్రజలకు విక్ర యించే సరకుల నాణ్యత ధరలపై విజయ వాడలోని గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్డులో ఉన్న రైతు బజారును మంత్రి నాదెండ్ల పరిశీలించారు. వంట నూనెలు,ఉల్లి,టామాటా విక్రయాలపై విని యోగదారులనుంచి సమాచారం తెలుసు కున్నారు,రైతు బజారుల్లోని పచారీ విక్ర యకేంద్రాల వద్ద నూనెలు ధరల బోర్డులు పెట్టించారు.అంతకు ముందు మంత్రి పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో వంటనూనెల సరఫరాదారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వర్తక సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయలన ధరల నియంత్రణపై చర్చించారు. ఇండోనేషియా, మలేసియా ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజీ ఖర్చులు పెర గడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు వివరించారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్రమంతా ఒకే ధరపై విక్రయించాలని మంత్రి మనోహర్ వారికి సూచించారు.

**పవన్ పేరుతో బెదరింపులు..కాకినాడ డిఎఫ్‌ఒపై విచారణకు ఆదేశం** 2లో





శుక్రవారం విజయవాడ రైతుబజారులో ఆయిల్ ధరలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి నాదెండ్ల మనోహార్

# జిఎస్‌టి స్కాం కేసులో ఇడి ఎంట్రీ..ఇసిఐఆర్ నమోదు

## నిందితుడుగా మాజీ సిఎస్ సోమేష్ కుమార్

## బిఆర్ఎస్ ముఖ్యులపైనా కేసుకు రంగం సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన జీఎస్‌టి స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కే సు నమోదు చేసింది. గత జూన్ నెలలో వెలుగు చూసిన ఈ గోల్‌మాల్‌పై మొదట హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించడం తెలిసిందే. జీఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో ఈ గోల్‌మాల్ జరిగిందని మొదట ఆరోపణలు రాగా ఇది నిజమని తేలి చివరకు 1400 కోట్ల రూపాయలకు పైగా గోల్ మాల్‌కు దారితీంది. ఈ స్కాంలో ఎ1గా వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఎ2గా ఉ ప కమిషనర్ శివరాం ప్రసాద్, ఎ3గా సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబు, ఎ4గా ప్లియంటో టెక్నాలజీస్, ఎ5గా మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ వున్నారు. ఈ కేసులో నిందితులకు మొదట సిసిఎస్, ఆ తరువాత సిఐడి తాఖీదులు ఇచ్చిందన వార్తలు వచ్చినా వీటిని ఉన్నతాధికారులు ధృవీకరించలేదు. గత బిఆర్ఎస్ హయాంలో బోగస్ ఇన్వాయిస్ సృష్టించి పెద్ద ఎత్తున ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత ఆడిట్ లో మొదట వెలుగు చూసింది. ఈ కేసులో ఎలాంటి వస్తువులు సరఫరా చేయక పోయినా బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపె నీలరే ఐజీఎస్‌టి చెల్లింపులో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజిఎస్‌టి కింద 1400 కోట్ల రూపాయలను అక్రమంగా పన్నుల కింద పలు కంపెనీలకు బ దిలీ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు. డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్, హైదరాబా ద్ ఐఐటి ప్రొఫెసర్ శోభన్ బాబులు జీఎస్‌టికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీస్‌తో ముందుగా కుమ్మక్కైనట్లు పోలీసుల విచారణలో తేలి ంది. వీరికి అప్పట్లో చీఫ్ సెక్రటరీగా వున్న సోమేష్ కుమార్ సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పట్లో వాణిజ్య పన్నుల శాఖను ఆయన స్వయంగా ప ర్యవేక్షించే వారు. దీనిపై సిసిఎస్ పోలీసులు మరింత ఆరా తీయగా ఈ స్కాం కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, దేశ వ్యాప్తంగా మరో ఆరు రాష్ట్రాలలో 220 కంపెనీలకు మించి నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందించారని తేలింది. కాగా ఈ స్కాంలో 1400 కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు నిర్ధారణ కా వడం, ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా నిందితులుగా వుండడం, ఇతర రాష్ట్రాల కంపెనీలు కూడా లబ్ది పొందడంతో మొత్తం వ్యవహారంపై నిగ్గు తే ల్చేందుకు ఈడీ రంగంలో దిగింది. ఈ కేసుకు సంబంధించి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవలే ఏడుగురిని ఈడీ అరెస్టు చేసింది. వారిచ్చిన సమాచారంతో వెలుగు చూసిన వాస్తవాల ఆధారంగా తెలంగాణలో రట్టయిన జీఎస్‌టి గోల్‌మాల్‌లో అన్ని విషయాలను రట్టు చేసేందుకు ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. ఇందులో మా జీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌ను నిందితుడుగా చేర్చింది. ఆయనతో పాటు ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న వారిని కూడా నిందితులుగా పేర్కొంది. 75 కంపెనీలకు సంబంధించిన ఐటి రిటర్నుల సమాచారం తెలియకుండా చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను మార్చడంలో సోమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారని ఈడీ విచారణ లో తేలిందని సమాచారం. దీనివల్ల ఏకంగా సర్కారు ఖజానాకు 1400 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఈడీ తేల్చినట్లు తెలిసింది. మొత్తం స్కాంలో వెయ్యి కో ట్ల రూపాయలు తెలంగాణ బేవరెజెస్ కార్పొరేషన్‌కు సంబంధించినది కాగా మరో 11 సంస్థలకు సంబంధించిన 400 కోట్ల రూపాయల ఐటిసి నగదును క్లెయిమ్ చేసి నట్లు తేలిందని సమాచారం. కాగా ఈ కేసులో నాటి బిఆర్ఎస్ నాయకులపైనా కేసు నమోదు చేయన్నుట్లు సమాచారం.

# 'రాజకీయం' మీకెందుకు?

>> సారు, ఇక ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు భారీ వర్షాలు వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్లు పునరుద్ఘాటించారు. రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హోల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లుకూడా మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65 వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తి చేయగలం అనేది మదింపు చేసుకుని టార్గెట్ పెట్టుకుని పనులుపూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వరదలతో రోడ్ నెట్ వర్క్‌లకు తీవ్ర నష్టం జరిగిందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగాఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సీఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4565 కి.మీ, రోడ్లలో మరమ్మత్తు పనులు చేసేందుకు రూ.186 కోట్లు వివిధ జిల్లాల్లోగుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసిపనుల చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్‌ఓబి ల భూ సేకరణ కోసం పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చెయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్ గత శక్తి వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్‌ఓబి లను త్వరగా చేపట్టి పూర్తి చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లుకొందరు సక్రమంగా పని చేయడం లేదని పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు. అమరావతి తూర్పుబై పాస్ విజయవాడ- హైదరాబాద్, హైదరాబాద్- బెంగళూరు హైవేల విస్తరణ, హైదరాబాద్ నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ కారిడార్ కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం అన్నారు.

# పవన్ పేరుతో బెదరింపులు..కాకినాడ డిఎఫ్‌ఒపై విచారణకు ఆదేశం



**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ డిఎఫ్ఓ రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఈ అంశానికి సంబంధించిన అభియోగాలు, ఇతరంశాలపై అందుబాటులో ఉన్న అధికారులతో చర్చించారు. అటవీశాఖాధికారులు తన పేరు, కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాకినాడ అటవీశాఖాధికారిగా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్‌రెడ్డి మైనింగ్ వాహనాల విషయంలో కొన్ని రకాల ఆంక్షలు విధించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన పేషీ ల్లోని ఉన్న తాధికారులతో సన్నిహిత సంబంధాలున్నాయని వారి పేర్లు చెప్పి, మైనింగ్, అటవీ శాఖ అధి కారులను ఫోన్ చేసి బెదిరిస్తున్నట్లు అభియో గాలున్నాయి. ఈ వ్యవహారంపై డిప్యూటీ సిఎంకు పలు ఫిర్యాదులు అందాయి. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ విచారణకు ఆదేశించారు. విచారణాంశాలపై తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని, ఆయనపై అభియోగాలు నిజ మైతే తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నోబెల్ 'శాంతి'

>> పురస్కారం వరించింది. 'హిరోషిమా, నాగసాకి అణుబాంబు నుంచి ప్రాణాలతో బయటపడిన వారు శారీరక సమస్యలు, విషాద జ్ఞాపకాలతో జీవిస్తున్నప్పటికీ వారిని గౌరవించాలని భావిస్తున్నాం. శాంతి, విశ్వాసం పెంపొందించ డానికి వారి విలువైన అనుభవాలను ఉపయో గించు కునేందుకు శాంతి బహుమతిని ఇవ్వాలని నిర్ణ యించాం' అని నోబెల్ బృందం పేర్కొంది. జపాన్ నగరాల్లో అణ్వాయుధాల బారిన పడిన బాధితుల ఉద్య మాన్ని హిబాకుషాగా పేర్కొంటారు. దీనిలో జపాన్‌కు చెందిన 47 రాష్ట్రాల్లో పోరాడుతున్న సంస్థల ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు, వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 14వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాలతోపాటు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించగా.. శుక్ర వారం నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ నెల 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

# మళ్లీ తుఫాను ముప్పు

>> ఏపిని వర్షాలు వణికిస్తున్నాయి. వరుస తుపానుల ప్రభావంతో ఇటీవల వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయంకాగా నదులు వాంగలువంకలు పొంగిపొర్లి ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎడతెరిపి లేకుండ కురిసిన వర్షాల వరదల కారణంగా పలువురు మృత్యువాత పడ్డారు. పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టాల నుంచి తేరుకోకముందే మరోసారి ఏపీ లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. దక్షిన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రెండు మూడు రోజుల్లో వాయుగుండంగా బలపడుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్టాల్లో తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# రతన్‌టాటాకు భారత్ రత్న ఇవ్వాలని కేంద్రానికి తీర్మానం

## మహారాష్ట్రలో ప్రతియేటా

## రతన్‌టాటాపేరిట ఉద్యోగరత్న అవార్డు

**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్రప్రభుత్వం దివంగత పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటాపేరిట ప్రతి ఏటా పారిశ్రామిక ఉద్యోగ్‌రత్న అవార్డు ఇచ్చేందుకు నిర్ణయించింది. అంతేకాకుండా పారిశ్రామికరంగంలో అవిరళ కృషిచేసి దేశ ఆర్థికవృద్ధికి కీలక బాటలువేసిన టాటాగ్రూప్ దివంగత ఛైర్మన్ రతన్‌టాటాకు భారతరత్న పురస్కారం ప్రధానంచేయాలని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే అధ్యక్షతన జరిగిన సమావేశం తీర్మానించింది. అసెంబ్లీ సమావేశంలోనే ఈ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఇప్పటికే గత ఏడాది రతన్‌టాటాకు ఉద్యోగరత్న అవార్డును మహారాష్ట్రప్రభుత్వం ప్రధానంచేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వంనుంచి కూడా టాటాకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది. అలాగేపరిశ్రమల కోసం ఏర్పాటుచేసిన ఉద్యోగ్‌భవన్‌ను రతన్‌టాటాపేరుతో ఇకపై ఉద్యోగ్‌భవన్‌గా నామకరణంచేసేందుకు కూడా కర్ణాటక అసెంబ్లీ తీర్మానించింది. ప్రస్తుతం నారిమన్ పాయింట్‌లో ఈ ఉద్యోగ్‌భవన్ నిర్మాణంలో ఉందని 700 కోట్లతో ఈభవనం నిర్మాణంజరుగుతున్నట్లు మంత్రి ఉదయ్‌సామంత్ తెలిపారు. ఇకపై ప్రతిఏటా ఇచ్చే ఉద్యోగ్‌రత్న అవార్డును రతన్‌టాటా ఉద్యోగరత్న అవార్డుగా పిలుస్తారు. మహారాష్ట్ర భూషణ్ అవార్డు ప్రాతిపదికన ఈ అవార్డును ఏర్పాటుచేసారు.



శుక్రవారం వియెంటియాన్‌లో లావోస్ ప్రధాని సెనెక్సే సిఫాన్‌డోన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# పోలవరానికి రూ.2348 కోట్లు విడుదల: కేంద్రం ఆదేశాలు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించినట్లుగానే పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర జల శక్తి శాఖ అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2348 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖాతాకు సర్దుబాటు చేయాలని సీనియర్ జాయింట్ కమిషనర్ డీసీ భట్ ఢిల్లీలోని ప్రిన్సిపల్ ఎకౌంట్స్ అధికారికి లేఖ రాశారు. రెండు రోజుల కిందట ఆర్థిక శాఖ ఈ నిర్ణయం తీసుకోగా దానికి అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలిచ్చింది. పోలవరం ప్రాజెక్టునిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లోని కంటింజెన్సీ ఫండ్ నుంచి అడ్వాన్సుగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. నాబార్డు రుణం ద్వారా కాకుండా కేంద్ర బడ్జెట్‌నుంచే నిధులిస్తున్నారు. దీంతోపాటు మరో రెండు కేటగిరీల కింద కూడా గతంలో చేసిన ప్రాజెక్టు పనులకు కేంద్ర జల శక్తి శాఖ నిధులు రీయింబర్స్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒక కేటగిరీలో రూ.383.227 కోట్లు మరో కేటగిరీలో రూ.76.463 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలిచ్చింది. దీంతో పోలవరం ప్రాజెక్టు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.2807 కోట్లు విడుదలయ్యాయి. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా నిధులిచ్చేందుకు నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం దీనికి కొన్ని షరతులు విధించింది. ప్రస్తుతం ఇచ్చిన రూ.2348 కోట్లలో 75 శాతం నిధులు ఖర్చు చేస్తేనే తదుపరి విడతనిధులు విడుదలచేస్తాం. తదుపరి విడతనిధులు విడుదల చేయాలంటే నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పోలవరం నిర్మాణ పనులు జరగాలి. ఆలస్యమైతే స్పష్టమైన కారణాలు గుర్తించాలి. చక్కదిద్దేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అథారిటీ కేంద్ర జల శక్తి శాఖకు తెలియజేయాలి. పోలవరం పనులు పూర్తి చేసేందుకు సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని. కేంద్ర మంత్రిమండలి ఆమోదించిన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టు సవరించిన నిర్మాణ షెడ్యూల్‌ను ఒప్పందంలో పొందుపర్చాలి. ఇప్పుడిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిధులను ఒప్పందంలో పేర్కొన్న పనులకే వెచ్చించాలి. నిర్దేశిత పనులకే ఆ నిధులు వినియోగించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి పోలవరం ప్రాజెక్టు అథారిటీ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి. వాటిని కేంద్ర జలశక్తిశాఖకు పంపాలి. ఈ నిధులకు సంబంధించిన ఖాతాలు కాగ్ అధికారులకు అందుబాటులో ఉంచాలి. ప్రతి త్రైమాసికంలో ప్రాజెక్టు ఆర్థిక పురోగతిపై కేంద్రానికి అథారిటీ నివేదికలు సమర్పించాలి.

# మూడు కోట్ల మందికి 'చంద్రన్న బీమా'

>> సాయం కోసం బాధిత కుటుంబాలు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాయి. వీటిని పరిష్కరించాలంటే రూ.229 కోట్లు కావాలి. 2021-22 నుంచి 2022-23 మధ్య మూడేళ్లలో సహజ మరణాలు , ప్రమాదశాత్తు మరణించిన వారికి సంబంధించి 13421 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వైఎస్సార్‌బీమాలో కుటుంబంలో సంపాదనపరులైన వారికే బీమా వర్తించేది. చంద్రన్న బీమాలో అలాంటి నిబంధనలు పెట్టడం లేదు. బీపీఎల్ కుటుంబాల్లో 18-70 ఏళ్లలోపు వారందరినీ బీమా పరిధిలోకి తెస్తున్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు, సహజ మరణమైతే రూ.2 లక్షలు చెల్లించనున్నారు. వైఎస్సార్ బీమాలో ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, సహజ మరణంపై రూ. లక్ష చెల్లించేవారు. చంద్రన్న బీమా అమలుకు ఏడాదికి రూ.2800 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గత మూడేళ్లలో దాఖలైన క్లెయిమ్‌ల ఆధారంగా రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీపీఎల్ కుటుంబాల్లో ప్రమాదవశాత్తు మరణించే వారి సంఖ్య 13 వేలు, సహజ మరణాలు 39 వేలు ఉండొచ్చని అంచనావేశారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలకు అనుసంధానించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గనుంది. ఇదే విషయాన్ని కమిటీ ప్రభుత్వానికి సూచించనుంది. 2018-19 లోనూ తెదేపా ప్రభుత్వంలో అమలు చేసిన చంద్రన్న బీమా పథకానికి కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అనుసంధానించడం ద్వారా ప్రజలకు భారీగా లబ్ది చేకూరింది. ఈ పథకం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేసారు.

# రఘురామ కేసు..ఎట్టకేలకు విచారణకు హాజరైన విజయపాల్

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సాపురం మాజీ ఎంపి, ఉండి నియోజక వర్గ ప్రస్తుత ఎంఎల్ఏ రఘురామ కృష్ణంరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టారనే అభియోగాలతో నమోదైన కేసులో నిందితుడిగా ఉన్న సిఐడి విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయపాల్ ఎట్టకేలకు విచారణకు హాజరయ్యారు. గుంటూరు పశ్చిమ డిఎస్పీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో కొన్నాళ్ళుగా పరారీలో ఉన్న విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌నుకొట్టివేస్తూ గతనెల 24న ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తర్వాత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం..విజయపాల విచారణకు సహకరించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన గుంటూరు పోలీసుల ఎదుట హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 12-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి, ఉ.10.59
శ్రవణం తె.4.27
వర్జ్యం : ఉ.9.15-10.47,
దు.ఉ.6.08-7.43
శుభసమయం : ఉ.10.59-11.32
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా చికాకులు ఎదుర్కొంటారు. ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**వృషభం:** ఇంటిలో కొంత సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. శక్తి సామర్థ్యాలకు, ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు పొందుతారు.

**మిథునం:** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు చివరిలో దక్కించుకొంటారు.

**కర్కాటకం :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** ఉద్యోగులు ప్రమోషన్లు పొందుతారు. కళారంగాలవారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** అరుదైన ఆహ్వానాలు అందుతాయి. జీవిత భాగస్వామ్య నుండి ఆస్తి లాభం పొందుతారు.

**వృశ్చికం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగా లలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ఓర్పు, పట్టుదలతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కోగలరు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**మకరం:** ఆకస్మికంగా డబ్బు చేతి కందుతుంది. జీవితభాగస్వామి సలహాతో గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** కుటుంబంలో ఏర్పడిన చిక్కులు తొలగిపోతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. రుణవత్తిడులు పెరిగి చికాకులుపెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 13-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
దశమి ఉ.9.09
ధనిష్ఠ రా.2.51
వర్జ్యం : ఉ.8.11-9.40
దు.సా.4.18-5.05
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.00-7.00
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మిథునం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకొంటాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కన్య :** విద్యార్థి విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం చాలా అవసరం.

**తుల :** కీలక నిర్ణయాలలో ఆచితూచి మసలుకోండి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. తలచినదొకటి జరిగేది మరొకటిగా ఉంటుంది.

**మకరం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. తొందరపాటు నిర్ణయాలు తగదు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలు డబ్బు అందుతుంది. సోదరుల నుండి శుభవార్తలు.

**మీనం :** సంఘంలో ఆదరణ పొందుతారు. ఉద్యోగాలలో స్వల్ప స్థానచలనం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 11/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 077228
2nd Prize Rs.7000/- 16687
3rd Prize Rs.3500/-
26524 37456 53760 58045 64226
75448 76656 85368 86469 97758
4th Prize Rs.200/-
0607 1293 1697 1953 2640
3159 6476 8206 9417 9826
5th Prize Rs.100/-
0454 1123 2140 2988 3399
5278 5616 7643 8943 9523
6th Prize Rs.50/-
0038 1526 3537 5400 7293 8864
0046 1578 3857 5414 7328 8937
0113 1640 3909 5450 7350 8941
0123 1649 4138 5759 7488 8988
0292 1655 4253 5815 7522 9116
0361 1929 4255 5896 7575 9159
0464 1997 4562 6030 7775 9195
0635 2018 4645 6143 8117 9212
0694 2120 4694 6336 8293 9562
0698 2144 4727 6544 8557 9600
0701 2145 4823 6600 8581 9636
0951 2328 4897 6865 8624 9648
1129 2448 5143 7052 8661 9699
1162 2485 5238 7068 8731 9829
1191 2837 5286 7185 8773 9968
1279 3093 5300 7193 8791
1453 3416 5351 7252 8799

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 915257
2nd Prize Rs.7000/- 39189
3rd Prize Rs.3500/-
02783 23539 27688 37930 54420
54656 68649 83523 92238 97924
4th Prize Rs.200/-
2703 3114 3319 3618 4776
5074 6529 7187 8250 9713
5th Prize Rs.100/-
0432 0972 3898 5184 5531
8818 9238 9324 9732 9971
6th Prize Rs.50/-
0207 1405 3832 5320 7053 8410
0210 1479 4015 5367 7058 8659
0269 1632 4066 5451 7209 8692
0285 1769 4071 5635 7234 8793
0344 1865 4127 5718 7347 8795
0356 2179 4308 5765 7689 8807
0468 2361 4316 5779 7691 8915
0640 2408 4486 5907 7698 8948
0691 2813 4494 6131 7798 9017
0904 2885 4526 6254 7820 9336
0927 2995 4619 6478 7827 9474
0963 3289 4624 6597 8012 9543
1019 3424 4649 6622 8016 9562
1043 3614 4727 6675 8162 9575
1305 3645 4884 6765 8251 9947
1307 3767 4947 6862 8314
1357 3813 5003 7040 8320

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 567581
2nd Prize Rs.7000/- 27598
3rd Prize Rs.3500/-
04617 15066 23516 29765 32713
47605 49289 49946 68264 78681
4th Prize Rs.200/-
0021 0704 2598 4757 4967
7735 9093 9383 9728 9745
5th Prize Rs.100/-
2331 3215 3498 4127 4555
6264 7359 8008 8206 9834
6th Prize Rs.50/-
0087 1791 3123 4864 7259 8795
0264 1818 3234 5077 7627 8857
0276 1969 3411 5494 7666 8879
0343 2128 3444 5651 7751 8965
0393 2165 3511 5687 7774 9091
0566 2400 3524 5740 7803 9145
0728 2416 3710 5782 7942 9443
0762 2434 4099 6035 7998 9451
0798 2467 4138 6057 8221 9519
0845 2501 4213 6063 8360 9631
0927 2547 4322 6081 8457 9646
1008 2567 4335 6166 8604 9668
1235 2701 4421 6326 8629 9685
1262 2934 4456 6345 8672 9793
1403 2940 4501 6675 8708 9846
1506 2960 4573 6818 8712
1770 3102 4799 7229 8756

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 796345
2nd Prize Rs.7000/- 56691
3rd Prize Rs.3500/-
06910 20331 26364 28040 47736
64484 75830 86530 91294 91306
4th Prize Rs.200/-
0595 0922 1368 1451 2072
3149 3954 4955 5403 8202
5th Prize Rs.100/-
0042 0369 0472 2374 2582
4170 5114 5252 7460 9775
6th Prize Rs.50/-
0182 2231 3136 4755 6439 8566
0216 2233 3148 5006 6490 8689
0221 2267 3151 5137 6634 8718
0484 2273 3235 5211 6757 8728
0508 2300 3357 5224 6834 8870
0695 2304 3365 5285 6844 9045
0741 2309 3400 5346 6996 9082
0773 2389 3428 5361 7206 9138
0807 2647 3523 5487 7350 9179
0860 2716 3600 5500 7391 9381
1157 2759 3952 5648 7514 9523
1269 2770 3979 5783 7620 9639
1454 2814 4145 5798 7789 9758
1752 2821 4408 5966 7798 9888
1956 2911 4599 6033 7927 9997
1969 2953 4704 6157 8096
1975 3099 4707 6326 8295

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 329989
2nd Prize Rs.7000/- 44951
3rd Prize Rs.3500/-
06437 13702 40055 45974 59199
62948 67136 70400 95813 96110
4th Prize Rs.200/-
0530 1577 2026 2474 2885
4032 5161 5574 5737 6879
5th Prize Rs.100/-
1032 2499 3589 4108 4247
4869 6834 7301 7445 8844
6th Prize Rs.50/-
0184 2014 4691 5780 7152 8590
0193 2171 4760 5808 7209 8640
0320 2210 4919 5925 7237 8802
0607 2295 4990 5946 7267 8839
0752 2427 5087 5999 7281 8888
0761 2644 5152 6083 7288 8911
0845 3061 5155 6137 7401 8923
0951 3213 5210 6165 7500 9193
0964 3285 5259 6387 7684 9231
1118 3549 5532 6449 7829 9269
1377 3621 5538 6482 7868 9506
1431 3989 5599 6525 8016 9585
1463 4219 5610 6582 8031 9678
1551 4253 5660 6894 8184 9693
1701 4459 5713 6895 8285 9780
1916 4539 5728 6904 8287
1957 4550 5746 7071 8465

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 141187
2nd Prize Rs.7000/- 06721
3rd Prize Rs.3500/-
03691 10236 11913 14515 23585
24279 27256 38063 75694 80921
4th Prize Rs.200/-
0202 1068 1738 2258 2648
4464 5808 6860 8010 8670
5th Prize Rs.100/-
0187 1818 5854 6070 6180
6515 6564 8148 8732 9387
6th Prize Rs.50/-
0003 1410 2838 5094 6457 8557
0035 1424 2990 5176 6616 8756
0048 1603 3255 5227 6723 8910
0056 1654 3272 5246 6751 9004
0080 1690 3352 5263 6879 9107
0201 1782 3480 5286 6966 9209
0504 1819 3553 5399 6986 9411
0510 1836 3611 5416 7142 9608
0726 1922 3810 5488 7163 9614
0758 2001 4107 5671 7321 9734
0795 2089 4274 5692 7537 9795
0935 2108 4345 5746 7640 9873
0954 2130 4347 5898 7710 9941
1139 2145 4743 5913 7711 9962
1148 2154 4849 6079 7809 9977
1190 2229 4935 6164 8335
1280 2657 4951 6260 8492

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 913427
2nd Prize Rs.7000/- 44289
3rd Prize Rs.3500/-
27834 37868 45731 49625 55472
60100 65226 74400 84421 97509
4th Prize Rs.200/-
0164 0212 1168 1331 2611
2807 4695 7423 7684 9777
5th Prize Rs.100/-
0503 1766 2366 3407 4252
6920 7097 7259 7771 9333
6th Prize Rs.50/-
0178 2458 3782 4954 6691 8421
0190 2665 3794 4985 6876 8482
0214 2721 3874 5162 6981 8508
0451 2817 3964 5283 7103 8635
0542 2839 4050 5530 7116 8693
0723 3015 4168 5832 7194 8783
0767 3106 4220 6010 7250 8917
0838 3168 4363 6019 7377 9158
1092 3289 4388 6070 7389 9253
1113 3305 4512 6103 7435 9256
1155 3361 4598 6228 7525 9389
1176 3386 4619 6265 7847 9431
1290 3423 4698 6270 7929 9456
1802 3450 4721 6406 7972 9504
1859 3481 4754 6424 8239 9730
2115 3582 4844 6427 8315
2403 3661 4876 6677 8393

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 691536
2nd Prize Rs.7000/- 30064
3rd Prize Rs.3500/-
02222 06828 17002 30821 45352
45467 63319 75823 90856 99649
4th Prize Rs.200/-
1121 1142 3463 3749 4261
4481 4501 4532 7084 8660
5th Prize Rs.100/-
0517 1311 1628 3645 3831
4793 4901 5300 6810 9137
6th Prize Rs.50/-
0076 1859 2727 3880 5831 8144
0376 1934 2764 3956 5834 8266
0412 1939 2813 4170 6124 8274
0455 1962 2938 4177 6359 8610
0601 1973 3295 4273 6453 8769
0640 1986 3349 4360 6538 8782
0766 2029 3359 4485 6570 8784
0777 2076 3435 4869 6718 8811
0819 2095 3522 4968 6832 9178
0937 2101 3679 5188 6869 9332
1122 2109 3701 5265 7059 9387
1348 2221 3767 5289 7370 9478
1445 2237 3809 5395 7669 9496
1667 2268 3828 5401 7718 9851
1707 2411 3836 5442 7774 9905
1737 2510 3840 5478 7930
1791 2549 3854 5794 8077

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 256440
2nd Prize Rs.7000/- 01816
3rd Prize Rs.3500/-
08758 12770 13025 30793 41440
64103 69155 75250 82182 98151
4th Prize Rs.200/-
0451 1342 1891 2120 2615
4149 4334 5433 9063 9772
5th Prize Rs.100/-
0006 0717 0898 3121 4810
6416 7027 7355 7543 9323
6th Prize Rs.50/-
0005 1724 3204 5561 6779 8716
0082 1875 3368 5716 6826 8748
0180 2019 3484 5750 6855 8915
0218 2192 3565 5785 7238 8918
0393 2221 3824 5979 7323 8951
0440 2268 3862 5995 7378 9094
0458 2340 4089 6005 7368 9205
0590 2465 4194 6153 7464 9214
0657 2608 4330 6210 7566 9274
0707 2641 4358 6285 7673 9304
0936 2686 4551 6337 7788 9583
1164 2822 4793 6451 7818 9806
1175 2879 4985 6502 8114 9821
1319 2891 5037 6650 8289 9867
1409 2979 5243 6672 8317 9969
1421 2982 5251 6691 8427
1621 3156 5442 6708 8515

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 573251
2nd Prize Rs.7000/- 46869
3rd Prize Rs.3500/-
00127 00870 08527 18390 32133
39542 40597 53493 63455 79602
4th Prize Rs.200/-
1562 1611 2146 4297 4370
5839 5862 7459 9369 9911
5th Prize Rs.100/-
2478 3573 4060 4354 4444
4597 5142 5399 5926 8098
6th Prize Rs.50/-
0068 2291 3785 5104 6486 8363
0103 2326 3921 5200 6544 8399
0107 2378 3981 5406 6674 8413
0201 2396 3989 5473 6819 8581
0326 2791 4150 5592 6836 8715
0655 2841 4211 5760 6981 8718
0859 2859 4243 5826 7038 8813
0879 2889 4267 5859 7068 8836
0950 2894 4330 5912 7269 8846
0995 2970 4381 5972 7434 9205
1085 3097 4408 5975 7505 9235
1204 3174 4535 6111 7594 9424
1279 3425 4694 6154 7608 9721
1643 3596 4893 6244 7726 9722
1801 3650 4943 6292 7919 9857
2033 3763 4957 6374 8008
2192 3770 5069 6479 8106

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 494319
2nd Prize Rs.7000/- 53293
3rd Prize Rs.3500/-
14545 25854 35989 41085 55781
61232 76903 91562 93250 99334
4th Prize Rs.200/-
0712 1601 2116 2286 4655
4881 5242 6828 9793 9876
5th Prize Rs.100/-
0084 0377 0567 4025 5901
7489 8272 8324 9450 9588
6th Prize Rs.50/-
0026 2280 4111 5777 7398 9010
0181 2341 4149 5782 7511 9239
0423 2401 4240 5807 7675 9308
0593 2491 4449 5916 7735 9320
0772 2626 4455 5927 8017 9328
1039 2649 4461 6160 8092 9422
1225 2797 4636 6193 8170 9430
1278 2859 4726 6216 8183 9568
1325 3112 4994 6282 8223 9713
1424 3144 5104 6353 8378 9759
1845 3277 5238 6402 8394 9822
1980 3385 5480 6523 8433 9856
2012 3465 5482 6570 8503 9903
2137 3568 5538 6728 8609 9957
2176 3593 5658 7039 8619 9987
2178 3684 5741 7205 8714
2229 3746 5771 7209 8848

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 836754
2nd Prize Rs.7000/- 87351
3rd Prize Rs.3500/-
14168 29606 31165 54281 57863
63920 68894 73516 79063 94556
4th Prize Rs.200/-
1775 6708 7956 8312 8828
8855 8959 8990 9206 9645
5th Prize Rs.100/-
0428 0937 0964 1216 1489
2336 4718 5282 7899 9057
6th Prize Rs.50/-
0015 1837 3334 4677 6606 8123
0280 1939 3340 4825 6740 8643
0443 1970 3436 4887 6875 8714
0537 1979 3467 4933 6941 8730
0587 2111 3510 5281 7022 8735
0604 2139 3518 5515 7053 8787
0650 2195 3537 5564 7280 8972
0855 2208 3582 5623 7326 9189
0921 2244 3756 5739 7401 9300
0944 2264 3832 5860 7403 9461
1139 2367 3887 6052 7515 9504
1184 2560 3970 6060 7623 9595
1362 2765 4010 6134 7627 9639
1636 2854 4055 6216 7703 9881
1689 2964 4160 6342 7843 9903
1794 3172 4192 6351 8018
1808 3195 4487 6582 8076

12-10Pg3exHMNWJQE.qxd:12-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1





సచివాలయంలో నూతనంగా తీర్చిదిద్దిన చాంబర్‌లో మంత్రి కొలుసు పార్థసారధిని అధికారులు అభినందిస్తున్న దృశ్యం

# రంగులు, బొమ్మలతో ప్రజాధనం దుర్వినియోగం చేశారు :మంత్రి పార్థసారథి

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వంద రోజుల పాలనలో ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏపీ సచివాలయం నాలుగో బ్లాక్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటి పైనా రంగులు , బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతోందని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకువచ్చి లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం జరుగుతోంది. పెట్టుబడిదారులు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వం మేనిఫెస్టో పేరిట దోపిడీ చేసింది. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసింది. అవినీతిని కూడా వ్యవస్థీకృతం చేసిన ఘనత వైకాంగ్రెస్‌పార్టీదన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే రూ.2.5 లక్షల గృహ నిర్మాణ వ్యయాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించింది కూడా ఆ పార్టీనే. రాష్ట్రంలో అందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది. అప్పటి ప్రభుత్వ అనుకూల పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపై విచారణ జరుగుతోంది. ప్రకటనలు ఒకే పత్రికకు ఇచ్చిన అంశంపై కూడా విచారణ చేస్తున్నాం అని కొలుసు పార్థసారథి తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పేదలందరికి మూడేళ్ళలోపే స్వంత పక్కా ఇళ్ళు కట్టించి ఇస్తామన్నారు. మీడియాకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళ స్థలాలు ఇస్తారన్నారు.



## మహిషాసురమర్దనిగా కమలదళాక్షి


**తిరుపతి,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవిని మహిషాసురమర్థినిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు దత్తాత్రేయమందిరం స్వాములు. నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలోని దత్తాత్రేయమంది రంలో నవరాత్రుల్లో దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని కొలువుదీర్చి, రోజుకో అలంకారంలో దర్శనం కల్పిస్తున్నారు. దత్తాత్రేయమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు.



# తిరుమల బ్రహ్మోత్సవాలు

## 'దివ్యరథంపై దేవదేవుడు' - ఏడుకొండలపై ప్రతిధ్వనించిన గోవిందనామస్మరణ

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం దేవదేవుడు దివ్యరథంపై భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు చివరిఘట్టానికి చేరు కున్నాయి. శుక్రవారం ఉదయం ఆకాశం నిర్మ లంగా....సూర్యకిరణాలు లేలేత ఎరుపురంగులో ప్రసరిస్తుండగా ఏడుకొండల స్వామి ఉత్సవ మూర్తులు భూదేవిశ్రీదేవిసమేత మలయప్ప స్వామి ఉదయం భక్తుల మనోరధాన్ని అధి రోహించాడు. ఆలయం ముందు దివ్యరథం వేచిఉండగా ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నతరథంపై అధిరోహింపజేశారు. అర్చ కులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢ వీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా,ఆపదమొక్కులవాడా గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు తిరుమలకొండపై ప్రతిధ్వనించాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. "రథస్తం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే"అనే ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి.ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారధి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,టిటిడి సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, ఇంజనీరింగ్, పోలీసు, విజిలెన్స్ సిబ్బంది గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ దివ్యరథోత్సవంలో జీయ్యర్ స్వాములు, టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు, శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.



## ప్రజలు సంతోషంగా ఉండాలి

### - శ్రీవారి సేవలో జస్టిస్‌జ్యోతిర్మయి

**తిరుమల,అక్టోబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పివి జ్యోతిర్మయి తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు చేరుకున్న జడ్జి కుటుంబానికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం ఆలయంలో స్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంగరంగవైభవంగా కోటలో ఆయుధ పూజ

**-16వతరం వచ్చిన పూర్వవైభవం చాటిచెప్పిన ఆచారం**

**- తరతరాలు వైభవం తెలిపే పూజ ప్రధాన అంశం**

**- తాతలనాటి ఆయుధాలకు శాస్త్రోక్త పూజలు**



**బొబ్బిలి:అక్టోబరు11ప్రభాతవార్త:** బొబ్బిలి కోటలో ఆయుధపూజ అంగరంగవైభవంగా 16వ తరం రాజవంశీయులు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బొబ్బిలి కోటలో 16వశతాబ్ధపు బొబ్బిలి యుద్దం నాటి ఆయుధాలకు అంగరంగవైభవంగా బొబ్బిలి యువరాజులు ఇర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు,తమ సోదరుడు, నేటి బొబ్బిలి ఎమ్మెల్యే, ఆర్‌విఎస్‌కెకె రంగారావు అల్లుడు తాండ్ర వినీత్ ఆయుధపూజులు నిర్వహించడం ఒక ప్రత్యేక చాటుకొంది. ప్రతి సంవత్సరం ధసరా ముందురోజు ఆయు ధపూజలు చేయడం ఆనవాయితీగా చేసుకొన్న బొబ్బిలి రాజవంశీయులు,ఈవైభవం చూడడానికి తండోపతండాలుగా ప్రజలు రావడం విశేషం. తాండ్రపాపారాయుడు, మొదలగు పూర్వీకులు బొబ్బిలి యుద్దంలో వాడు ఆయుధాలకు పూజలు చేయంచడం ఇక్కడ ఉన్న ఆచారం. తండ్రి ఆర్‌వికె రంగారావు, తాత ఆర్‌ఎస్‌ఆర్‌కె రంగారావు చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ముందుగా కోటలోనించి బంగారు సింహాసం బోయలు తో దర్బార్ మహాలకు మంగళవాయుదా ్యలుతో కోళాటాలతో తీసుకు వచ్చి ఈపూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతోమాట్లాడుతూ ఇప్పుడు 16వ తరం వచ్చిందిపూర్వసాంప్రదాయికు అనుగుణంగా ఈఆయుద పూజ నిర్వహిస్థామని అన్నారు.ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాపై రాజకీయంగా విరుచుకు పడినవారికి ఇటీవల నాఎన్నికతో గుణపాఠం ప్రజలు చెప్పారని అన్నారు. 2019లో బొబ్బిలిరాజులు తలోప్రక్క పారిపోతా రన్నదివిన్నాం ఇప్పుడువారికి ప్రజలే గుణపాఠంచెప్పారు.ఈప్రాంతాన్ని నావంతు అభివృద్ధిచేయడానకి కృషిచేస్తానని ఆదేవుని కోరుకొన్నానిఅన్నారు. ఈకార్యక్రమం కుబొబ్బిలి ఆర్‌డిఓ విఎస్ఎస్ రామోహనరావు,డిఎస్పా శ్రీనివాసరావు, సిఐ కె సతీస్‌కుమార్, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీ శ్వరాలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరు కాగా ఆలయ పూరో హితులు అర్ధగిరి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, అలాగే ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు. పూరో హితులు అర్ధగిరిస్వామి, అలయ ప్రధానార్చ కులు కరుణాకర్‌గురుకుల్, నీరంజన్ గురుకుల్, సూరి గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. ఆలయాధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురు కుల్ పూజలు నిర్వహించారు.

## ముగిసిన వెంకన్న వాహనసేవలు

### అశ్వవాహనంపై బ్రహ్మాండనాయకుడు

**తిరుమల,అక్టోబర్11 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా ఎనిమిదవరోజు శుక్రవారంరాత్రి అశ్వవాహనంపై అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు దర్శనమిచ్చాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ, ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అటనుండి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

## గోవిందుని సేవలో తరించిన కళాకారులు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల సప్తగిరులపై శ్రీవేంకటేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిదిరోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని ముందు భక్తితో ఆడిపాడి పరవశులయ్యారు. తొమ్మిదిరోజులుపాటు జరిగిన వివిధ రకాల వాహనసేవల్లో దేశం నలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వందలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ,కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్,ఒరిస్సా,అస్సాం తదితర రాష్ట్రాల నుండి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను ప్రదర్శించారు. లక్షలాదిమంది భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీలక్ష్మీనరసింహస్వామిగా, శ్రీసీతారామలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు,రాముడుగా అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు. టిటిడి అధికారులు వీరికి అన్ని సౌకర్యాలు కల్పించారు.

# విజయనగరం ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు అక్టోబరు 13,14వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత వ్ంలో జిల్లా అధికారులు ఇందుకు సంబంధించి ముమ్మరంగా, నిర్విరామంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆ యా వేదికల వద్ద ఏర్పాట్లకు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి ఆ యా వేదికలను, ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా ప్రధాన వేదికైన అయోధ్యా మైదానం చేరుకుని అక్కడి ఏర్పాట్లపై నిర్వాహకులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఉత్సవ ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయి ప్రముఖులు, మంత్రులు హాజరు కానున్నందున ఎలాంటి



లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొండపల్లి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సంగీత, వినోద కార్యక్రమాలు ఇదే వేదికపై జరుగుతాయి కాబట్టి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవతారని, వారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. 13వ తేదీ ఉదయం జరిగే ఉత్సవ ప్రారంభ సభకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, 14వ తేదీ సాయంత్రం జరిగే ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హోమ్ మంత్రి అనిత ముఖ్య అతిథులుగా హాజరవుతారని, వీరితో పాటు పలువురు మంత్రులు కూడా ఉత్సవాలకు వస్తారని ఆయన తెలిపారు. అనంతరం మంత్రి కొండపల్లి మాట్లాడుతూ ఈ ఏడాది హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటారింగ్ తదితర సాహస ఈవెంట్లు యువత కోసం ఏర్పాటు చేశామని తెలిపారు. యువత వీటిలో ఉత్సాహంగా పాల్గొనేందుకు టిక్కెట్ ధరను మూడు వేల నుంచి రెండు వేలకు తగ్గించామని, పిల్లలకు పదిహేను వందలు మాత్రమే.12వ తేదీ ఉదయం నుంచే హాట్ ఎయిర్ బెలూన్ షో ప్రారంభమవుతుందన్నారు.

## చిన్నకారు రైతుల జీవితాలను మారుస్తున్న ప్రకృతి వ్యవసాయం

### నీతి అయోగ్ ప్రశంసలు

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా ఏపీసీఎన్ఎఫ్ పేరుతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆదర్శనీయమని ప్రత్యేకించి చిన్న సన్న కారు రైతల జీవనోపాధిని మార్చడానికి ఆర్‌వైఎస్ఎస్ చేస్తున్న కృషిని, సామర్థ్యాన్ని నీతి అయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ ప్రశంసించారు. రాబోయే రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమ విజయాన్ని గమనించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై సంపూర్ణ అవగాహన కోసం నీతి అయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడిన బృందం గురువారం ఏలూరు కృష్ణా జిల్లాలలో పర్యటించింది. తొలుత కృష్ణా జిల్లాలోని టంగుటూరు మండలం, ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణ భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయకుమార్ బృంద సభ్యులకు ఏపీసీఎన్ఎఫ్ గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, సార్వత్రిక సూత్రాలు, అమలుతీరు, లక్ష్యాలు, మోడల్స్ అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానవన, మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖడైరెక్టర్ ఎస్ డిల్లీరావు పాల్గొన్నారు.



## నేడు రోజంతా భక్తుల పుణ్యస్నానాలు

### 40వేలమంది సిబ్బందితో అదనపు సేవలు

### టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు, చౌదరి

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి)శనివారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టారు. 40వేలమంది అదనపు సిబ్బందితో భక్తులకు సేవలందించేలా చూస్తామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవం శనివారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనే శ్రీవరాహస్వామి ఆలయం పుష్కరిణిలో జరుగుతుంది. శనివారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందని, భక్తులు సంయమనంతో స్నానాలాచరించాలని ఇఒ,అదనపు ఇఒ కోరారు.





ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

## ఘనంగా ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడాకారులకు ఏపీ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని,ఇందు కోసం నూతన పాలసీని అమలు చేస్తామని ఏపీ యువజన ,క్రీడల శాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేసారు.చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో యోనెక్స్ సన్ రూస్ కాలగార నాగబాబు మెమోరియల్ వారు ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 2024 కార్యక్రమానికి రాష్రట రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాట్మెంటన్ ఆటల పోటీలను వీక్షించారు. అండర్ 16-17 లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి శాప్ చైర్మన్ రవి నాయుడు పతకాలు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు ఎక్కువగా క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు.గత ప్రభుత్వంలో క్రీడాకారులకు తగిన ప్రోత్సా హం లభించలేదన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో క్రీడలను ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కడప ఎమ్మెల్యే మాధవ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప ఎమ్మెల్యే రెడెప్ప మాధవ రెడ్డి గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డితో పాటు విచ్చేసిన ఆయన పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడెప్పగారి శ్రీనివాసుల రెడ్డికు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం వీరు రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక శక్తుల్ని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై చర్చించుకున్నారు.

# అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రారంభం

### నైపుణ్యాన్ని వెలికితీసే అవకాశం : కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు

### పేదరికాన్ని తగ్గించడానికి దోహదం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, అక్టోబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరంలో అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభ మైంది. శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్స వాలను పురస్కరించుకుని స్థానిక పెద్ద చెరువు రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను కేంద్ర మాజీ మంత్రి, మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 254 స్టాల్స్ ఏర్పాటు చేసి, మన రాష్ట్రంతో పాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహోపకరణాలు, మహిళా సంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళా కృతులను విక్రయానికి ఉంచారు. ఈ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ మహిళల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహద పడతాయన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు సైతం గౌరవ ప్రదంగా తమ జీవనాన్ని సాగించేందుకు, వారి ఆర్థికాభివృద్ధికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదరికాన్ని తగ్గించేందుకు, మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగామొదటిసారిగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.

12-10Pg6exHMNWJQE.qxd:12-10Pg6exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1



# భారతీయ సంస్కృతికి ప్రతీక విజయద'శమీపూజ'

## - పూర్వకాలం నుండి కొనసాగుతున్న సంప్రదాయం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** భారతీయులు ప్రాచీన కాలం నుండి మహా మహిమాన్విత పవిత్ర పర్వదినంగా భావించే విజయదశమి ఆధ్యాత్మికంగా కూడా అత్యంత శక్తివంతమైన శుభదినం. శ్రీదేవీ శరన్నవరాత్రులను మొక్కవోని భక్తిప్రపత్తులతో నిర్వర్తించిన భక్తులు ఈపండుగ రోజున కలశ ఉద్వాసనచేస్తారు. ఈపర్వదినంనాడు సమాజంలో ఎవరి వృత్తులకు సంబంధించిన పనిముట్లను వారు భక్తితో పూజించుకోవటం అనాది నుండి ఆచారంగా కొనసాగుతోంది. రాజుల కాలంలో ఆయుధపూజ నిర్వహించేవారు. నేడు సైనికులు, రక్షక భటులు కూడా ఆయుధపూజలను ఆచరిస్తున్నారు. పండుగ రోజు శమీ (జెమ్మి) పత్రిని బంగారంగా భావిస్తూ ఒకరికొకరు ఇచ్చి భద్రపర్చుకుంటారు. సాయంత్రం వేళ ఈశమీపూజ చేస్తారు. దేశవిదేశాల్లో కూడా ప్రసిద్ధి గాంచిన నేటి విజయవాడ నగరం కంటే ముందే పంచాయితీగా గుర్తింపు పొంది రెండు వేల సంవత్సరాలకుపైబడిన మానవ నాగరికతకు సాక్ష్యంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట చారిత్రకంగా ఎంతో ప్రశస్థత కలిగివుంది. ప్రాచీన సంప్రదాయంగా ఆశ్వీయుజమాస శుక్లపక్ష విజయద'శమీ'పూజ ప్రతి ఏడాది విశేషంగా జరుగుతోంది. జగ్గయ్యపేట పట్టణంలో విజయద'శమీ'పూజ సంప్రదాయసిద్ధంగా వేలాదిమంది ప్రజల భాగస్వామ్యంతో వైదికంగా అపూర్వంగా నిర్వహిస్తారు. ఈనెల 12వ తేదీ విజయదశమినాడు స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలోని 'శమీ' (జెమ్మి) వృక్షాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహిస్తారు.



పాలపిట్ట దర్శనం శుభప్రదం

ఈ పండుగ రోజున పాలపిట్టను దర్శించటంతో తమకు శుభాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. మహాభారత కాలంలో శమీ వృక్షంపైన పాండవులు తమ ఆయుధాలను భద్రపర్చుకుని తగిన సమయం వచ్చిన సందర్భంలో వాటిని వెలికితీసి విజయం సాధించారనేది ప్రతీతి. ఇతిహాసంలో పాండవులు విజయదశమినాడే శమీ వృక్షం నుండి తమ ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారనేది ప్రగాఢ విశ్వాసంగా భావిస్తూ హిందువులు తాము ఆశించిన కోర్కెలకు విజయం చేకూర్చాలని, లక్ష్యం చేధించాలని ఆకాంక్షిస్తూ అదేరోజు శమీవృక్షానికి పూజలు చేయటం సంప్రదాయంగా కొనసాగుతోంది. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను, జబ్బులను, తీరని కోరికలను ఈడేర్చాలని ఆకాంక్షిస్తూ భక్తులు ఒక చీటీలో తమ



భక్తులపాలిటి కల్పవల్లి కనకదుర్గాదేవి

అభిలాషను రాసి శమీ వృక్షానికి సమర్పిస్తారు. తద్వారా తాము కోరిన కోర్కె ధర్మబద్ధంగా ఫలిస్తుందని, అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని భక్తుల పరిపూర్ణ విశ్వాసం. జగ్గయ్యపేటలో జరిగే ఈకార్యక్రమంలో వేలాదిగా ఆబాలగోపాలం పాల్గొంటారు. శ్రీదేవి శరన్నవరాత్రులను విశేషంగా నిర్వహించినవారు విజయదశమి నాడు కలశ ఉద్వాసన చేస్తారు. శమీ పూజను భక్తి-శ్రద్ధలతో నిర్వర్తిస్తారు. భక్తులు ఈశాన్య దిక్కుగావెళ్ళి శుచిప్రదేశంలో భూమిని అలికి, చందనాది ఉపకరణాలతో అష్టదళపద్మం రంగవల్లిగా తీర్చిదిద్ది "మమ సకుటుంబస్య క్షేమసిద్ధ్యర్థ మపరాజితా పూజనాం కరిష్యే" అనే సంకల్పంతో 'అపరాజితాయైనమః' అని అమ్మవారిని ఆవాహనంచేసి 'క్రియాశక్త్యైనమః', 'మాయై నమః'అని శాస్త్రోక్తంగా అర్చిస్తారు.

# చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** భూకబ్జాలు,దందాలు చేసిన.చట్టాన్ని అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.రెడ్‌బుక్‌లో తమ పేరుందేమోనని వైకాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారన్నారు.గతంలో అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరంగానే ముందుకు వెళ్తామన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో వరదలు వస్తే తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు అడుగు కుడా వెయని నేతలు ఇప్పుడు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.వైకాంగ్రెస్ పార్టీ అనుకూల సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై పని గట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తు న్నారన్నారు.ఇందుకు బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకొంటామన్నారు.ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తోందన్నారు.రాయలసీమలోతయారీ రంగ పరిశ్రలు,ఉత్తరాంధ్రలో సేవల రంగానికి చెందిన సంస్థలు తీసుకొస్తామన్నారు.గోదావరి జిల్లాల్లో ఆక్వా,పెట్రో కెమికల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని ప్రాంతం ఉన్న ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాలకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు.పాలన ఒకే చోట ఉండాలన్నారు. అభివృద్ది వికేంద్రీకరణ జరగాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.జగన్ జిల్లాల పర్యటనకు వెళ్తే చట్ట ప్రకారం అనుమతులు ఇస్తామన్నారు. శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే మాత్రం కఠిన చర్యలుంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా నామినేటేడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఒక విడుత పూర్తయిందన్నారు.త్వరలో మరో నామిటేడ్ పోస్టుల జాబితా విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.ఆ దిశలో సీఎం చంద్రబాబు, జనసేన,బిజెపి నాయకులుతో సంప్రదింపులు జరుపుతున్నారు. టీడీపీతో అన్ని సమయాల్లో కలిసి నడిచిన పార్టీ నేతలకు,కార్యకర్తలకు ఈ పోస్టుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు.



# ఎట్టకేలకు తెలుగు రాష్ట్రాల మీదుగా బెళగావి-మణుగూరు ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న బెళగావి-మణుగూరు-బెళగావిల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేందుకు రైల్వే బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెళగావి నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16 నుంచి 2025 మార్చి 30 వరకు ప్రతి ఆది, బుధ, శని, మంగళవారాల్లో బెళగావి నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి, ఖానాపూర్ 12:54/55, లోండా 01:23/25, ఆల్నావార్ 2:01/02, ధార్వార్ 02:58/3:00, హుబ్లీ 03:20/30, గదర్ సాయంత్రం 4:28/30, కొప్పళ 05:18/20, హొస్పేట్ 06:00/10, తోరణగల్లు 06:40/42, దరోజీ 06:49/50, బళ్లారి 08:10/15, గుంతకల్లు రాత్రి 09:20/40, ఆధోని 10:29/30, కోసిగి 10:49/50, మంత్రాలయం 11:04/05, రాయచూరు 11:28/30, కృష్ణా 11:51/52, యాద్గీర్ అర్ధరాత్రి 12:44/45, చిత్తాపూర్ 02:04/05, మల్ఖైడ్ రోడ్డు 02:14/15, సేడం 02:24/25, తాండూరు 02:49/50, వికారాబాద్ 03:34/35, లింగంపల్లి 04:19/20, బేగంపేట 04:44/45, సికింద్రాబాద్ 05:25/40, భువనగిరి ఉదయం 06:14/15, జనగామ 06:41/42, ఖాజీపేట 07:35/37, వరంగల్లు 07:48/50, కె.సముద్రం 08:45/46, మహబూబ్‌నగర్ 08:59/9:00, డోర్నకల్ 09:18/20, గాంధీపురం 9:44/45, భద్రాచలం 10:45/55, మణుగూరుకు మధ్యాహ్నం 12:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెళగావికి వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17 నుంచి 2025 మార ఇచ 31 వరకు ప్రతి సోమ, గురు, ఆది, బుధవారాల్లో మణుగూరు నుంచి మధ్యాహ్నం 3:50 గంటలకు బయల్దేరి భద్రాచలం రోడ్డు సాయంత్రం 4:50/05:00 గాంధీపురం 05:21/22, డోర్నకల్ 06:03/05, మహబూబాబాద్ 06:19/20, కె.సముద్రం 06:34/35, వరంగల్లు 07:28/30, ఖాజీపేట 09:50/52, జనగామ 08:37/38, భువనగిరి 22:09/10, సికింద్రాబాద్ రాత్రి 10:10/20, బేగంపేట 10:28/30, లింగంపల్లి 10:57/58, వికారాబాద్ 11:37/38, తాండూరు అర్ధరాత్రి 12:07/08, సేడం 12:34/35, మల్ఖైడ్ రోడ్డు 12:44/45, చిత్తాపూర్ 12:54/55, యాద్గీర్ 02:29/30, కృష్ణా 03:04/05, రాయచూరు తెల్లవారు జామున 03:38/40, మంత్రాలయం 04:04/05, కోసిగి 04:24/25, ఆధోని 05:04/05, గుంతకల్లు ఉదయం 06:20/30, బళ్లారి 08:10/15, దరోజీ 08:27/28, తోరణగల్లు 08:38/40, హొస్పేట్ 09:20/30, కొప్పళ 10:02/04 గదగ్ 10:53/55, హుబ్లీ మధ్యాహ్నం 12:10/20, ధార్వార్ 12:48/50, ఆల్నావార్ 01:27/28, లోండా 02:16/18, ఖానాపూర్ 02:47/48, బెళగావికి సాయంత్రం 4:00 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణికుల డిమాండ్ మేరకు రాబోయే రోజుల్లో ఈ రైలు సర్వీసులను రోజువారి రెగ్యులర్ సర్వీసుగా నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం : బిఐఎస్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో 14న శనివారం ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహిస్తామని బిఐఎస్ రాష్ట్ర కార్యాలయం డిప్యూటి డైరెక్టర్, శాస్త్రవేత్త డి వివేక్ వర్ధన్‌రెడ్డి తెలిపారు. 1986లో ఏర్పాటైన బిఐఎస్ నాణ్యత, ప్రమాణాల సంరక్షణను పటిష్టం చేస్తూ 2016 బిఐఎస్ చట్టం చేసి ఎలక్ట్రానిక్స్ నుండి ఆభరణాల ఉత్పత్తుల ప్రమాణాలను రూపొందించడంలో కీలకంగా నిలిచిందన్నారు. దేశ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు, స్థిరమైన పారిశ్రామిక రంగానికి మెరుగైన ప్రమాణాలు దోహదపడేలా బిఐఎస్ దృష్టి కేంద్రీకరించి కార్యకలాపాలపై ఈ ప్రపంచ ప్రమాణాల దినోత్సవంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## పూర్వ విద్యార్థులు విద్యాలయాల మూసివేతకు గురికాకుండా కాపాడుకోవాలి

### - రైల్వే ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త** తాము చదువుకున్న పాఠశాలలు/విద్యాలయాలు మ ఊసివేతకు గురి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని ఉపాధ్యాయుల బృందం ఉద్బోదించింది. రాయలసీమలోని, దక్షిణ మధ్య రైల్వేలో ఏకైక తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాలు, భావోద్వేగాల మధ్య జరిగింది. స్థానిక రైల్వే తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, పంతొమ్మిది ఏళ్లకు తమకు క్రమశిక్షణ, విద్యాబుద్దులు నేర్పి తమ ఉన్నతి మూలకారకులైన ఉపాధ్యాయ బృందానికి, అలనాటి తమ చిన్ననాటి స్నేహితులను, కలుసుకొని అలనాటి తమ తీపి, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో అత్యధిక కాలం ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన యం.జనార్థన్‌రెడ్డి హయాంలో పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతంత వంద శాతం ఉండేదని విద్యార్థులు హర్ష ద్వానాల మధ్య వెల్లడించారు. అయిన చెదరని బెదరని చెలిమే తమది.. చెరగని నతరగని స్నేహ తమది.. జీవితమంతా విడదీయలేని వాడని వీడని బంధం తమది.. అంటూ ఆటపాటల్లో పోటీలే మరిచి పోయి చక్కగా ఒక్కటిగా తిరగలేదా.. అంటూ తమ ఉన్నతికి మూలకారణమైన తెలుగు మీడియం ఉన్నత పాఠశాలను కాలక్రమేణా రైల్వే యాజమాన్యం వ్యవస్థలో మార్పుల ప్రభావంతో 2021 ఏప్రిల్ 30 నుంచి మూసివేయడం పట్ల పలువురు విద్యార్థులు బరువెక్కిన వేదనాభరిత హృదయంతో భావోద్వేగానికి లోనుకావడం చూపరులను కంటతడిపెట్టించింది. ఈ సందర్భంగా కార్యనిర్వహాక కమిటీ సభ్యులు శిరీష, లక్ష్మి, సందీప్, నగేష్, శివపుత్రులతోపాటు సహ విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ బృంద సభ్యులు జి.చంద్రశేఖర్, వేణుగోపాల్, వి.వి.గోపాలకృష్ణ, ఉదయ్‌భాస్కర్, రాజారెడ్డి, జయరామరాజు, శేఖర్‌బాబు, సులేమాన్ ఖాన్, రమేష్, సాలేహాబేగం, సావిత్రిశేఖర్, మణిరాణి, అమ రేంద్ర, అలితక ుమారి, రామచంద్ర, విక్టోరియా, శివశేఖర్‌లను భక్తి శ్రద్దలతో ఘనంగా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి పాదాభజవందనాలు చేసి ఆశీస్సులు పొందారు. బతుకు తెరువుకై వెళ్తున్నాం.. మళ్లిఎప్పుడోఎక్కడో కలుసుకుందామంటూ టాటా చెప్పుకుంటూ ముగించారు.



## నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించం: రైతుబజార్‌ల తనిఖీలో మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ, అక్టోబరు 11, ప్రభాతవార్త :** రైతుబజార్లలో నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించమని రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన విజయవాడ లోని పటమట, గురునానక్‌కాలనీ లలోని రైతుబజార్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ విక్రయించే ఉల్లి, టమాటాల నాణ్యతను పరిశీలించారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, వంటనూనెలను విక్రయిస్తున్న ధరలపై ఆరాతీశారు. ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను రు.110లకు పామాయిల్, సన్‌ఫ్లవర్ రు.124లకు విక్రయించాలని, ఆ మేరకు నోటీసుబోర్డులు పెట్టాలన్నారు.

## చేనేత కార్మికుడు బాలయ్య ఆత్మహత్యపై స్పందించిన జౌళిశాఖ

### - కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** ధర్మవరం పట్టణంలోని రాంగనర్‌లో నివాసం ఉన్న ఉడుముల రంగ, తండ్రి బాలయ్య అను చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలకు సంబంధించి శుక్రవారం చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతుని గృహాన్ని కుటుంబాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించే సంఘటనకు గల కారణాలను విచారణ చేశారు. మృతి చెందిన చేనేత కార్మికుని ఆత్మహత్యకు గల కారణం గురించి వారి కుటుంబంలో వారికి అవసరమైన ప్రభుత్వ సహాయం గురించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు.

## మహిషాసుర మర్దనిగా భక్తులను అనుగ్రహించిన దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు11, ప్రభాతవార్త :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ దుర్గమ్మవారు శుక్రవారం మహర్నవమి సందర్భంగా మహిషాసుర మర్ధని గా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గమ్మ ను దర్శించుకోటానికి భక్తుల రద్దీ పెరిగింది. అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మకు తిరుపతి తిరుమల దేవస్థానం వారి నుండి పట్టువస్త్రాలు అందాయి. కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారి తరపున తన తోబుట్టువు అయిన దుర్గమ్మవారికి శుక్రవారం టిటిడి జెఇఓ బి దొరస్వామి ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను తీసుకుని



దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న టిటిడి ఎఇఒ బి దొరస్వామి

ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు వేదపండితులతో కలిసి మంగళవాయిద్యాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి చెంతకు తోడ్కొని వెళ్ళారు. శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ చేశారు. అనంతరం టిటిడి బృందానికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. శనివారం విజయదశమి సందర్భంగా దుర్గమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిస్తారు. సకల విజయాలనందించే రాజరాజేశ్వరి మాతగా దుర్గమ్మవారిని దర్శించుకుంటే కార్యసిద్ది జరిగి అఖండ విజయం సంప్రాప్తిస్తుందని ఐతిహ్యం. దుర్గమ్మవారికి శనివారం తెప్పోత్సవం నిర్వహిస్తారు. శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్ల తెప్పోత్సవాన్ని పవిత్ర కృష్ణానదిలో నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శమీ పూజను నిర్వహిస్తారు. బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అర్చక సభ నిర్వహించి ఆ పండితులను ఘనంగా సత్కరించారు. జగన్మాత దుర్గమ్మవారిగా కొలువైన మహర్నవమి రోజు దేశం నలుమూలల నుండి వచ్చిన అర్చకవరేణ్యుల మంత్రాభిషేకంతో ఆలయ ప్రాంగణం స్నానమాడింది. ఇంద్రకీలాద్రి ఆలయంలోని శ్రీ మల్లికార్జున మహామండపంలో వందలాది అర్చకస్వాములు శ్రీ అమ్మవారిని మంత్రపఠనాలతో ప్రస్తుతించారు. వేదాలు, ధర్మాలు, సంప్రదాయాలు ఆచరించడం ప్రోత్సహించడం కొనసాగిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా 175 మంది అర్చకులకు రు.4,500 లు, సభాధ్యక్షత వహించిన వారికి రు.5వేలు పారితోషికం అందించారు. ఈ సభలో ఇఓతో పాటు ఆలయ అధికారులు, పండితులు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్సీ హరిప్రసాద్, సిని నిర్మాత అశోక్‌కుమార్, హీరోయిన్ అనన్య నాగళ్ళ తదితర విఐపిలు దర్శించుకున్నారు.

## వైద్యులు విధులకు హాజరుకాకుంటే షోకాజ్ నోటీస్: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ అక్టోబరు 11 ప్రభాత వార్త ప్రతినిధి:** విధులకు అనధి కారికంగా గైర్హాజర య్యే వైద్యులు సిబ్బందికీ వెంటనే సంజాయిషీ నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరు తీరుపై ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే వారు సకాలంలో విధులకు రాకపోయినా, ముందుగానే వెళ్లిపోయినా ఆ ప్రభావం వైద్య సేవలపై ఉంటుందన్నారు. హాజరు నమోదులో మార్పులు తీసుకొచ్చి విధులకు సకాలంలో రానివారికి ఆటోమేటిక్‌గా సంజాయిషీ నోటీసు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఒకరోజు వేతనాన్ని కోతపెట్టి ఇతర క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలి అని ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా జరుగుతున్న హాజరు నమెదు ప్రక్రియను పరిశీలించి, మార్పులపై పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు ఇతర సిబ్బంది నిర్ణీత పనివేళలు పాటించకోవడంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో లోతుగా సమీక్షించారు. పనివేళల పట్ల నెలకొన్న క్రమశిక్షణ రాహిత్యం దానిని అరికట్టేందుకు ప్రస్తుతం వివిధ స్థాయిలో చేపడుతున్న చర్యలు పరిస్థితిని మెరుగు పర్చేందుకు మునునమంద చేపట్టాల్సిన చర్యలు గురించి వివరంగా చర్చించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వివిధ శాఖాధిపతులు సమీక్షలో పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1308 కోట్ల ఆదాయం

**విజయవాడ అక్టోబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మదనయం దుకాణాల లైసెన్సుల కోసం భారీగాదరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తులపై ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభిస్తోంది.మద్యం దుకాణాల కోసం పలువురు ఆసక్తి చూపిస్తున్నారు.ఎక్కడైన దరఖాసు ్తదారులు సిండికేట్ అయినట్లు గుర్తిస్తే అక్కడ లిక్కరు షాపులు నిలిపివేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.దాంతో మొదట్లో తక్కువగా దరఖాస్తులు వచ్చిన ప్రాంతంలోను వాటి సంఖ్య విపరీతంగా పెరిగింది.ఈ నేపధ్యంలో దరఖాస్తుల గడువు ఇవాళ్టితో ముగియనుందని ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌నిషాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి 7 గంటల వరకు ఆన్‌లైన్‌లో నూతన రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ తదుపరి రాత్రి 12 గంటల్లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలన్నారు. బ్యాంకు డీడీలతో నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులు సమర్పించేవారు రాత్రి 7 గంటల్లోపు క్యూలైన్‌లో ఉంటేనే అవకాశం ఉంటుందన్నారు.ఎక్సైజ్ స్టేషన్ల వద్ద క్యూలైన్‌లో ఉన్నవారికి టోకెన్లు అందించి దరఖాస్తులు స్వీకరిస్తామని దరఖాస్తుదారులు నిబంధనలు పాటించి కార్యక్రమం సజావుగా ముగిసేలా సహకరించాలి కోరారు. 3396 మదనయం దుకాణాలకు ఇప్పటివరకూ 65242 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1308 కోట్ల ఆదాయం సమకూరిందని నిషాంత్‌కుమార్ తెలిపారు.

## ప్రజా దర్బార్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

### మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప ్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు.తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి లోకేష్‌ను కలసి విన్నపాలు అందజేశారు.41వ రోజు ప్రజాదర్భార్‌లో ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి..సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. --అనారోగ్యంతో భర్త,రోడ్డు ప్రమాదంలో కుమార్డుని కోల్పోయి ఏకాకిగా మారిన తనను ఉన్న కోడలు ఆదిరించడం లేదని,కుమారుడి మృతితో ప్రభుత్వం,భీమా ద్వారా అందిన రూ.65లక్షల పరిహారం,ప్రభుత్వ ఉద్యోగం అనుభవిస్తూ కోడలు దుర్గాభవాని తనకు అన్యాయం చేసిందని పలా ్నడు జిల్లా పిడుగురాళ్ళకు చెందిన వడ్డెంగుంట శేషవాణి మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటి పర్యంతమయ్యారు. --2012లో వినుకొండ ఆర్టీసీ డిపోలో ఏడిసిగా పనిచేస్తూ అనారోగ్యంతో భర్త మరణించాడు.కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన కుమార్డు



2021లో జరిగిన అనుమానాస్పద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ప్రభుత్వం అందించిన ఆర్థికసాయం,భీమా పరిహారం,ఉద్యోగం కోడలికి దక్కింది.ఎలాంటి ఆధారం,ఆస్తిపాస్తులు లేని తనను పట్టించుకోకుండా రోడ్డున పడేసి,కోడలుమానసికంగా వేదింపులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. తీ వ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ కుమారుడి వైద్యానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పురుషోత్తమపటా ్నానికి చెందిన గాదె గోపాలకృష్ణ మంత్రి నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తి చేశారు.ఊపిరి తిత్తుల్లో రక్తం గడ్డకట్టి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడని ఇప్పటివరకు రూ.6లక్షల వరకు ఖర్చు చేశామని,ఇంకా రూ.20లక్షల వరకు వ్యయమవుతుందని వైద్యులు తెలిపారని కన్నీటి పర్యంతమయ్యారు.డ్రైవింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు ఆర్థిక స్థోమత లేదని,ఆరి ్థకసాయం అందించి కుమారుడి ప్రాణాలు నిలపాలని కోరారు. అధిక వడ్డీ వసూలుతో తీవ్రంగా నష్టపోయామని విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన జక్క వీరస్వామి విజ్ఞప్తి చేశారు. సా ్థనికంగా ఉండే జాస్తి రమణి వద్ద నాలుగేళ్ళ క్రితం రూ.2లక్షల వరకు అప్పుచేశానని,అయితే రూ.10వడ్డీ అంటూ బెదిరించి ఇప్పటివరకు తనవద్ద నుంచి రూ.7.50లక్షల వసూలు చేశారని,మరో రూ.4లక్షలు చెల్లించాలంటూ వేదిస్తున్నారని కన్నీటిపర్యంతమయా ్యరు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఇంజనీరింగ్ చదివిన తనకు శ్రీ సిమెంట్స్ కంపెనీలో శాశ్వత ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం తుమ్మలచెరువుకు చెందిన నల్లమేకల అశోక చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## యుద్ధప్రాతిపదికన పంపింగ్ స్టేషన్ మరమ్మత్తు పనులు:మంత్రి నారాయణ

**పొదలకూరు (నెల్లూరు), అక్టోబర్ 11, ప్రభాతవార్త :** నెల్లూరు నగర ప్రజలకు త్రాగునీటిని అందించే మహమ్మదాపురం పంపింగ్ స్టేషన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులుగా ట్రాన్స్పర్మర్లు దెబ్బతిన్న పొదలకూరు మండలం మహమ్మదాపురంలోని త్రాగునీటి సరఫరా కేంద్రంను మంత్రి నారాయణ శుక్రవారం సందర్శించారు. మెగా వాటర్ ప్లాంట్ మొత్తాన్ని కలియ తిరిగి దెబ్బతిన్న ట్రాన్స్పర్మర్లు, మోటార్ల రిపేరు గురించి పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండే మెగా ప్రాజెక్టు డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పనితీరు మార్చుకోవాలంటూ హెచ్చరించి, యుద్ధప్రాతిపదికన రిపేర్లు పూర్తి చేసి నెల్లూరు నగరానికి వెంటనే మంచి నీరు అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 550 కోట్ల రూపాయిల వ్యయంతో నగర ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదలకూరు మంలం మహమ్మదాపురం వద్ద పంపింగ్ స్టేషన్‌ను నిర్మించామన్నారు.

12-10Pg5.qxd:12-10Pg5.qxd 1/1/02 6:25 AM Page 1



# నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆప్ మద్దతు



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో జరిగిన పార్టీ సీట్లకేటాయింపు వివాదంతో రెండు పార్టీలు ఘోరంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఆప్ కాంగ్రెస్ పార్టీలమధ్య ఈ వివాదం ఇప్పటికీ నలుగుతూనే ఉంది. దీనితో కేజ్రీవాల్ పార్టీ ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో బోణీచేయడంతో ఆ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వాలని నిర్ణయించింది. దోడా నియోజకవర్గం నుంచి మెహారాజ్ మాలిక్ ఏకైక ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పటికే నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఒమర్

## ఇండియాకూటమి తీరువల్లనే హర్యానాలో ఓటమి

అబ్దుల్లాకు మద్దతుపలికారు. 90 మంది సభ్యులున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు సాధించాలంటే 46 మంది అవసరం అవుతారు. ఇప్పటికే ఒమర్ మెజార్టీ మార్కును దాటుకున్నారు. ఎన్సీ సొంతంగా 42స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ గతంకంటే అధ్వాన్నంగా పనితీరు చూపించింది. గతంలో 12 స్థానాలు గెలుచుకుంటే ఈసారి ఆరుస్థానాలకే పరిమితం అయింది. దీనిపై ఇండియా కూటమి మిత్రపక్షాల నుంచి కూడా తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంది. కూటమి మిత్రపక్షం థాకరే శివసేన కాంగ్రెస్ హర్యానా ఓటమిని సమీక్షించుకోవాలని కోరారు. రాష్ట్రనేత భూపీందర్ హుడా నాయకత్వం పనిచేయకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే హర్యానాలో సీట్ల పంపకాలు తెగనందువల్లనే హర్యానాలో కాంగ్రెస్ ఓటమి పాలయిందని మండిపడ్డారు. ఇటు ఆప్ తోను అటు సమాజ్‌వాదిపార్టీతోను పొత్తులకు రాకపోవడంవల్లనే పార్టీ ఓటమి పాలయిందన్నారు. మహారాష్ట్రపార్టీలో కూడా ఇదే విధంగా కుమ్ములాటలున్నాయని వాదించింది. ఇపుడు అదే తీరును మహారాష్ట్రలో అనుసరిస్తోంది. శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీ, శరద్‌పవార్ ఎన్సీపీలు కలిసి పోటీచేసే పరిస్థితులు కనిపించడంలేదు. ఈపరిస్థితులవల్లనే ఇపుడు ఆప్ ఇండియా కూటమికి కాదని తాము కేవలం నేషనల్ కాన్ఫరెన్స్‌కు మాత్రమే మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి హర్యానా ఎన్నికల కోసం రాహుల్‌గాంధీతో ఈరెండుపార్టీలు అనేక విడతలు చర్చలు జరిపాయి. ఎలాంటి నిర్ణయాలు రాలేదు. ఇందుకు ప్రధాన కారణం మాజీ సీఎం భూపిందర్‌హుడా వైఖరే కారణమని విమర్శించాయి. హర్యానా తర్వాత జమ్ముకాశ్మీర్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఆప్ ఎంపి రాఘవ్‌ఛద్దాకు కాంగ్రెస్‌తో చర్చలు జరిపే బాధ్యతలు అప్పగించారు. అక్కడ కూడా కాంగ్రెస్ ఇదే తీరును ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చవిచూసింది. దీనిపై రాఘవ్‌ఛద్దా వ్యాఖ్యలు చేస్తూ రెండుపార్టీలకు డీల్ కుదిరితే జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితులు వేరుగా ఉండేవన్నారు. ఎన్నికలఫలితాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ బాస్ మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకులు ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాతనే అజయ్ మాకెన్ మాట్లాడుతూ హర్యానాలో అంతర్గత కుమ్ములాటలు, ముఠా వైషమ్యాలపైనా చర్చలుజరిపామని ఎన్నికలసంఘంపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. పార్టీ తన తీరును మార్చుకుని మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో కలిసి వస్తుందనే భావిస్తున్నామని ఆయన అన్నారు. ఖర్గే ఇప్పటికే జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను కలిసి చర్చలు జరిపారు. థాకరే శివసేన తరహాలోనే సోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చా కూడా ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ.



## షిండేతో వాగ్వాదం..బయటకు వెళ్లిపోయిన పవార్ ఆశ్చర్యపోయిన సభ్యులు!

**ముంబయి, అక్టోబరు 11:** మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి'లో విభేదాలున్నాయంటూ ఇప్పటికే పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఆ లుకలుకలు బయట పడ్డాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం అజిత్ పవార్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. దీంతో పవార్ క్యాబినెట్ భేటీ నుంచి మధ్యలోనే బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం. త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేలా, వేగంగా ప్రజల్లోకి వెళ్లేలా ఉన్నటువంటి కొన్ని పథకాలకు సంబంధించి ప్రతిపాదనలను సిఎం కేబినెట్ భేటీలో సభ్యుల ముందు ఉంచారు. వాటిలో కొన్నింటిని అజిత్ పవార్ వ్యతిరేకించారని, ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని సమాచారం. దాంతో అసహనం వ్యక్తం చేస్తూ అజిత్ బయటకు వెళ్లడంతో సమావేశంలో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పవార్‌ల కుటుంబం కీలకంగా భావించే బారామతి ప్రాంతానికి సంబంధించిన ప్రతిపాదన విషయంలోనే అజిత్ నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు, షిండే నాయకత్వంలోనే తాము ఎన్నికలకు వెళతామని ఇప్పటికే కూటమి నేతలు పలుమార్లు ప్రకటనలు చేస్తున్న సమయంలో ఈ వార్తలు రావడం గమనార్హం. ఇక ఈ కథనాలపై అజిత్ పవార్ స్పందించారు. తమ మధ్య ఎలాంటి బేదాభిప్రాయాలు లేవనేలా మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన 10 నిమిషాల్లోపే నేను బయటకు వెళ్లలేదు. షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ అనుమతితోనే కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చాను. ముందస్తు షెడ్యూల్ ప్రకారం నా విమాన ప్రయాణం నిమిత్తం వచ్చేశాను అని వివరణ ఇచ్చారు. షిండేతో అభిప్రాయ భేదాల అంశంపై వచ్చిన వార్తలపై మాత్రం ఆయన స్పందించలేదు.

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా..

### భేటీ కానున్న రష్యా-ఇరాన్ అధ్యక్షులు పుతిన్, మసూద్

**టెహ్రాన్, అక్టోబరు 11:** హెజ్‌బొల్లా అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇలా తీవ్ర దాడులు కొనసాగుతున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తుర్క్‌మెనిస్థాన్ రాజధాని ఆష్గాబత్‌లో సమావేశం కానున్నారు. ఈ మేరకు రష్యాకు చెందిన పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటు, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే.. అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం. 18వ శతాబ్దానికి చెందిన కవి మాగ్జిమ్‌గూలీ ఫైరగీ 300వ జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో భాగంగా వీరు ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సం



దర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్- ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ బేటీ కానున్నారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలు, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులపైనా చర్చించనున్నట్లు ఆ దేశ మీడియా కథనాల సారాంశం. ఇదే విషయాన్ని ఇరాన్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుత ఉద్రికత్తల నేపథ్యంలో రష్యా నుంచి ఇరాన్ సైనిక పరమైన అంశాలు చర్చకురానున్నాయి. రష్యాకు చెందిన ఎస్‌యు-35 యుద్ధ విమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 వంటి వాటిని ఇరాన్ కోరుతున్నట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల రష్యా విదేశాంగ మంత్రి ఇరాన్‌లో పర్యటించిన సంగతి విదితమే. యుద్ధాల నేపథ్యంలో రెండు దేశాలు తమ స్నేహబంధాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇటీవల ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మాట్లాడుతూ ఏ సంక్షోభానికైనా యుద్ధం సమా ధానం కాదని తాము విశ్వసిస్తున్నట్టు పేర్కొ న్నారు. అదేవిధంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం తమపై ఆంక్షలు విధిం చిం దని, వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసిందని విమర్శలు చేశారు. తాము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటునా ్నమని అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నామి వ్యాఖ్యానించారు.

## అమెరికా విదేశాంగ మంత్రితో ప్రధాని మోడీ భేటీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు లావోస్ వెళ్లిప్రధానిమోడీ అక్కడ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. అమెరికాలో పెనుతుపాను హరికేన్‌వల్ల భారీనష్టం జరిగింది. తుపాను మృతులకు ప్రధాని మోడీ తన సంతాపాన్ని ప్రకటించారు. భారత్ అమెరికాల మధ్య ఉన్న పటిష్టమైన బంధానికి నిదర్శనంగానే ఈభేటీ జరిగిందని అన్నారు. ద్వైపాక్షిక బం ధాలు, పరస్పర సహకారం, ప్రాంతీయ అంశాలు అనేకం తమ చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగాను, ప్రాంతీయం గాను ఎదురవుతున్న సవాళ్లను సమిష్టికృషితో ఎదుర్కొనేందుకు ఇరుపక్షాలు అంగీకరించినట్లు విదేశాంగ ప్రతినిధి వివరించారు. ఇదే సదస్సులో న్యూజిలాండ్, జపాన్‌ప్రధాన మంత్రులు కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులయిన ప్రధాని షిగేరు ఇషిబాను ప్రధానిమోడీ అభినందించారు. జపాన్ ఇషిబా నాయకత్వంలో జపాన్ మరింత ఉన్నత శిఖరా లకు వెళుతుందని ఆయన అన్నారు. న్యూజిలాండ్‌ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ తోకూడా ప్రధానిమోడీ మొట్టమొదటిసారిగా భేటీ అయ్యారు. అంతర్జాతీయ సౌరకూటమిలో చేరేందుకు న్యూజిలాండ్ ముందుకురావడాన్ని ప్రధాని స్వాగతించారు. అలాగే కివీస్ ప్రధానిని భారత్‌కు రావాలని ఆయ ఆహ్వానించారు. ఆసియాన్ సదస్సులో కీలకప్రసంగంచేసిన ప్రధానిమోడీ పదిసూత్రాల ప్రణాళికను ప్రకటించారు. లావోస్ సదస్సు అనంతరం 2024నుంచి ఆసియాన్‌చైర్ స్వీకరిస్తున్న భారత్ తన యాక్ట్ ఈస్ట్‌పాలసీ అమలుచేసి కూడా పదేళ్లు అవుతున్నది. ఆసియాన్ భారత్ సమగ్ర భాగస్వామ్యం మరింత శక్తివంతం కావాలని, భౌగోళికంగాను, డిజిటల్; సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా కనెక్టివిటీ మరింతపెరగాలన్నారు. సైబర్ నేరాలు నియంత్రణ, డిజాస్టర్, సరఫరా చెయిన్, ఆరోగ్యం, వాతావరణ పరిరక్షణ అంశాల్లో ఆసియాన్‌తో కలిసి భారత్‌ముందుకు వెళుతుందని అన్నారు.

## నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తున్న కోల్‌కతా వైద్యులు

### ఒకరి పరిస్థితి విషమం

**కోల్‌కతా, అక్టోబరు 11!** పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జికర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హత్యాచార ఘటన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారంతో ఆరో రోజుకు చేరుకుంది. కాగా ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రికి చెందిన వైద్యాధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొందరు జూనియర్ వైద్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్టోబర్ 5 సాయంత్రం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో ఒకరైన అనికేత్ మహతో ఆరోగ్యపరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. దీంతో గురువారం రాత్రి అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఆ వైద్యుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అతడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడానికి అయిదుగురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డును ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడే నిరాహా రదీక్షలో పాల్గొన్న మరో ఆరుగురు వైద్యుల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నట్లు జూనియర్ వైద్యు లు పేర్కొన్నారు. వారికి



వెంటనే వైద్యం అందించడానికి దీక్ష ప్రాంతంలో ఐసియు అంబు లెన్స్, ఇతర వైద్యపరికరాలను ఏర్పాటు చేశామన్నారు. తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా పరిష్కరించేవరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని వారు పునరుద్ఘాటించారు. ఈ దీక్షలో పాల్గొన్న వైద్యుల్లో ఎవరికి ఏం జరిగినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే నార్త్ బెంగాల్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మరో ఇద్దరు జూనియర్ వైద్యులు కూడా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. జూనియర్ వైద్యుల ఆరోగ్య పరిస్థితిపై సీని యర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యువ వైద్యులే మన భవిష్యత్తు. వీరు న్యాయం కోసం నిరాహారదీక్ష చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవ హరిస్తోంది. పరిస్థితి చేయిదాటే లోపే అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలి అని ఓ సీనియర్ డాక్టర్ బెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సిఎం మమతా బెనర్జీ తమ డిమాం డ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో 42 రోజులపాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు.

అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.



## కమలాహారిస్‌కు మద్దతుగా త్వరలో ఎఆర్ రెహమాన్ కచేరి

**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతుండటంతో డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలా హారిస్ ప్రచారాల్లో దూకుడు పెంచారు. తరచూ పలు ప్రచార సభల్లో పాల్గొంటూ ప్రజలు మద్దతు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 'ద ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐ లాండర్స్' (ఎఎపిఐ) నిధుల సేకరణ బృందం కీలక ప్రకటన చేసింది. త్వరలో కమలాహారిస్‌కు మద్దతుగా ఏర్పాటు చేస్తున్న ఓ సభలో సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ కాన్సర్ట్ ఉంటుందని వెల్లడించింది. అయితే కాన్సర్ట్ తేదీని ఇంకా ఖరారు చేయలేదని పేర్కొంది. కాగా ఈ విషయమై ఎఆర్ రెహమాన్ ఇప్పటివరకు ఏ పోస్టు చేయలేదు. కాగా పలు కారణాల వల్ల ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి వైదొలగడంతో అనూహ్యంగా హారిస్‌కు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చింది. డెమోక్రాట్లు సైతం ఆమెకు మద్దతు ఇవ్వడంతో అధ్యక్ష ఎన్నికల బరిలో దిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే అభ్యర్థి రేసులో గెలుపు అవకాశాలు హారిస్‌కే ఎక్కువగా ఉన్నట్లు వివిధసర్వేలు వెల్లడించాయి.

## ఇండిగో విమానంలో మహిళపట్ల అసభ్యప్రవర్తన

### చెన్నైకి రాగానే అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 11:** ఢిల్లీ నుంచి చెన్నై వస్తున్న ఇండిగో విమానంలో ఒక మహిళాప్రయాణీకురాలిపట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను 45 యేళ్ల వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్‌శర్మ అనే వ్యక్తి వృత్తిరీత్యా మార్బుల్ టైల్‌లేయర్‌గా పనిచేస్తుంటాడు. విమానంలో మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో చెన్నై ఎయిర్‌పోర్టుకు రాగానే ఆతడిని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. జైపూర్, ఢిల్లీ ట్రిప్‌ల తర్వాత ఆమె తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా ఇండిగో విమానంలో తన సీటు వెనక కూర్చుని ఉన్న నిందితుడు ఆమను



అసభ్యంగా తాకుతూ వికృతచేష్టలకు పాల్ప డ్డాడని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. చెన్నైకు రాగానే ఎయిర్‌పోర్టు పోలీసులకు ఆమె లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఇండిగో ఎయిర్‌లైన్స్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయక పోవడం గమనార్హం.

## ఆర్టిలరీ సెంటర్‌లో తుపాకులు పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతి



**నాశిక్, అక్టోబరు 11:** కాల్పులపై శిక్షణ తీసుకుంటున్న సమయంలో మహారాష్ట్రలోని నాశిక్ సెంటర్‌లో ప్రమాదవశాత్తూ పేలి ఇద్దరు అగ్నివీర్‌లు మృతిచెందారు. నాశిక్‌రోడ్డుప్రాంతంలోని ఆర్టిలరీ సెంటర్‌లో ఈ ప్రమాదంజరిగింది. అగ్నివీర్‌ల టీమ్ ఒకటి ఇండియన్ ఫీల్డ్‌గన్ వద్ద కాల్పులపూ శిక్షణ తీసుకుంటున్నది. వీటిలో ఒక షెల్ పేలడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని దేవ్‌లాలిలోని ఎంహెచ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతిచెందారని ప్రకటించారు. హవల్దార్ అజిత్‌కుమార్ ఫిర్యాదువేరకు ప్రమాదవశాత్తూ జరిగిన మరణంగా దేవ్‌లాలి క్యాంప్ పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు దేవ్‌లాలి క్యాంప్ అధికారులు వెల్లడించారు.

## కొడుకులు, కూతుళ్ల బెదరింపులతో తల్లిదండ్రుల ఆత్మహత్య

**నాగౌర్(రాజస్థాన్), అక్టోబరు 11:** చిప్పచేతికిస్తాం పోయి అడుక్కోండి మా ఆస్తులు మాకివ్వాల్సిందే అంటూ తల్లితండ్రులను వేధించడంతో వారిద్దరూ ఆత్మ హత్యకు పాల్పడిన ఘోర ఉదంతం వెలుగులోకి వచ్చింది. చనిపోతూ చనిపోతూ తమ బాధను మొత్తం ఒక కాగితంపై రాసి గోడకు అంటించి చనిపోవడంతో ఈ ఉదంతం బయటపడింది. తల్లితండ్రుల పేరిట ఉన్న ఆస్తిని లాక్కునేందుకు కొడుకులు కోడళ్లే తమపట్ల రాక్షసులుగా మారడాన్ని ఆ వృద్ధ దంపతులు జీర్ణించుకోలేకపోయారు. మరణం ఒక్కటే మార్గమని భావించుకుని ఆత్మహత్య చేసుకున్నారు. హజారిరామ్ బిష్ణోయ్(70), 68 ఏళ్ల భార్య చావలిదేవిలు నాగౌర్‌లోనే ఉంటున్నారు. ఇంటిలో ఉన్న వాటర్‌ట్యాంక్‌లో వారిద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. వారి రెండుపేజీల ఆత్మహత్యకు గలకారణాలు వివరించిన లేఖను వారి ఇంటి గోడకు అంటించారు. వారి కొడుకుల్లో రాజేంద్ర అనే కొడుకు తమను మూడుసార్లు కొట్టాడని, మరో కొడుకు సునీల్ రెండుసార్లు కొట్టాడని వాపోయారు. కొడుకులే కాదు కూతుళ్లు కూడా తమపై దాడిచేసారని నిద్రపోయినపుడు చంపేస్తామంటూ బెదిరించారని లేఖలో వివరించారు. రాజేంద్ర ఆతని భార్య రోష్ని, సునీల్ ఆతని భార్య అనిత, కుమారుడు ప్రణవ్‌లతోపాటు కుమార్తెలు మంజు, సునీతలతోపాటు మరికొందరు బంధువులు వారిపై దౌర్జన్యాలుచేస్తున్నట్లు వివరించారు. మొత్తం ఆస్తులన్నింటినీ వారిపేరిట ఉంచాలని పేర్కొం టున్నారని వారు వాపోయారు. ఇప్పటికే మూడు ప్లాట్లను వారిపేరిట బదలాయించుకున్నారని, రాజేంద్ర పేరిట కారును బదలాయించారని, కర్నికాలనిలోని ఇంటిని మంజు సునీతపేరిట మార్చుకున్నారని వివరించారు. తమకు తిండికూడా పెట్టడంలేదని, ఫోన్లుచేసి రోజూ దూషిస్తున్నారని, తన కొడుకు అయితే చిప్ప తీసుకుని రోడ్లపైకి వెళ్లి అడుక్కోండి నీకు తిండిపెట్టను, ఎవరికైనా చెపితే చంపేస్తానని బెదిరించాడని లేఖలో రాసారు.

ఈకేసుపట్ల నాగర్ ఎస్పీ నారాయన్ తోగాస్ మాట్లాడుతూ సమాచారం అందిందని హజారిరామ్, చావాలి దేవి ఇంటిని తనిఖీ చేసామని, వాటర్‌ట్యాంక్‌లో వారి మృతదేహాలు లభిం చాయన్నారు. హజారిరామ్ పాకెట్‌లో ఇంటితాళం ఉందని, ఫోరెన్సిక్ టీమ్ సాక్ష్యాలు సేకరించిందన్నారు. సిసిటివి కెమేరా వివరాలను తీసుకున్నామని, పోస్టుమార్టంకు మృతదేహాలను పంపించి స్యూసైడ్ నోట్‌ను కూడా రికవరీ చేసామన్నారు.

## భారత్‌లో చొరబాటుకు 150 మంది ఉగ్రవాదులు రెడీ: బిఎస్ఎఫ్ ఐజి వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** జమ్ముకాశ్మీర్‌తోసహా భారత దేశంలోని ఇతరప్రాంతాలను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకోవచ్చని ఒక సీనియర్ బిఎస్ఎఫ్ అధికారి షాకింగ్ సమాచారం ప్రకటించారు. సుమారు 150 మంది ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని బిఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్‌జనరల్ అశోక్ యాదవ్ తెలిపారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో 150 మందికిపైగా ఉగ్రవాదులు సరిహద్దు వెంబడి లాంచ్‌ప్యాడ్‌వద్ద భారత సరిహద్దుల్లోకి ప్రవేశించేందుకు ప్లాన్‌చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సరిహద్దుభద్రతాదళం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అలాంటి ప్రయత్నాలను విఫలంచేస్తామన్నారు. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో లోయలోకి చొరబడేందుకు సుమారు 150 మంది ఉనరగవాదులు నియంత్రణరేఖ వెంబడి ఉన్న లాంచ్‌ప్యాడ్‌లపై కూర్చున్నట్లు సమాచారం. అయితేభద్రతా దళాలు వారి ప్రయత్నాలను విఫలంచేసేందుకు సిద్ధం అయ్యాయి.జమ్ముకాశ్మీర్‌ఫ్రాంటియర్ బిఎస్ఎఫ్ ఐజి అశోక్‌యాదవ్‌మాట్లాడుతూ చొరబాటుయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వివిధ ఏజెన్సీలనుంచి తమకు అందుతున్న నిఘా ఆధారంగా సరిహద్దులో బలమైన



వ్యూహం ఏర్పాటుచేసేందుకు సైన్యంతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. లాంచ్‌ప్యాడ్‌లోని ఉగ్రవాదులును కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు. నియంత్రణ రేఖ వెంబడి కొన్ని గ్రామాలు తంగ్‌ధర్, కెరాన్ సెక్టార్లు వంటి కొన్ని సమస్యాత్మకప్రాంతాలున్నాయి. కొంతమంది మహిళలను కొరియర్లుగా ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున భద్రతా బలగాలు మొబైల్ బంకర్లను, మహిళాసైనికులను కూడా మొహరించినట్లు తేలింది. ఆయుధ నిర్వహణ, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, వ్యూహాలు, ఓర్పు కార్యకలాపాలు వంటి సరిహద్దు నిర్వహణ యొక్క సాంప్రదాయక అంశాల్లో మాత్రమే కాకుండా తాజా సాంకేతికతతో కూడా సైనికులకు శిక్షణ ఉండేలా దళం కృషిచేస్తుందని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు.


ఎన్నికలకు ముందువరకూ కూడా జమ్ముకాశ్మీర్‌లోని పూంఛ్; రాజౌరి, అనంతనాగ్, ఉధంపూర్ వంటిప్రాంతాల్లో మిలి టెంట్లు కొందరు స్థానిక యువకులను ప్రేరేపించి ఉగ్ర కార్యకలాపాలకు ప్పాలడే కుట్రలుచేసారు. అయితే వారిప్రయత్నాల న్నింటినీ వమ్ము చేసారు. జమ్ముకాశ్మీర్ పోలీసులు, ఆర్మీ, బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ వంటి పారా మిలిటరీ దళాలు నిత్యం గాలింపులు చేపడుతుం డటంతో సుమారు పదిమందికిపైగా ఉగ్రవాదులు హతమయిన సంగతి తెలిసిందే.

## స్కూటర్ మెకానిక్‌కు రూ.25కోట్ల లాటరీ

**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకకు చెందిన స్కూటర్ మెకానిక్ అల్తాఫ్ పాషాకు కేరళ ప్రభుత్వం నిర్వహించే తిరు ఓనమ్ లాటరీలో ఏకంగా రూ.25 కోట్లు దక్కాయి. కేరళలోని స్నేహితుడి దగ్గరకు వెళ్లినపుడు అల్తాఫ్‌ప్రతిసారి అక్కడ లాటరీ టికెట్లు కొనడం అలవాటు. ఇటీవలే అక్కడికి వెళ్లిన అల్తాఫ్ వాయనాడు జిల్లా సుల్తాన్ బాతెరిలో రూ.500పెట్టి రెండు టికెట్లు కొనుగోలుచేసాడు. ఇలా 15ఏళ్లుగా లాటరీ టికెట్లు కొంటున్నాడు. ఈ ఏడాది కూడా ఫ్రెండ ద్వారా రెండు టికెట్లు రూ.500 చొప్పున కొనుగోలుచేసాడు. ఓ టికెట్ స్నేహితుడికి ఇద్దామనుకున్నా భార్య అడ్డు కోవడంతో ఆగిపోయాడు. అదే టికెట్‌కు అదృష్టం వరిస్తుందేమో అని చెప్పడంతో ఆగిపోయాడు. అర్ధాంగి అడ్డుకున్నటుగానే ఆ టికెట్‌కు రూ.25 కోట్ల బహుమతి వచ్చింది. ఈనెల 9న తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రమంత్రి లాటరీ డ్రాతీసారు. అల్తాఫ్‌కు మొదటి బహుమతి వచ్చింది. అల్తాఫ్ కొన్న టిజి 43422 నంబర్ టికెట్ ఏకంగా రూ.25 కోట్లు గెలుచుకున్న విషయాన్ని వాయనాడుజిల్లా పనమరమ్‌లోని లాటరీ నిర్వాహకులు ఫోన్‌చేసి చెప్పారు. మొదట్లో నమ్మలేదు. కానీ తర్వాత నిజమేనని బంధువులు చెప్పడంతో ఎగిరి గంతేసాడు.

## ట్రంప్ ఎన్నికల ఎరపై కేజ్రీవాల్ చురక

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తానని డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన హామీపై ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన ఏడాదిలో ఇంధన, విద్యుత్ ఛార్జీలు సగానికి తగ్గిస్తా. మన విద్యుత్ సామర్థ్యం ద్విగుణీకృతమయ్యే చర్యలు చేపడతా. దీనివల్ల ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఇలాంటి చర్యలతో అమెరికా, అందులోనూ మిచిగాన్‌లో మరీ వ్యాపారావకాశాలు మెరుగవుతాయి అని సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. 'విద్యుత్ బిల్లులు సగానికి తగ్గిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఉచిత తాయిలాలు అమెరికా వరకూ వెళ్లాయి' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు ఇదే విధమైన ప్రకటనలు చేశాయి. ఈ హామీలు విజయావకాశాలను మెరుగు పరచిన సందర్భాలూ ఉన్నాయి. తాజాగా కేజ్రీవాల్ ఎన్డీఏ పాలిత



రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే గనక, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రచా రం చేస్తానని వ్యాఖ్యలు చేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలే అనే సంగతి ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఎద్దేవా చేశారు. బిజెపి గనక అధికారంలోకి వస్తే, ఆప్ ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత పథకాలకు గండి పడినట్లేనని విమర్శలు కురిపించారు. ఎన్నికల్లో విజయావకాశాల కోసమే కేజ్రీవాల్ ఉచిత పథకాల ఎర వేస్తు న్నారని బిజెపి ఎన్నోసార్లు పేర్కొన్నది. పేదల సంక్షేమం కోరుకుని మాత్రమేతాను ఉచిత పథకాలను అమలు చేస్తున్నానని కేజ్రీవాల్ సమర్థించుకున్నారనేది విదితమే.

## 15న నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

**చండీఘర్, అక్టోబరు 11:** హర్యానా ఎన్నికల్లో బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించడంతో ముఖ్యమంత్రిగా రెండోసారి నాయబ్ సింగ్ సైని పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ఈనెల 15వ తేదీ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని నేతలు చెపుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదిమంది సభ్యులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీకి పంచకుల జిల్లా కమిషనర్ నేతృత్వం వహిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులతో సహా ఇతర అగ్రనేతలుప్రమాణ స్వీకారోత్స వానికి హాజరయ్యే అవకాశం ఉంది. అయితే మార్చిలో సీఎంగా మనోహర్‌లాల్ ఖట్టర్ స్థానంలో సీఎంగా నాయబ్ సింగ్ బాద్యతలు చేపట్టారు. హర్యానాలోని ప్రధాన ఓటు బ్యాంకు అయిన ఒబిసి కేటగిరి నుంచి సైని వచ్చారు. గత దశాబ్దంపాటు అధికార వ్యతిరేకతతోపాటు ఎగ్జిట్‌పోల్ అంచనాలకు వ్యతిరేకంగా బిజెపిలో హర్యానా హ్యాట్రిక్ విజయం సాధించడంలో ఆయన కీలకంగా పని చేసారు. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ సీట్లలో భారతీయ జనతాపార్టీ 48 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇక కాంగ్రెస్ 37 సీట్లతోనే సరిపెట్టుకుంది.

పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తో సహా ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతివ్వడంతో బిజెపి మెజార్టీ మార్కును దాటేసి 52 సీట్లకు పెరిగింది.

## అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్న జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 29వ వార్డులో కలెక్టర్ ఆఫీసు దగ్గర శ్రీరావి దుర్గా గణపతి సాయి షణ్ముఖ ప్రసన్నాంజనేయ ఆటోస్టాండ్ ఆద్వర్యంలో ఆందోనీ నగర్ ప్రాంత మహిళలు ఆద్వర్యంలో జరుగుతున్న అన్నసమారాధన కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొని భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు ముందుగా మన్యాల శ్రీనివాస్ శ్రీ దుర్గాదేవి అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్త కోటికి అన్నసమారాదన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవిగా దర్శనం ఇస్తూ భక్తులందరికీ దర్శనమిస్తూన్నారు. కమిటీ వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు విశేషమైన పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమానికి బిజెపి వార్డు అధ్యక్షులు డి శేఖర్ పాల్గొన్నారు.

## బెజవాడలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న గంటా

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



శ్రీదేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గామ్మ అమ్మవారిని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపల్లి రాంబాబు మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆలయ ప్రసాదాన్ని అందజేశారు.

## ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నివారణ : డా.మురళీకృష్ణ

జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త



సీతమ్మధార బాలికల పాపాహోం వసతి గృహంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, రోటరీక్లబ్ విశాఖపోర్ట సిటీ సంయుత్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ హెచ్‌వి వ్యాక్సినేషన్ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు 40 మంది బాలికలకు భవిష్యత్‌లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) వ్యాధినపడకుండా సంబంధించిన హెచ్‌పివి వ్యాక్సిన్లు ఇంజక్షన్ వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ వి.మురలీకృష్ణ కార్యక్రమానికి విచ్చేసిన వారిని ఉద్దేశించి ప్రసంగిస్తు క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధికాదని, ముందుస్తు జాగ్రత్తలతో క్యాన్సర్‌ను నివారించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగినచర్యలు తీసుకుంటే క్యాన్సర్ వ్యాధిబారినపడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చునన్నారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సిఎస్ఆర్ నిధుల నుంచి 1,50,000 రూపాయల ఖరీదు చేసే వ్యాక్సిన్లు బాలికలకుఉచితంగా అందచేసామని వైద్యనిపుణులు మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ విశాఖ పోర్టుసిటీ అధ్యక్షులు కె.వెంకటరమన, పాపాహోం అధ్యక్షుడు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి వి.ప్రకాశరావు, కోశాధికారి రమేష్‌చంద్‌జైన్ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఇరు సేవా సంస్థలసభ్యులు పాల్గొన్నారు.పాపాహోం కమిటి సభ్యులు డాక్టర్ వి.మరుళీకృష్ణకి మరియు రోటరీక్లబ్ విశాఖ పోర్ట్‌సిటి కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిషాషురమర్ధినిగా ఉమాదేవి

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గల దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీశిమరామకృష్ణ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ఉమాదేవి మహిషాసుర మర్ధినిగా బక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు భార్గవశర్మ సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చండీ హోమం న్విహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సమూమికంగా శ్రీలలితా సహస్రనామం పారాయణం చేసారు. అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి దివ్య మంగళ హారతులు ఇచ్చార. విచ్చేసిన భక్తులందరికి తీర ధ్రప్రసాదాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ జివిరమాభాయి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, మన్మదరెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి రూ.5వేలు ఆర్ధిక సహాయం

జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త



అధికారం ఉన్నా లేకున్నా, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని 41వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. దసరా ఉత్సవాలు పురస్కరించుకుని వారి కార్యాలయంలో 41వ వార్డు కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు బట్టలు స్వీట్లు అందచేశారు. ఈ మేరకు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కోరాడ దానుకు రూ.5000 ఆర్ధిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఆధ్వర్యంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, గత ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సారథ్యంలో వైవి.సుబ్బారెడ్డి ఆశీస్సులతో కోట్లాదిరూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్‌లు కార్యకర్తలకు, నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదానానికి రూ.80వేలు విరాళం

జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త



41వ వార్డు జ్ఞానాపురం రైల్వేస్టేషన్ వద్ద శ్రీ భీమేశ్వర ఆటో టాక్సిస్టాండ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి పంచమి రాత్రి పూజా మహోత్సవాల అన్నదానానికి వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్ఆర్సీపి క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్‌లు రూ.80 వేలు విరాళం అందచేసారు. కమిటి ఆహ్వానం మేరకు శుక్రవారం ఉదయం జ్ఞానాపురంలో కొలువుదీరిన శ్రీకనకద్మమ్మ అమ్మవారికి కోడిదుడ్ల పూర్ణిమశ్రీధర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ సందర్భంగా ఆటోస్టాండ్ కమిటి ప్రతినిధులు మాట్లాడూ స్థానిక కార్పొరేటర్ కోడిగుడ్ల దంపతులు అందిస్తున్న సహాయ సహకారాలపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహణ

మధురవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త




అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈర్యాలీని డా.పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. సత్యం కూడలి మీదుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ బాలురు, బాలికలను ఉద్దేశించి డా.పి జగదీశ్వరరావు మాట్లాడుతూ బాలురు బాలికల నిష్పత్తి సమానంగా ఉండాలని మన విశాఖ జిల్లాలో ప్రతి వేయిమంది బాలురకు 942బాలికలు కలరని ఈ నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. పిసి పిఎన్‌డిటీ యాక్ట్ ప్రకారం అల్ట్రాసౌండ స్కానింగ్, కేంద్రములన్నీ కూడా లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని నిబందనలు అతిక్రమించినచో కటినమైన చర్యలు తీసుకోనడునని బాలికలు అన్ని రంగాలలోను ముందున్నారని కొనియాడారు. బాలికల హక్కులు ఉల్లంఘనకు వ్యతిరేఖంగా ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రపంచానికి తెలియజేయడానికి అక్టోబర్ 11, 2012 నుంచి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈఏడాది గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్ అనే థీమ్‌తో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నాం ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అప్పుడు ఆడా మగ వ్యత్యాసాలు తొలగిపోతాయని జిల్లా విస్తరణ ప్రచారణ అధికారి బి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈర్యాలీలో ప్రోగ్రాం అధికారులు ట్రైనీ నర్సులు బి నాగభూషణం ఎంపిహెచ్ఈఓ జిల్లా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

7వ పేజీ తరువాయి..

సమాంతర మౌలిక కౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు అదిగమించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని లోకేష్ దృష్టికి గంటా తీసుకువెళ్లారు. మెట్రో ఏర్పాటుతో విశాఖ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుందని సాధ్యమైనంత త్వరగా ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడాలని కోరారు. ఆర్థిక రాజధాని విశాఖ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తరచూ వస్తుంటానని మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూస్తానని లోకేష్ తెలిపారు. విశాఖను దేశంలోకి టాప్ 5నగరాల్లో ఒకటిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వచ్చే నెల నుంచి ఇసుక పూర్తి స్దాయిలో అందుబాటులోకి వస్తుందని ఎలాంటి కొరత లేకుండా చూస్తామని గంటాకు లోకేష్ హామీ ఇచ్చారు.

## శ్రీమహాలక్ష్మీ అలంకారంలో

7వ పేజీ తరువాయి..

అలంకరణనకుగాను విశాఖ వాస్తవ్యులు పాలూరి వరప్రసాద్, ఎస్ కె హెచ్ రావు దంపతులు రూ.45,000 చొప్పున విరాళంగా చెల్లించి శాఖాంబరి పూజలో పాల్గొనటం జరిగింది. నేటీ అలంకరణకు పట్టుచీరలు లక్కీ షాపింగ్ మాల్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకున్నారు. గురువారం అమ్మవారికి పూజించిన గాజులను భక్తులకు అందరికి పంపిణీ చేశారు. దసరా పర్వదినమున శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి స్వర్ణ కవచ అలంకరణ చేసి108బంగారు పుష్పములతో పూజ జరుపడునని ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి కె శోభారాణి, కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌విరమణ, సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, పృవేక్షకులు టి తిరుపతి రావు, కె పద్మజ పర్యవేక్షకులు వేదపండితులు అర్చకులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టును సందర్శించిన ..

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

విశాఖ పోర్టులో ఉన్న సౌకర్యాలు పోర్ట్ అభివృద్ధికి చేపడుతున్న వ్యూహాత్మక కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ ఛైర్‌పర్సన్ వివరించారు. భవిష్యత్తులో ఆస్ట్రేలియాతో వ్యాపార సంబందాలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తామని డిప్యూటీ ఛైర్మన్ తెలియజేశారు. ఆస్ట్రేలియా నుంయి కుకింగ్ కోల్‌ను దిగుమతి చేసుకుంటున్నట్లు విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఈ కోల్‌ని వినియోగిస్తున్న ఆయన వెల్లడించారు. భారత్‌కు కావలసిన సికోల్ అవసరాలను తెర్చే అవకాశం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ పట్నం పోర్ట్‌లో క్రూయిజ్ టెర్మినల్‌కు భారీ అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపార సౌలభ్యం టర్న్‌రౌండ్ టైమ్ కస్టమ్స్ క్లియరెన్స్, పోర్ట్ కనెక్టివిటి ట్రాన్స్ షిప్‌మెంట్ క్రూయిజ్ ప్రయాణీకులు, ట్రాఫిక్ డ్రెడ్జింగ్ మొదలైన అంశాలను క్షుణంగా చర్చించారు. డిప్యూటీ కాన్సుల్ జనరల్ డేవిడ్ ఎగుల్సన్ విశాఖ పోర్ట్ ఆథారిటీ ఇచ్చిన ఆతిధ్యం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. విశాఖ పోర్ట్ ఆథారిటీ కార్యదర్శి టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీలో మద్యం దుకాణాలకు..

విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఆంద్రప్రదేశ్‌లో మద్యం దుకాణాల లైసెన్స్‌లకు సంబంధించి దరఖాస్తు గడువు శుక్రవారం రాత్రి 7గం.కు ముగిసింది. మద్యం దుకాణాల కోసం దాదాపు 90 వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.1800కోట్ల వరకు ఆదాయం సమకురింది. దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ రాత్రి 12 గంటల్లోపు దరావత్తు సొమ్ము చెల్లించేందుకు అబ్కారీశాఖ అవకాశం కల్పించింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాల్లో నోటిపై చేసిన 113 మద్యం దుకాణాలకు 5700కు పైగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల నుంచి వచ్చిన సమాచారాన్ని ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు క్రోడీకరిస్తున్నారు. విదేశాల నుంచి ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు దాఖలయినట్లు సమాచారం. మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు భారీ ఎత్తున సిండికేట్లు ఏర్పడ్డాయి. కొన్ని చోట్ల దరఖాస్తులు రాకుండా సిండికేట్ రింగ్ అయిందని సమాచారం ఈ స్థాయి మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు రావడం ఇదే తొలిసారి అని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. 14న లాటరీ ద్వారా దుకాణాలకు కేటాయించనుంది.

## మానసదేవి అలంకరణలో..

7వ పేజీ తరువాయి..

లలితా సహస్రనామ పారాయణం, సౌభాగ్యవ్రతం ఆలయ మండపంలో ప్రతిష్టించిన వాసవీ కనక దుర్గాదేవికి ఆలయ సంఘ మహిళా సభ్యులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం గావించారు. సుమారు 350 లమంది మహిలచే మహిళలచే సామూహికంగా సౌభాగ్య వ్రతాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు ఆర్.బి.బి.కుమార్ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నేడే దసరా..

7వ పేజీ తరువాయి..

పూల ధర రూ.300 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు మామిడి ఆకులు కూడా అమ్మకాలు జరిగాయి.

### కిక్కిరిసిన రైల్వే స్టేషన్లు.

దసరా సందర్బంగా స్వంతూర్లు వెళ్ళేందుకు ప్రయాణికులతో రైల్వే స్టేషన్‌లు కిక్కిరిసాయి. ప్రతీ రైలుబోగీలో అడుగుపెడదామంటే ఖాళీ లేకుండా పోయింది. రిజర్వేషన్లు జనరల్ బోగీలు అనే తేడా లేకుండా ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తూన్నారు. వీరిని నిర్భందించడం రైల్వే అధికారులు వలన కావడం లేదు, ఎక్కడా ఎవరికీ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రైల్వే అధికారలు చర్యలు తీసుకున్నారు.

## టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

టొమోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫిస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ని పరిచయం చేసింది. ఈసందర్బంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టయోటా జెన్యూన్ యాకెసరీస్ ప్యాకేజీలు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇందన సామర్ద్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్ధానాన్ని సంపాదించుకుందన్నారు. టొయోట కిర్లోస్కర్ మోటర్ 2022లో విడుదల చేసినప్పటినుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్దిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్స హించాయ న్నారు. ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్నఅర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫిస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగ తీకరించిన ప్రీమియం డైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## భారీ అన్నసంతర్పణ



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జివిఎంసి పరిధిలో గల 51వ వార్డు పార్టీ కార్యాలయం ఎదురుగా శ్రీవరాహా లక్ష్మీనరసింహస్వామి ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ముఖ్య అతిధులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా అన్నసంతర్పణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.శ్యామ్, కెవిరాజు, అప్పలరాజు, మోహన్,నాని, ఆటోస్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం అవగాహన కార్యక్రమం : డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు



మధురవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు శరీరానికి జబ్బులు వచ్చినట్లే మనసుకు కొన్ని జబ్బులు వస్తాయి. వీటిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం ముఖ్యం సమాజంలో మానసిక వ్యాధుల పట్ల సరియైన అవగాహన పెంచడానికి దాని ప్రాముఖ్యతను వివరించడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో ప్రపంచ మానసిక సమస్యల వారోత్సవాలు జరుపుతారు చెప్పుకోలేని మనోవేదంతో ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది కృంగిపోతున్నారు. జీవితంలో పరిష్కరం కానీ ఎన్ని సమస్యలున్న మానసికంగా దృడంగా ఉంటే వాటిని అధిగమించవచ్చును ఈ ఏడాది నినాదం ఏమనగా ఈ మానసిక సమస్యలకు వయోభేదం గాని లింగ బేధం గాని లేదు యువతో కూడా ఎక్కువగా వస్తున్నట్లు అంచనా మానసిక వ్యాధుల లక్షణాలు ఏమనగా జ్ఞాపకశక్తిలో మార్పులు ప్రవర్తనలో మార్పులు ఆకలి ఎక్కువగా గానీ తక్కువగానే ఉండడం నీరసం నిస్సత్తుగా దేని మీద ఆసక్తిలేకపోవడం, భ్రాంతులకు గురి అవ్వడం వలన కనిపించని వాటిని కనిపిస్తున్నాయని వినిపించని వాటిని కనిపిస్తున్నాయిని అని అనడం ఒంటరిగా ఉండడం తనలో తనే మాట్లాడుకోవడం నవ్వడం ఏడవడం అప్పుడప్పుడు ఎక్కువగా మాట్లాడటం లేదా మౌనంగా ఉండడం ఆకారణంగా కోప్పడడం, తగాదాలు పెట్టుకోవడం, నేటికి గ్రామాలలో మానసిక సమస్యలపై అనేక లనుమానాలు, అపోహాలుమూఢనమ్మకాలు ఉన్నాయి. మానసిక సమస్యలను త్వరగా గుర్తించలేకపోవడం మానిసిక సమస్యలతో బాదపడుతున్న అని నలుగురికి తెలిస్తే చిన్న చూపు చూస్తారని అపోహా ఊహించినంత మార్కులు గాని ర్యాంక్ రాలేదని పిల్లలు ఆత్మహత్య ప్రయత్నాలు నిరాశ నిసృహాలకు గురిఅవ్వడం మరికొందరు ఉన్మాదులుగా మారడం సామాజిక మాళధ్యామాలకు పూర్తిగా అలవాటు పడడం ప్రస్తుత సమాజంలో ఉరుకులు పరుగుల జీవితములో గడిపి ప్రశాంతత లేకపోవడం నివారణ ఏమనగా మానసిక ప్రశాంతతకు యోగా చేయడం కుటుంబము మిత్రులతో బంధువులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం ఒత్తిడి నిరాశ నిస్పృహలకు దూరంగా ఉండడం, ఇష్టమైన హాబీలు జిమ్ సంగీతం వినడం వంటి వి చేయాలి.ఈ మానిసిక సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి మానసిక వైదు ్యల్ని సంప్రదించాలి ప్రశాంత జీవితం గడుపుతూ నిరాశ నిష్పృహాలను దూరంగా ఉండాలి యోగ వ్యాయామము చేయాలి. అవసరమైతే కొన్ని రకాల రక్తపరీక్షలు చేయాలి అవసరమైతే కొన్ని రకాల రక్తపరీక్షలు చేయాలి మానసిక వైదు ్యని వద్ద కౌన్సిలింగ్ తీసుకోవాలి మందులు కరెంటు చికిత్స మానసిక వైద్యున్ని పర్యవేక్షణలో జరుగుతుంది. దీని కోసం ప్రభుత్వము వైద్యులు స్వచ్ఛంద సంస్థలు సమిష్టి కృషితో నివారించవచ్చును పై విధంగా మానిసిక సమస్యలపై దిఎంపిఎంపి అసోషియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు పూర్తి అవగాహనను ఏర్పరిచినారు.

## టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫిస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

టొమోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫిస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ని పరిచయం చేసింది. ఈసందర్బంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టయోటా జెన్యూన్ యాకెసరీస్ ప్యాకేజీలు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇందన సామర్ద్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్ధానాన్ని సంపాదించుకుందన్నారు.టొయోట కిర్లోస్కర్ మోటర్ 2022లో విడుదల చేసినప్పటినుంచి అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్దిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్స హించాయ న్నారు. ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్నఅర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫిస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగ తీకరించిన ప్రీమియం డైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ ఆద్వర్యంలో సంఘసేవకులకు సత్కారం




మధురవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ కె రంగారావు అధ్యక్షతన ఆదివారం క్యాబినెట్ కౌన్సిల్ సమావేవం జరిగింది. ఎంవిపి కోలనీ ఐఐఎం కళాశాలలో జరిగిన సమావేశంలో వర్కర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన కీలకపాత్ర పోషిస్తున్న సంగసేవకులు వాకర్ సెంటర్ నేషనల్ పిఆర్ఓ కమల్ పెట్ సేవలనుకునే ఆడుతూ సమస్త ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వాకర్స్ క్లబ్ ప్రతినిదులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా పీఎం పాలెం వానిత వాకర్ అధ్యక్షురాలు జ్యోత మలసిల్వర్ డోనర్ గాను పి చిన్నారి, ఏ సుజాత, బి.పద్మాజ, మహాత్మా గాంధీ ఫెలోషిప్ ఎంజిఎఫ్‌లను ఇచ్చి గవర్నర్ కె రంగారావు కమల్‌బైద్ సత్కరించడం జరిగింది. ఆర్.సత్యానందం నందూరి రామకృష్ణ ఉప్పలపాటి సుభాష్, ద్వారకానాథ్ నరసింహారావు అప్పారావు వెంకట్రావు నాగర్జున శ్రీనివాస్ రాజు తదివతరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త



దసరా మహోత్సవాల సందర్భంగా పెదవాల్తేరులో గల కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన సాంస్కృతిక క్యాక్రమంలో సిరి డ్యాన్స్ అకాడమి బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కె.గాయత్రి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Smt Gantla Mahalakshmi mother of Service No 15718646M, Rank - Nk, Name - Gantla Rama Rao of 3 Corps Op Sig Regt resident of Vill - Vepagunta , PO- Vepagunta, Teh-Pendurthi, Distt-Visakhapatnam (Andhra pradesh) declare that in my son's service records my name mentioned as Gantla Mahalaxmi and DOB is 12 Jan 1963 which is wrong and my correct name is Gantla Mahalakshmi and DOB is 12 Jan 1960 vide Affidavit dt 09 Oct 2024 at Visakhapatnam.
(Ro.No.27123)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ | యండపల్లివలస బ్రాంచ్ (0890) ఫోన్: 89362 49629

సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం

| వాహనము వివరములు | రిజర్వు ధర |
|---|---|
| AUTO RIKSHAW MAXIMA DISEL, VEHICLE NO: AP31TK 1171, ENG. NO. BBYWHG39915 CHASSIS NO. MD2A95AYOHWG52893 | రూ. 15,000/- |
| | ధరావత్తు: రూ. 1,500/- |

ఋణగ్రహీత: బస్కిబారికి బాబూరావు, అరుకు-531151, బకాయి: రూ. 1,95,012.45 (తేది: 14.09.2024 నాటికి)

• వాహనం తనిఖీ కొరకు బ్రాంచ్‌ను తేది 10-10-2024 నుండి 29.10.2024 లోపుగా బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. • వేలము తేదీ మరియు సమయము: 30.10.2024 ఉ॥ 11:30 గం॥ల నుండి 12:30 ని॥ల వరకు (టెండర్లు తేది 29.10.2024, సా॥ 4:00 గం॥ల వరకు స్వీకరించబడును). • వేలం వేయు ప్రదేశము: కెనరా బ్యాంక్, యండపల్లివలస బ్రాంచ్ • ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, యండపల్లివలస బ్రాంచ్" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, యండపల్లివలస బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0000890" ద్వారా జమచేయవచ్చును. • "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" పద్ధతిలో విక్రయించబడును. • బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. • వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు.

తేది: 10-10-2024 సం/- అధీకృత అధికారి

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ లంకపల్లి గోపీనాథ్, తండ్రి : శ్రీ ఎల్. సత్యారావు మరియు హామీదారు: శ్రీమతి లంకపల్లి లలిత కుమారి, భర్త: శ్రీ లంకపల్లి గోపినాథ్, ఇరువురి నివాసం : ప్లాట్ నెం.37, డి.నెం.51-2-54-3/9, ఎఎస్ఆర్ నగర్, చంద్ర నగర్, వుడా ఎల్ఐజి అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, విశాఖపట్నం - 530016 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.7,55,959/- (అక్షరాల ఏడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.17,672.43/- + తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.25-06-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.18.07.2024న "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (ఇంగ్లీష్) మరియు "వార్త (తెలుగు)" దిన పత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము తేది.07-10-2024న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.


ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.7,55,959/- (అక్షరాల ఏడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.17,672.43/- + తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు మొ॥నవి, బ్యాంక్ ఆఫ్ బరోడా వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్ - 530016, జివిఎంసి, సీతమ్మధార, డాక్టర్స్ కాలనీ, వుడా అపార్ట్‌మెంట్స్, ఎస్.నెం.6/పి, బ్లాక్-సి లోని డోర్ నెం.50-1-54/3/36తో గల ఫ్లాట్ నెం.ఎల్ఐజి-14 ఇంటి ఆస్తి లంకపల్లి గోపినాథ్ గారి పేరున కలదు హద్దులు: తూర్పు: ఓపెన్ ఏరియా, దక్షిణం : ఓపెన్ ఏరియా, పడమర : ఫ్లాట్ నెం.ఎల్ఐజి-15 యొక్క భాగం, ఉత్తరం: ఎఫ్.నెం.ఎల్ఐజి-13 & ఫ్లాట్ నెం.15 ముగింపు భాగం యొక్క దారి.

తేది: 07-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



# విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

## టీసీఎస్ క్యాంపస్ తెచ్చిన లోకేష్‌కు గంటా అభినందనలు

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నానికి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఐటీ మంత్రి నారా లోకేష్‌కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లిలో లోకేష్‌ను గంటా శ్రీనివాసరావు కలిసి భీమిలి అభివృద్ధి గురించి చర్చించారు. టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 10వేల ఉద్యోగాలు రావడానికి లోకేష్ చూపించిన చొరవను ఇక్కడి ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని గంటా పేర్కొన్నారు. ఐటీతో పాటు టూరిజం ఫార్మా, విద్యా రంగాల అభివృద్ధికి ఉద్దేశించిన ప్రతిపాదనల గురించి ప్రస్తావించారు. సువిశాలమైన బీచ్ రోడ్డును వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మంది స్థానికులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజన్‌లా ఉపకరిస్తుందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లై ఓవర్లు వంటి మిగతా 6లో



# నేడే దసరా..

### కిక్కిరిసిన రైల్వే స్టేషన్లు... దసరా ఉత్సవాలకు సిద్ధమైన ప్రజలు పూలు, పండ్లు దుకాణాలవద్ద రద్దీ సందడిగా మారిన మార్కెట్లు పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోత్తున్న జనం



విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

తెలుగువారి ప్రధాన పండుగల్లో ఒకటైన విజయదశమిని శనివారం జరుపుకోనున్నారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధ్యాన్యతనిచ్చే పండుగ తొమ్మిది రోజులపాటు అమ్మవారిని రోజుకొక అలంకరణలో పూజించిన తర్వాత విజయదశమినాడు దసరా పండుగను జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో యుద్ధంచేసి అతడిని వధించిన సందర్భంగా ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకునేదే విజయదశమి.

**మార్కెట్లో సందడి..**

విజయదశమిని పురస్కరించుకొని కొనుగోలుదారులతో మార్కెట్లో సందడిగా మారాయి. పండుగ వేళపండ్లు పూలు, తమలపాకులు, పలు రకాల స్వీట్లుకు డిమాండ్ పెరిగింది. ఆయా పట్టణాల్లో బంతి, చామంతి, గులాబీ పూల విక్రయాలు జోరందుకున్నాయి. కిలో మిగతా 6లో

# విశాఖ పోర్టును సందర్శించిన ఆస్ట్రేలియన్ బృందం

### పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్‌కుమార్ దూబే, బృందానికి ఘన స్వాగతం



6లో

# దుర్గాదేవి నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్





ఎలమంచిలి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని పిఎన్ఆర్ పేట, బయ్యవరం, గ్రామంలో దుర్గాదేవి మహోత్సవ సందర్భంగా నూకాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా దుర్గాదేవి నూకాలమ్మ అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉయ్యాల స్తంభాలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# ఏపీలో మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు

- ముగిసిన దరఖాస్తుల గడువు
- రాష్ట్రంలో 90 వేల దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం
- ఈ స్థాయి మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు రావడం ఇదే తొలిసారి
- 14న లాటరీ ద్వారా దుకాణాలకు కేటాయించనుంది
- 16 నుండి రాష్ట్రంలో నూతన మద్యం విధానం

6లో

# మానసదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

### వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రులు



విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

కన్యకారమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం మానసదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆలయంలోని మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, వివిధ రకాల సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పండ్లు రసాలతో కలిపి 108 ద్రవ్యాలు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూలతో, 108స్వర్ణపుష్పాలతో అమ్మవారిని అలంకరించారని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు అరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. సామూహిక మిగతా 6లో

# గోతులో ఇరుక్కొని పోలీసులకు చిక్కిన గంజాయి రవాణా చేస్తున్న కారు




- కారులో రూ.27 లక్షల విలువగల 538 కేజీల గంజాయి
- స్మగ్లర్లు పరారీ
- వెంబడించిన మరో కారు
- కారుపై దర్యాప్తు జరపనున్న పోలీసులు

9లో

# శ్రీమహాలక్ష్మి అలంకారంలో శ్రీకనకమహాలక్ష్మి



నగరంలోని బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఉదయం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీఅమ్మవారికి శాఖాంబరి పూజ నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మిగతా 11లో

# నేటి నుంచి పాపికొండల విహారయాత్ర పునఃప్రారంభం



10లో




# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



చింతూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త

చింతూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చట్టి గ్రామంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిడిపిఓ విజయ గౌరీ మాట్లాడుతూ ప్రతీ ఏటా అక్టోబర్ 11ను అంతర్జాతీయ బాలికల దినోత్సవంగా జరుపుకుంటారని, ప్రపంచవ్యాప్తంగా ఆడబిడ్డలపై ఉండే వివక్షతను, హింసను, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలియచేసారు. బాలురు, బాలికలు సమానం అని చదువు, ఉద్యోగం, స్వతంత్రం, అవకాశలలో వివక్ష చూపరాదనీ, ఆడపిల్లకు చిన్నప్పిటి నుంచే మంచి చెడు మీద అవగాహన కల్పించి వారిని సంరక్షించుకోవాలని తెలియచేసారు. బాల్య వివాహాలు జరగకుండా ఆపాలని, ఆడపిల్లలని బ్రతకనిద్దాం – ఆడపిల్లలని చదవనిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పి. విజయ గౌరీ తో పాటు పర్యవేక్షక సిబ్బంది సంఘమిత్ర, ప్రియాంక, సత్యవతి, పార్వతి, బీపీసీ రాజు ఐ డి సి రవి, డి ఈ ఓ లు లిల్లి, ఈశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు, కిషోరి బాలికలు పాల్గున్నారు.

# దుర్గాదేవి నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





ఎలమంచిలి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

మండలం లోని పిఎన్ఆర్ పేట ,బయ్యవరం గ్రామంలో దుర్గాదేవి మహోత్సవ సందర్భంగా నూకాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి, నూకాలమ్మ అమ్మవారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ఉయ్యాల స్తంభాలు ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

# అనకాపల్లి నూకాలమ్మకు తోమాల సేవ



అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా అమ్మవారికి శుక్రవారం సహస్ర కమల అర్చన, తోమాల సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉచిత భోజనం విరాళ దాతలు పనతాల కామేశ్వరరావు భాగ్యం, సాయి మోగేష్ భవాని దంపతులు సహకారంతో భక్తులకు అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో అర్చన

అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం భాగంగా శుక్రవారం అమ్మవారు నవదుర్గలు దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో అర్చన నిర్వహించారు. కూచిపూడి ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఉదయం బేడసేవ, శ్రీ చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ చిత్ర కళాకారుడు చేతిలో మహిషాసుర మర్దిని చిత్రం




మాకవరపాలెం అక్టోబర్, 11, ప్రభాతవార్త

విజయదశమి పండుగ నవరాత్రుల సందర్భంగా మహిషాసుర మర్దిని అవతారాన్ని తోటకూర గింజలతో రూపొందించిన సూక్ష్మ చిత్రకళాకారుడు బి.రవి కుమార్. ఈ మేరకు శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి చివరి అవతారమైన మహిషాసుర మర్దిని చిత్రాన్ని2345 తోటకూర గింజలను ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని రూపొందించాడు. ఈ సందర్భంగా రవికుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ 26 గంటలు శ్రమించి 2345 తోటకూర గింజలను ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మహిషాసుర మద్దినిగా దసరా రోజున అమ్మవారి భక్తులకు సర్వ అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలు కలుగజేయాలని ఆశిస్తూ అమ్మవారి చిత్రపటాన్ని రూపొందించినట్లు రవికుమార్ తెలిపారు. సూక్ష్మ కళాకారులుగా రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ నాయకులు స్వాతంత్ర సమరయోధులు, సమాజ హితానికి తన జీవితాన్ని అర్పించిన మహనీయుల చిత్రాలను తన సూక్ష్మ చిత్రకళ నైపుణ్యముతో రూపొందించారు. సూక్ష్మ కళాని పుణ్యముతో సేవలు అందించిన రవి కుమారును పలువురు ప్రశంసిస్తున్నారు.

# 16న సిపిఐ మండల సమితి సమావేశం

## సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు

కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త



ఈనెల 16న మండలంలోని రావణాపల్లిలో సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతంలో భాగంగా గ్రామస్థాయి నుండి ప్రజాసమస్యల పై పోరాటం చేయటానికి సిద్ధపడాలని, ఈ సమస్యలపై ఈనెల 16న రావణాపల్లి గ్రామంలో సమావేశ తీర్మానం జరుగుతుందని మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ విచ్చేయనున్నారని, కావున మండల సమితి సిపిఐ నేతలు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని ఇరువాడ దేవుడు కోరారు.

# పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 11, ప్రభాతవార్త

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహదపడుతుందని అరుకు పంచాయతీ సర్పంచి శారద అన్నారు. అరుకు పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి వల్లిబాయ్ ఆధ్వర్యాన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంత పరివాహక ప్రాంతంతోపాటు, కార్యాలయ ఆవరణలో పచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు.

# టీటీడీ ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన

## కొయ్యూరు, సింగవరం ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త



మండలంలో దేవి శరన్నవరాత్రి మహూత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం కొయ్యూరు కొండపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, సింగవరం గ్రామంలో గల దుర్గమ్మ ఆలయం వద్ద ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కొయ్యూరు కనకదుర్గ ఆలయంలో లక్ష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్, కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చిన్న, టీటీడీ ధర్మ ప్రచారకర్త పద్మరాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వరహగిరి కృష్ణశర్మ లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సింగవరం ఆలయంలో అర్చకులు శ్రీరామచంద్రమూర్తి శర్మ, సత్యానంద శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. దుర్గమ్మ ఆలయ ధర్మకర్త జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, భవాని భక్తులు అనిశెట్టి చిరంజీవి, మేడిపోయిన చిన్న, నాగేశ్వరరావు, సర్పంచ్ మాకాడ బాలరాజు తదితరులు చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

# కొయ్యూరు కనకదుర్గ ఆలయంలో భారీ అన్నసంతర్పణ



కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త

దేవీ నవరాత్రుల సందర్భంగా కొయ్యూరులో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద తొమ్మిదో రోజు మహిసశుర మర్థిని రూపంలో అలంకరింపబడిన కనకదుర్గ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే ఆలయంవద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ఆద్యంతాన్ని ఆలయ ధర్మకర్త, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చిన్న, సర్పంచ్ మాకాడ బాలరాజు, మేడి బోయిన సత్తిబాబు, జె. శ్రీను, అనిశెట్టి నాగేశ్వరావు, ఉబ్బలరాజేష్, మొట్టడం వీరయ్యదొర, గాలి దేవుడు, కిరణ్ తదితర గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న చంద్రబాబు

అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



రాష్ట్రంలో నాలుగు నెలల పాలనలో జగన్ రెడ్డి పాలనలో అతలాకుతలం చేసి పోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ గాడిలో పెడుతున్నారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. రాష్ట్రాన్ని గతంలో విడిచిపెట్టి పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి రప్పించడానికి చంద్రబాబు లోకేష్ శక్తి యుక్తులన్నీ వాడి వారిని తిరిగి రప్పించి సమీక్ష సమావేశాలు పెట్టి వారికి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. 26 జిల్లాల్లో ఐదు సంవత్సరాలు కాలంలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించే విధంగా చంద్రబాబు చర్యల మూలంగా పారిశ్రామిక వేత్తలు నమ్మకంతో సుమారు 16 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి సుముఖం చూపించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కేంద్రంలో ఉండడంవల్ల వారి సహకారంతో రాష్ట్రానికి నిధులు, పరిశ్రమలు రావడానికి సహకారం అందిస్తున్నారని అన్నారు. మరోపక్క జగన్ రెడ్డి వారి పేటీఎం బ్యాచ్ నీలి మీడియా కూలి మీడియా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే మీరు ఉద్యోగాలు ఇచ్చే మహిళలకు రక్షణ ఉండదని బెదిరిస్తున్నారని, ఇటువంటి నా కొడుకులను చట్టపరంగా గుర్తించి రాష్ట్ర ద్రోహులుగా కఠినమైన శిక్షలు బడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరావతిలో డిసెంబర్ నుండి 150 సంస్థలు ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మాణాలు చేపట్టడానికి ముందుకు వచ్చారని అలాగే ప్రభుత్వ భవనాలు, 90 శాతం నిర్మాణాలు పూర్తయిన వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు . పోలవరం మొదటి దశ పూర్తి చేయడానికి కేంద్రం12,500 కోట్లు మంజూరు చేశారని, ఇక అన్ని జిల్లాల్లో వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని, ఆయా ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు కార్మికులకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని నాగ జగదీష్ అన్నారు. కూటమి ప్రభుత్వం రాగల నాలుగేళ్లు ఎనిమిది నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ఒక మంచి స్థానంలో నిలబెడుతుందనడంలో అతిశయోక్తి లేదని నాగ జగదీష్ అన్నారు.

# అస్తవ్యస్తంగా మాకవరపాలెం బస్-స్టాప్

## వినియోగంలో లేని మరుగుదొడ్లు మహిళా ప్రయాణికులు అవస్థలు




అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే మాకవరపాలెం బస్ స్టాప్ అస్తవ్యస్తంగా మారడంతో ప్రయాణికులలకు గుది బంధ మారింది. మాకవరపాలెం బస్ స్టాప్ మండలం తో పాటు రావికమతం, రోలుగుంట, కోటవురట్ల మండలాలు చెందిన ప్రయాణికులలకు సైతం మాకవరపాలెం బస్టాండ్కు వస్తుంటారు. నర్సీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే ఆర్టీసీ నాన్ స్టాప్ బస్సులు మాకవరపాలెంలో ప్రయాణికులు ఎక్కుతూ ఉంటారు. మండలంలోని 60 గ్రామాలుతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రయాణికులు వచ్చి ఇక్కడ బస్టాండ్ నుంచి విశాఖపట్నం వెళ్తుంటారు. రద్దీగా ఉండే బస్టాండ్ లో మహిళా ప్రయాణికుల సైతం మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడవలసి వస్తుంది. బస్-స్టాండ్ లో మరుగుదొడ్లు నీరు వచ్చే మోటారు మరమ్మాత్తు కావడం తో ఏడాది కాలంగా మరుగుదొడ్లు నిరూపయోగంగా మారాయి.ఆర్టీసీ అధికారులకు ఇక్కడ పరిస్థితి ఎన్నిసార్లు వివరించిన స్పందించలేదంటూ ప్రయాణికులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. బస్ స్టాప్ ఆవరణను ప్రతి ఏడాది మరమ్మతులు చేపడుతున్న పనులు చేసిన మూడు నెలలకే గోతులు భయంగా మారడం ఆనవాయితీగా వస్తుంది. ప్రధాన కారణం ఆర్టీసీ అధికారులు కను సన్ననలో మలిగే కాంట్రాక్టు పనిచేయడం కారణం అంటున్నారు. గుత్తేదారి పనుల్లో అధికారుల చేతివాటం కారణంగానే పనులు నాణ్యత ఉండటం లేదని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరము బస్టాండ్ ఆవరణ నామ మాత్రపు గ్రావెల్ తో చదును చేసి అయ్యిందనిపిస్తున్నారు. ప్రధాన రహదారి ఆనుకొని ఆర్టీసీ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. బస్టాప్ ఆవరణలో ఉన్న మైదానం లోతట్టు కావడంతో కాస్త వర్షం పడితే చాలు బురద మారి భారీ గోతులు దర్శనమిస్తున్నాయి. ఆర్టీసీ ఆవరణలో వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో బురదగా మారి భారీ గోతులుగా దర్శనమిస్తున్నాయి. దీంతో ఆర్టీసీ బస్సు స్టాండ్ కి వచ్చే సమయానికి జంపింగ్ చేస్తూ ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఆర్టీసీ బస్టాండ్ సమస్యలు పరిష్కరించాలంటూ గతంలో మాకవరపాలెం మండల బిజెపి నాయకులు నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం తెలిసిందే. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే మాకవరపాలెం బస్ స్టాప్ దృష్టి సారించి ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మహిషాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు, అభిషేకాలు జరిగాయి. ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీ విద్యుత్ అలంకరణలు, లైటింగ్ తో ద్వారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాలకులు, లవంగాలు ప్రత్యేక అలంకరణతో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం కామాక్షమ్మ అమ్మవారి మూలవిరాట్కు 8 కేజీలు యాలకులు, రెండు కేజీలు లవంగాలతో ప్రత్యేక అలంకారం చేశారు. అమ్మవారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసారు. సుగంధాల పరిమళంతో ఆలయం అలరారింది. అమ్మవారు శ్రీ భద్రకాళి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శౌంత్యాణ సతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పందూరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శౌంత్యాణ మల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు బాలురకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి

## - బాలికా దినోత్సవ వేడుకల్లో గాంధీబాబు

వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త



ఆడపిల్లలు సమాజంలోని అన్ని రంగాల్లో బాలురకు సమానంగా రాణించాలని, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, స్థానిక ఎ.ఎస్.డి.ఎస్. స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వి.గాంధీబాబు బాలికలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఎ.ఎస్.డి.ఎస్. స్వచ్ఛంద కార్యాలయంలో అంతర్జాతీయ ఆడపిల్లల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ బాబు ఆడపిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడపిల్లలు ఎదుర్కొంటున్న లింగ వివక్షతను అధిగమించాలని, వారి హక్కులను పరిరక్షించటం కోసం 2011 డిశంబర్ 19.న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఆడపిల్లల దినోత్సవం కోసం తీర్మానం చేసిందన్నారు. అప్పటినుండి ప్రతి ఏటా అక్టోబర్ 11.న ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ దినోత్సవం ద్వారా ఆడపిల్లల హక్కులను ప్రపంచానికి చాటి చెప్పటం జరుగుతుందన్నారు. ఆడపిల్లలు తాము బాలలతో సమానమని గ్రహించి, తమ మనోభావాలను వ్యక్తం చేస్తుండాలని సూచించారు. ఆడపిల్లలు చెప్పే విషయాలను వినటం, వాటిని ఆచరించటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. మన్యంలోని బాలికల విద్య,ఆర్థిక అవసరాల కోసం చేయుత అనే ప్రోగ్రాం ద్వారా ఈ సంవత్సరం తమ సంస్థ ద్వారా రూ.8.50 లక్షల రూపాయలు, 36 మంది బాలికల కోసం ఖర్చు చేశామని తెలిపారు.

**గాంధీబాబు సహకారంతోనే నడుస్తున్న - వంజం సరోజిని......**

వంజం సరోజిని అనే గిరిజన వికలాంగ బాలిక తన మనోభావాన్ని భావోద్వేగంతో వ్యక్తం చేసింది. తాను 6.నెలల చిన్న పిల్లగా ఉన్నప్పుడు ప్రమాదవశాత్తు రెండు కాళ్ళు కలిపోయి మంచానికే పరిమిత మయ్యానంది. తన దీనగాధ తెలుసుకొని ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ వ్యవస్థాపకులు గాంధీ బాబు, తన కాళ్ళకు 21. సార్లు ఆపరేషన్ చేయించారని గుర్తు చేసింది. వారి సహకారంతో కర్రల సహాయంతో నడుస్తు, ఇప్పుడు డిగ్రీ చదువుతున్నానని తెలిపింది. తనకు ప్రభుత్వ ఉద్యోగం వస్తే, గాంధీబాబును స్ఫూర్తిగా తీసుకొని తనలాంటి వారికి తాను సైతం ఆర్థిక సహాయం చేస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో బాలికలు,వారి తల్లిదండ్రులు,ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది శ్రమదానం



కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని బంగారంపేట-1 గ్రామ సచివాలయ పరిధిలోని, అంతాడ పంచాయతీ, కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ సుర్ల చంద్రావు నేతృత్వంలో సచివాలయ సిబ్బంది శ్రమదానం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు స్థానికప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది శ్రమదానం ద్వారా తుప్పలను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి వేశారు. అంతాడ సర్పంచ్ సుర్ల చంద్రావు , పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-6 కురుజు ప్రసాద్ తో పాటుగా ఆ గ్రామ ప్రజలుతో రెండు గంటల పాటు నిర్వహించిన ఈ శ్రమదానంలో ప్రజలు స్వచ్ఛందంగా పాలుపంచుకోవడం జరిగినది.

# అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త



శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సిడిపిఓ విజయకుమారి, సూపర్వైజర్లు నేతృత్వంలో కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బాలిక దినోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల యొక్క హక్కులు, బాలికల సంరక్షణకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన చట్టాలు తదితరాలను వివరించారు. బాలికల పట్ల సభ్యతగా నడుచుకోవడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త వెంకటరమణమ్మ, మహిళా పోలీస్ అరుణ, సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బాలిక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను చెప్పే ప్రయత్నం చేసారు.

# బురద గడ్డ వద్ద ట్రాఫిక్ జామ్

## కోతకు గురైన రోడ్డును మరమ్మత్తు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం. ఇబ్బందిపడిన వాహనదారులు.

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 11, ప్రభాతవార్త



స్థానిక మండలంలోని అరకు సరిహద్దులో గల బురద గడ్డ వంతెన వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు కురవడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు సుమారు సగభాగం రోడ్డు కోతకు గురై ఉన్న మరమతు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తుండటంతో ఈ రోడ్డు నుండి ప్రయాణించే వాహనదారులు రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దసరా పండగ కావడంతో శుక్రవారం అరకు వారపు సంతలో వివిధ వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు గిరిజనులు తరలివచ్చారు. దీంతోపాటు టూరిస్టులు సైతం అరకు ప్రాంతంలో అధిక శాతం మంది వాహనాల్లో తరలివచ్చారు. అయితే బురద గడ్డ వంతెన వద్ద రోడ్డు కోతకు గురవడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎండపల్లి వలస నుంచి అరకు వరకు సుమారు రెండు కిలోమీటర్లు దూరం మేరకు వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో వాహనదారులు ప్రయాణికులు పది ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అరకులోయ ఎస్సై గోపాల్ రావు హుటాహుటిన బురద గడ్డ వద్ద చేరుకుని పోలీస్ సిబ్బందితో తిరుపక్కల నిలిచిపోయిన వాహనాలను తరలించి ట్రాఫిక్ జామ్ కు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో మళ్లీ యధావిధిగా వాహనాలు రాకపోకలు సాగించాయి.

## కో.ఆపరేటివ్ సొసైటి ద్వారా
# సబ్సిడీ ఎరువులను అందించాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త

వ్యవసాయ పనులు ప్రారంభమై ఎరువులు అందుబాటులో లేక రైతులు నాన ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం కో.ఆపరేటివ్ సొసైటి ద్వారా సబ్సిడి ఎరువులను అందించాలని, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి నాయకులు పిట్టా రామారావు డిమాండ్ చేశారు. రైతులు మిర్చి, మొక్కజొన్న, లంక పొగాకు తోటలు వేసేందుకు దుక్కులు దున్ని సిద్ధం చేశారన్నారు. యూరియా,డి.ఎ.పి ఎరువులు అందుబాటులో లేక ఎదురు చూస్తున్నారని రామారావు తెలిపారు. తక్షణమే ఎరువులను అందించి, రైతులకు సహాకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోటం.జయరాజు, స్దానిక రైతులు పాల్గొన్నారు.

# నవదుర్గాదేవిగా అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త




శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా శుక్రవారం అమ్మవారు నవదుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మండపంలో సామూహిక మహిళలచే విశేష తమల అర్చన నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధి కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదు
## అరకు ఎమ్మెల్యే - మాస్టర్ రేగం మత్స్యలింగం



అరకులోయ, అక్టోబర్, 11 ప్రభాతవార్త

గిరిజనులు అభివృద్ధి చెందడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మన్యం గిరిజన ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందలన్న ముఖ్య ఉద్దేశంతో గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మన్య ప్రాంతమైన పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ లను ఒక జిల్లాగా ప్రకటించారన్నారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని నర్సీపట్నం కు తరలించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. గతంలో ప్రజా సమస్యలు జిల్లా అధికారులకు విన్నవించాలంటే సుమారు 200 కిలోమీటర్లు దూరంలో ఉన్న విశాఖపట్నం కు ఇబ్బంది పడి వెళ్ళే వారని, దీనివలన ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టి కి పూర్తి స్థాయిలో చేరేవి కాదని అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం హయంలో దీనిని గుర్తించి గిరిజన ప్రాంతమైన పాడేరు, రంపచోడవరం ఐటిడిఎలను పాడేరు కేంద్రంగా జిల్లాగా ఏర్పాటు చేశారని చెప్పారు. దాని వల్ల ప్రజా పరిపాలనకు సులువైందని అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వ నాయకులు జిల్లా కేంద్రాన్ని నర్సీపట్నం కు తరలిస్తారన్నని, సామాజిక మాధ్యమంలో ప్రచారం జరుగుతుందన్నారు. అలా జరిగితే గిరిజన ప్రాంత ప్రజలకు మళ్ళీ కష్టాలు మొదలవుతాయని, అలాగే అభివృద్ధికి దూరమవుతారన్న అభిప్రాయం ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రయత్నాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే గిరిజన ప్రజానీకంతో కలిసి పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సమావేశం లో పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, అరకు అసెంబ్లీ వైసీపీ నాయకులు సాగేని నాగరాజు, కిల్లో జగన్ కుమార్, పెట్టెలి శుక్ర (పాస్టర్) తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ తొలగించిన
# మార్కెట్ కలప ఎక్కడ..?

ఎలమంచిలి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

పట్టణంలోని గల కూరగాయల మార్కెట్ ను సెప్టెంబర్ 2022లో తొలగించారు తొలగించిన కలపను అప్పటి కమిషనర్ కృష్ణవేణి వేలం వేస్తున్నట్లు ప్రకటించారు . మార్కెట్ కల్ప తొలగించి తేదీ గతంలో మున్సిపల్ కార్యాలయానికి దరఖాస్తు చేసాము మార్కెట్ స్థలం కలప వేలం వేగా సర్కారు పాట 5000గా బహిరంగ వేలం నిర్వహించగా ఆనాటి పాట ఎవరూ పాటదారులు పాల్గొనకపోవడంతో ఆ కలపను భద్రపరిచామని తెలిపారు ఇంతవరకు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి కావున వాటిపై పూర్తి వివరాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నామంటూ ఎలమంచిలి పట్టణానికి చెందిన ఆడారి రమణ బాబు ప్రస్తుత కమిషనర్ కు దరఖాస్తు చేశారు. రవణ బాబు వేలం ఎప్పుడు నిర్వహించారు కలప మూలంగా మున్సిపాలిటీకి ఎంత నిధులు జమ అయ్యే అన్నది తెలుపవలసిందిగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. మరి మునిసిపాలిటీ పరిధిలో కలప ఉన్నదా ఏమన్నది తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ప్రస్తుత కమిషనర్ ప్రసాద్ రాజుని వివరణ కోరగా 2022లో జరిగిందని దానిపై పూర్తి సమాచారం తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు...

## బోడపాటి "శివ దత్తు"ను అభినందించిన హోంమంత్రి అనిత..

నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన బోడపాటి శివ దత్తును రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ అభినందించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో శివ దత్తు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శివ దత్తు హోం మంత్రి అనితమ్మకు ధన్యవాదాలు చెప్పారు. అనంతరం పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు రాజకీయపరమైన అంశాలపై చర్చించారు. భవిష్యత్తులో కూటమి బలోపేతానికి ఏ విధంగా పని చేయాలి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేయాలి అనేదానిపై శివ దత్తు తో హోం మంత్రి మాట్లాడారు. గత 24 రోజులుగా పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు జనవాణి ద్వారా వచ్చాయని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి అనితను శివ దత్తు కోరారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు సారిపల్లి వాణి పాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు సిఐ కె. కుమార స్వామి శుక్రవారం తెలిపారు. ఈనెల మూడో తేదీన సారిపల్లి వారి పాలెం వద్ద రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన మామిడి నూకరాజు(55), తీవ్రంగా గాయపడి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న నిమిషం తెలిసినదే..! ఈ మేరకు చికిత్స పొందుతున్న నూకరాజు గురువారం రాత్రి మృతి చెందాడు. ఏఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెక్కతో దుర్గ అమ్మవారి రూపాలు.





నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చిన్న దొడ్డిగల్లు కు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి అమ్మవారి ఆకారం త్రిశూలం చెక్కతో తయారు చేశాడు. ఈ రూపాన్ని తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని దార్ల రవి "ప్రభాతవార్త"కు తెలిపారు.

## ఈ రహదారిని పట్టించుకోరా..
## ఆవేదన వ్యక్తం చేసిన యువకుడు స్వామి..

నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



ప్రమాదపు అంచుల్లో ఉన్న రహదారి మార్గాన్ని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని జిల్లా జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రాజయ్యపేటకు వెళ్లే రహదారి ప్రమాదపంచుల్లో ఉందని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన నేటి వరకు ఆ రహదారిని మరమ్మతులు చేయకపోవడం దారుణమని అన్నారు తక్షణమే అధికారులు స్పందించి ఆ రహదారిని మరమ్మతులు చేయాలని చేయకపోతే ఈ రహదారిలో ఇప్పటికే రెండు మూడు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్వామి అన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే స్పందించి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

## ఘనంగా ఆలయంలో
# కుంకుమ పూజలు..





నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాగిత అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు మహిషాసురమర్ధిని అవతారం భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు.

## ఉత్సాహభరితంగా ముగిసిన కొమరం భీమ్ వాలీబాల్ పోటీలు



వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త

కొమరం భీమ్ వాలీబాల్ పోటీలు శుక్రవారం ఉత్సాహభరితంగా ముగిశాయి. మండలంలోని జల్లివారిగూడెం గ్రామంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక నాలుగు మండలాల స్థాయిలో రెండు రోజులపాటు వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఎటపాక మండలం, కొత్తూరు నారాయణపురం జట్టు మొదటి బహుమతిని గెలుచుకుంది. రెండవ బహుమతి వి.ఆర్.పురం మండలం, కుంజవారిగూడెం జట్టు గెలుచుకోగా, మూడవ బహుమతిని చింతూరు మండలం, వేగితోట జట్టు గెలుచుకుంది. మొదటి బహుమతి విజేతలకు ఎంపిపి కారం లక్ష్మి చేతుల మీదుగా 20.వేల రూపాయల నగదు బహుమతి తోపాటు, జ్ఞాపికను అందజేశారు. రెండవ బహుమతి 15.వేల నగదు, జ్ఞాపికను యూటిఎఫ్ నాయకులు మచ్చా భీమయ్య చేతుల మీదుగా అందజేశారు. మూడవ బహుమతి 10.వేల నగదును సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సర్పంచ్ సవలం.మారయ్యల చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల క్రీడాకారులు, పురప్రముఖులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోతులో ఇరుక్కొని పోలీసులకు
# చిక్కిన గంజాయి రవాణా చేస్తున్న కారు

### కారులో 27 లక్షలు విలువగల 538 కేజీలు గంజాయి: స్మగ్లర్లు పరారీ: వెంబడించిన మరొక కారు: ఆ కారు పై దర్యాప్తు జరిపే బయటపడనున్న నిజాలు?



పాడేరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త

శుక్రవారం ఉదయం చింతలవీధి నుండి పెదబయలు వైపు పోవు రోడ్డు లో ఒక కారు రోడ్డు ప్రక్కన దిగబడి ఉందని పాడేరు పోలీసులకు స్థానికులు సమాచారం అందించడంతోఈ సమాచారం అందుకున్న పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబందు,ఎస్ఐ సూర్యనారాయణ సిబ్బందితో వెళ్లి కారును బయటకు తీసి తనిఖీ చేయగా కారులో అభ్యం అయింది.పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబందు స్థానిక విలేకరులకు అందించిన వివరాల ఈ విధంగా ఉన్నాయి.శుక్రవారం ఉదయం పాడేరు మండలం చింతల వీధి జంక్షన్ పెదబయలు వెళ్లే మార్గంలో ఒక ఇంటి సమీపంలో గోతులో మహేంద్ర కంపెనీకి చెందిన ఎక్స్ యు వి ఎపీ 28 డీ అర్ 5378 నెంబరు గల కారు ఇరుక్కుపోయి ఉందని దీంతో అక్కడ ఉన్న స్థానికుల సహాయంతో ట్రాక్టర్ తో కారును రోడ్డుపైకి తీసి తనిఖీ చేశామన్నారు.దీంతో ఈ కారులు 538 కేజీలు గల గంజాయి ముటలు లభ్యం అయ్యాయని 27 లక్షలు విలువగా గంజాయి స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్టు దీనదందు తెలిపారు.కారును సంఘటనా స్థలం లో విడిచిపెట్టి గంజాయి స్మగ్లర్లు వెళ్ళిపోయారు.ఈ గంజాయి అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి కారును,గంజాయినీ ట్రాక్టర్ సహాయం తో పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సి ఐ తెలిపారు. అయితే ఈ గంజాయి అక్రమ రవాణాలో ఎవరు ఉన్నారు,, ఎవరు సంఘటనా ప్రదేశం నుంచి పారయ్యారనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని సి ఐ దీనబందు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ సంఘటనా ప్రదేశంలో సి సి కెమెరాను పరిశీలించగా గంజాయి ఉన్న కారు చింతలవీధి జంక్షన్ వద్ద స్పీడుగా వచ్చి మలుపు తిప్పుతున్న క్రమంలో ఆ కారును ఇంకొక కారు వెంబడిస్తుండగా గంజాయి కారు వెనక్కు వెళ్లిన క్రమంలో గోతులో ఇరుక్కు పోయింది.దీంతో గంజాయి కారును రొడ్డుపైకి రావడానికి ఎంత ప్రయత్నించినా రాకపోవడంతో గంజాయి అక్రమ రవాణా బయటపడుతుందని గమనించిన స్మగ్లర్లు గంజాయి కారును విడిచిపెట్టి వెళ్లినట్టు సి సి కేమెరాలో స్పష్టం అవుతుంది.ఈ క్రమంలో అక్కడ ఉన్న ఒక ఇంటికి స్వల్పంగా ధ్వంసం అయినట్టు తెలుస్తోంది.గంజాయి ఉన్న కారును వెంబడించిన మరొక కారులో ఎవరున్నారనేది పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపితే ఈ అక్రమ గంజాయి రవాణా బయట పడే అవకాశాలు ఉంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అక్రమంగా గంజాయి రావాణా చేస్తున్న కారును వెంబడించిన కారులో ఎవరున్నారో వారి ఆచూకీ కనుగొంటే అసలు నిజాలు బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.సి సి కెమేరాలో రికార్డు అయిన దానిని పరిశీలిస్తే అసలు వెంబడించిన కారు ఎవరిదనేది తేలనుంది.ఆదిశగా పోలీసులు దర్యాప్తు చేస్తే అక్రమ రవాణా బట్టబయలు కానుంది.

## అనకాపల్లి జిల్లాలోనే మద్యం షాపులకు అప్లికేషన్లు ఎలమంచిలిలో అత్యధికం ఎక్సైజ్ సీఐ తేజో వెంకట్ కుమార్...

ఎలమంచిలి, అక్టోబర్, 11, ప్రభాతవార్త





:ప్రోహిబిషన్ ఎక్స్ఛేంజ్ స్టేషన్ ఎలమంచిలి పరిధికి సంబంధించిన మూడు మండలాలకు గాను ఎలమంచిలి మున్సిపాలిటీ పట్టణములో4 షాపులకు,ఎలమంచిలి రూరల్ ప్రాంతంలో 3 షాపులకు రాంబిల్లి 4 షాపులకు,అచ్చుతాపురం లో 9 షాపులకు, ప్రభుత్వం ప్రకటించిన 20 మద్యం షాపులకు శుక్రవారంతో గడువు ముగిసింది . 561 దరఖాస్తులు రావడం జరిగిందని ప్రోహిబిషన్ ఎక్స్ఛేంజ్ సీఐ తేజ వెంకట కుమార్ తెలిపారు. మద్యం షాపులన్నిటికీ 14వ తారీఖున డ్రా ద్వారా సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నూకాలమ్మ గుడి రోడ్డు దగ్గర గవరపాలెం అనకాపల్లి దగ్గర డ్రా ద్వారా మద్యం షాపులు కేటాయించబడినని తెలిపారు..

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి
## సిఐ "కుమారస్వామి"



నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

సర్కిల్ పరిధిలో ఉన్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార్ స్వామి కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండో అతి పెద్ద జాతి రహదారి నక్కపల్లి కావడం దానితోపాటు జాతీయ రహదారిని ఆనుకొని గ్రామాలు ఉండడం దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు పూర్తిస్థాయిలో ఆలోచించాలని సూచించారు. రహదారుల పైకి వచ్చేటప్పుడు ప్రధానమైన రహదారి కూడళ్ళు వద్ద రహదారులు దాటుతున్నప్పుడు ఇరువైపులు వస్తున్న వాహనాల వేగాన్ని గుర్తించి వాహనదారులైన కాలిబాటన నడిచేవారైనా ఆలోచించి దాటేటట్లు ప్రయత్నించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు ప్రతి ఒక్కరు వేగవంతమైన ప్రయాణాన్ని మానుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఇప్పటికే కొన్ని ప్రధానమైన జంక్షన్ లు వద్ద లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఒక నెలరోజులపాటు సర్కిల్ పరిధిలో అన్ని గ్రామాల్లో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై కరపత్రాలతో ప్రచారంతోపాటు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి పాఠశాలలోని తల్లిదండ్రులలో చైతన్య తీసుకొచ్చేటట్లు విద్యార్థులకు ప్రమాద పరిస్థితులను ఉపాధ్యాయుల ద్వారా తెలియజేసేటట్లు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారిపై దూర ప్రాంతాలకు ప్రయాణించే వాహనదారులకు రాత్రి సమయాల్లో టోల్ ప్లాజా వద్ద నిలుపుదల చేసి వారు నిద్ర మత్తు నుంచి బయటపడే విధంగా ఫేస్ వాష్ చేయడం జరుగుతుందని ఇందుకు వాహనదారులు సహకరించాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడవద్దని ఆ విధంగా ఎవరు పాల్పడిన క్షమించేది లేదని హెచ్చరించారు.

## రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయంలో సామూహిక దీపారాధన

వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వడ్డిగూడెం గ్రామంలోగల శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయంలో, శుక్రవారం దసరా నవరాత్రులను పురస్కరించుకొని, మహిళలు సామూహిక దీపారాధనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మల్లాది సత్యనారాయణ వేద మంత్రోత్సణాల నడుమ, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సాయి భక్త కళా బృందం సభ్యులు ముత్యాల రామారావు ఆధ్వర్యంలో, కళాకారులు ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయితో గ్రామాలకే నష్టం..
## సమాచారాన్ని తెలుపండి..ఎస్.ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి అక్టోబర్, 11, ప్రభాతవార్త

గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం కూడా నేరమని అన్నారు. గంజాయి వల్ల గ్రామానికి చెడ్డపేరు వస్తాదని, ఎటువంటి సమాచారం ఉన్నా తెలుపాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. యువత సారా, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. శుక్రవారం సాయంత్రం బోర్నగూడెం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గంజాయితో పట్టుబడితే జైలుకు వెళ్ళడం జరుగుతుందని వివరించారు. గంజాయి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. సమాచారాన్ని తెలిపే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. సారా, గంజాయి నియంత్రణకు ప్రజలు సహకారం అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్న బాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూంగార్డు చిన్నారావు, స్థానికులు పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ బాక్సింగ్ పోటీల్లో సెమీ ఫైనల్‌కు మౌనిక

నర్సీపట్నం అక్టోబర్, 11 ప్రభాతవార్త




శుక్రవారం హర్యానాలోని స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా స్టేడియం సెంటర్లో జరిగిన నేషనల్ యూత్ బాక్సింగ్ టోర్నమెంట్లో నర్సీపట్నంకు చెందిన బొంతు మౌనిక సత్తా చాటింది. ఏపీ తరపున మసూరా బీహార్ పై మూడు రౌండ్లు బాక్సింగ్ ఆడి విజయం సాధించి సెమీ ఫైనల్ కు చేరింది. శనివారం ఉత్తర ప్రదేశ్తో పోటీ పడనుంది. ఈ సందర్భంగా మౌనికను కోచ్లు ఆర్మీ కోచ్ సన్యాసిరావు, ఉష సీనియర్ కోచ్ శేఖర్, శాప్ కోచ్ అబ్బు, డైరెక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే గణేష్ సమావేశం



నర్సీపట్నం అక్టోబర్, 11 ప్రభాతవార్త

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీలోని వైసీపీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భవిష్యత్ నిర్వహించే పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. నిత్యం ప్రజల వద్దే ఉండి వారి ఇబ్బందులను పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల వేట కోసం విద్యుత్ వైర్లు అమర్చితే
# కఠిన చర్యలు డొంకరా ఎస్ఐ శివకుమార్

చింతూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త



అడవి జంతువుల వేట కోసం గానీ పంట పొలాల వద్దగాని విద్యుత్ వైర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని డొంకరా ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం డొంకరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవి జంతువుల వేట కోసం, పంట పొలాలను కాపాడటం కోసం అటవీ ప్రాంతాల్లో కరెంటు వైర్లతో ఉచ్చు ఏర్పాటు చేయకూడదని, అలా కరెంటు వైర్లతో అడవి జంతువుల కోసం అడవి ప్రాంతాల్లో ఉచ్చువేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి జెన్కో శ్రీనివాస్ గారు లైన్మెన్ నీలం రెడ్డి పాల్గొన్నారు.


## మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీలో
# అసంతృప్తి జ్వాలలు



మాకవరపాలెం అక్టోబర్, 11, ప్రభాతవార్త

: మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీలో అసమ్మతి జ్వాలలు బగ్గుమన్నాయి. ఈ మేరకు శుక్రవారం మండలంలోని రాచపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు నివాసంలో మండల స్థాయి టిడిపి నాయకులు సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆర్వై పాత్రుడు మాట్లాడుతూ మండలంలో సెప్టెంబర్ 14వ తేదీ నుంచి మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు జరపాలని కేడర్ ఆదేశించారు. అధికార పార్టీని ప్రతిపక్ష వారిని కలుపుకొని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి నాయకులకు ఆర్ వై పాత్రుడు తెలియజేశారు. దీంతో ఒక్కసారిగా మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు పార్టీ అధ్యక్షుడు ఆదేశాలకు అభ్యంతరం వ్యక్తపరిచారు. గత వైసిపి ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ నానా అవస్థలు పెట్టిందని ఈ విషయాన్ని గుర్తించకుండా వైసీపీ నాయకులతో కలిసి పనిచేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందంటూ పలు గ్రామాల నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. కార్యక్రమంలో నారాయణ రాజుపేట మాజీ సర్పంచ్ దుభాసి వెంకటగిరి మాట్లాడుతూ మండల నాయకత్వం పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తపరిచారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు నెలలకు కావస్తున్నా అధికారుల్లో ఎటువంటి మార్పు కనిపించలేదని దీనిపై మండల నాయకత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తపరిచారు. ఇటీవల మండలంలో నారాయణ రాజుపేట రామన్నపాలెం గ్రామాల్లో కేంద్ర కమిటీ బృందం పర్యటన సమయంలో ఆ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలపై ఆరా తీసినట్లు వెంకటగిరి తెలియ చేశారు. కేంద్ర కమిటీ రాకను మండల నాయకత్వానికి తెలియకపోవడం విడ్డూరమన్నారు. అధికారులు ఇస్తాను సారంగా వ్యవహరిస్తుంటే మండల నాయకత్వం నిమ్మకు నీరేసినట్టు వ్యవహరించడం వలన గ్రామ నాయకత్వానికి మీరిచ్చే సందేశం ఏమిటోతెలియటం లేదన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో ఎలా శిలా ఫలకాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థాయి నాయకులు అభ్యంతరం వ్యక్తపరిచారు. వైసిపి సర్పంచు పేరుతో శిలాఫల్కం ఏర్పాటు చేయాలని పార్టీ అధ్యక్షులు ఆదేశించడం సరి కాదని, దీనిపై పార్టీ అధ్యక్షులు నిర్ణయం మార్చుకోవాలంటూ హితవు పలికారు. టిడిపి పార్టీ సమావేశాలు గతంలో అందరికీ అనుకూలమైన ప్రదేశంలో పెట్టేవారని, ప్రస్తుతం సమావేశాలు పార్టీ అధ్యక్షులు నివాసంలో ఏర్పాటు చేయడం వలన కొన్ని గ్రామాల నాయకులు రావడానికి ఇబ్బంది పడుతున్నట్లు మెజార్టీ గ్రామాల నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సరిగా లేదని మండల సమావేశాలు తన నివాసంలోనే జరుపుతానన్నారు. రెండు మూడు గ్రామాల నుంచి సమావేశానికి హాజరు కానంత మాత్రాన నా నిర్ణయం మార్చుకునే ప్రసక్తే లేదన్నారు. దీంతో ఒక్కసారిగా మండల సమావేశంలో గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు వారిలో వారే అంతర్ మధనం పడుతూ గుసగుసలాడుకోవడం కనిపించింది.సభలో పార్టీ అధ్యక్షుడు పై గ్రామాల నుంచి నాయకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్న సమయంలో టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు వారిని వారిచే ప్రయత్నం చేసిన కార్యకర్తలు తగ్గకుండా తమ అభిప్రాయాలను వెల్లబుచ్చారు. ఏది ఏమైనా మండల నాయకత్వం పనితీరు పట్ల గ్రామస్థాయి నాయకులు అసంతృప్తి అసహనం వ్యక్తపరిచిన విషయం సభ స్పష్టంగా కనిపించింది. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బాల రెడ్డి వెంకటరమణ టిడిపి నాయకులు కేతిరెడ్డి చిరంజీవి తమనార అప్పలనాయుడు పోతల రాంబాబు మళ్ళా జయబాబు రుత్తల నందకిషోర్ తదితర నాయకులు పాల్గొనగా రాచపల్లి టిడిపి సీనియర్ నాయకులు రుత్తల జోగిపాత్రుడు గిడుతూరు నుంచి శీరంరెడ్డి చినబాబు జంగాలపల్లి నుంచి సింగంపల్లి వెంకటరమణ మాకవరపాలెం నుంచి శేషుకుమార్ లాలం రాము జి.గంగవరం నుంచి సీనియర్ నాయకులు సబ్బవరపు వెంకటరమణ తదితరులు సమావేశానికి గైర్హాజరవ్వడం పట్లసభలో గుసగుసలు కనిపించాయి.

# స్వామివారి ఆలయంలో మృగవేట
## గజ వాహనంపై తిరువీధి సేవ





నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

ఉపమాక లో శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి మృగవేట, గజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు .

ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమములు, ప్రసాద నివేదనలు విశేష హోమములు నిర్వహించిన తర్వాత సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్టింప చేసి ఆలయంలోనూ స్వామివారి మాడవీధులను గ్రామ తిరువీధి సేవతో బలిహరణలు పూర్తి చేశారు. సాయంత్రం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ సహస్రనామ అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు జరిగాయి.అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను మృగవేట కార్యక్రమంలో భాగంగా గజ వాహనంపై అధిష్టింపజేసి స్వామివారి పుష్కరిణి (బంధుర సరస్సు) వద్ద గల లంక వారి మండపం వద్దకు తీసుకుని వెళ్ళి మృగవేట ఉత్సవం అనంతరం గ్రామ తిరువీధి సేవ గోవింద నామస్మరణతో నిర్వహించారు. ఆలయంలో నిత్య కార్యక్రమాలు, ప్రసాద నివేదనలు, తీర్థ గోష్టి, భక్తులందరకూ ప్రసాదం అందజేశారు.

## నేటి నుండి పాపికొండల
# విహారయాత్ర పునఃప్రారంభం



వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పాపికొండల విహారయాత్ర నేటి పునఃప్రారంభ కానుంది. మండలంలోని పోచవరం రేపు నుండి శనివారం ఉదయం పర్యాటకులతో బోట్లు పాపికొండల విహారానికి బయలు దేరనున్నాయి. ఈ మేరకు పాపికొండలు పర్యటనకు సంబంధించి, నిర్వాహకులకు అధికారులు అనేక ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చారు. బోట్ల యాజమాన్యం పాపికొండల పర్యటనకు సంభందించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వి.ఆర్.పురం జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి ప్రభాతవార్త కు తెలిపారు.

# సంతలో దసరా కళ



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 11, ప్రభాతవార్త



మండలంలోని అరుకు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం సంతలో దసరా కల సంతరించుకుంది. దసరా కావడంతో సంత పరివాహక ప్రాంతం కిక్కిరిసిపోయింది. మేకలు, గొర్రెలు, కోళ్ల గిరాకీ ఏర్పడింది. వస్త్ర దుకాణాల్లో గిరిజనులు చేరుకుని కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు కొనుగోలు చేసి ఇళ్లకు పయనమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణను ఎస్సై పాపినాయుడు పర్యవేక్షణలో పోలీసులు చేపట్టారు.

## చాపరాయిలో సందర్శించిన జాయింట్ కలెక్టర్



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 11, ప్రభాతవార్త

పర్యటక కేంద్రం చాపరాయి జలవిహారిలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ శుక్రవారం సందర్శించారు. కుటుంబ సమేతంగా సందర్శించిన ఆయన జలవిహారిలో సరదా స్నానాలను ఆచరిస్తున్న పర్యటకులతో మమేకమయ్యారు. గిరిజన మహిళలు ప్రదర్శించిన థింసా నృత్యాన్ని ఆస్వాదించి ఆనందం వ్యక్తం చేశారు. జలవిహారి నిర్వాహకులతో సెల్ఫీలను తీసుకున్నారు. అలాగే చాపరాయిలో పనిచేస్తున్న కార్మికులతో ఫోటోలు తీసుకున్నారు.

## మృతుల కుటుంబాలకు జె.కె.సి.టి ద్వారా
# ఆర్థిక చేయూత అందజేత

వి.ఆర్.పురం, అక్టోబర్, 11, ప్రభాతవార్త




మండలంలోని బిసి కాలని గ్రామంలో ఇటివల అనారోగ్యంతో మరణించిన తుంగ రాంబాబు (48), పాము కాటుకు మరణించిన కోట్ల లక్ష్మణరావు (55) బాధిత కుటుంభ సభ్యులకు శుక్రవారం చింతూరు కు చెందిన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, స్ధానిక తెలుగుదేశం పార్టీ నాయకుల చేతుల మీదుగా కుటుంభానికి రూ. 5.వేల చొప్పున ఆర్థిక చేయుతను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు బాధిత కుటుంభ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కో.అప్షన్ సభ్యులు ఎం.డి రహీం, టిడిపి నాయకులు ముత్యాల.రామారావు, బొర్రా.నరసింహారావు,సిద్దు,శేఖర్, ఆదినారాయణ, సూరి ,రాజు ,శంకర్, బింగి విష్ణుమూర్తి,గడ్డం కృపారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులులో పూజలను అందుకొన్న అమ్మవారి అవతారాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 11, ప్రభాతవార్త

దేవీశరన్నరాత్రులు సందర్భంగా జడ్డంగి కనకదుర్గాదేవి ఆలయంలో భక్తులు నుండి ప్రతీ రోజూ వివిధ అవతరాల్లో పూజలను అందుకొన్న ప్రతిరూపాలను చూస్తున్న భక్తులు పూజలను చేస్తున్నారు. సహస్ర దీపాలంకరణ పూజలు కూడా జరిగాయి. ప్రతీ రోజూ ఆలయ నిర్వాహకులు కాళ్లకూరి వెంకట నాగలక్ష్మి పర్యవేక్షణ లో పండితులు జలసూత్రం సాంబశివరావు భక్తులతో కుంకుమ పూజలను చేయిస్తున్నారు.

**నేడు జడ్డంగిలో దుర్గాదేవి కి సారె కార్యక్రమం**

దేవీశరన్నవ రాత్రుల్లో భాగంగా శనివారం జడ్డంగి గ్రామంలో గల కనకదుర్గమ్మ వారికి సారె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతీ ఇంటి నుండి స్వీట్స్ ను అమ్మవారికి సమర్పించనున్నారు. కలసాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**శ్రీమహిషాసురమర్థిని అవతారంలో అమ్మవారికి పూజలు**

దేవీశరన్నవరాత్రులులో భాగంగా శుక్రవారం శ్రీమహిషాసురమర్థిని అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గాదేవి ఆలయాల్లో మహిషాసురమర్దిని అవతారంలో భక్తులు అమ్మవారికి పూజలను చేశారు. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, తంటికొండ, గింజర్తి, వట్టిగడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంతపురం, అమినాబాద్ కాలనీ, చికిలింత, కరుదేవపాలెం, చినరెల్లంగిపాడు, పెదగర్రంగి పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

## దాతల సాయంతో పూజా సామాగ్రి పంపిణీ

కొయ్యూరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త



పలువురు దాతల సహాయంతో, డివిడి ప్రసాద్ సమన్మయంతో మండలంలోని కొండ గోకిరి పంచాయతీ, కొత్తపాడి గ్రామ రామాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు ఆదివాసి అర్చకులకు పూజా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అరకు పార్లమెంట్ కన్వీనర్ బివి భారతి, ధార్మిక విద్యా సేవా కమిటీ అధ్యక్షులు ఎక్కాల కమలాంబిక విచ్చేయగా, వారి పర్యవేక్షణలో ఉదయం నగర సంకీర్తనతో కార్యక్రమం ప్రారంభమై సత్ సంఘానికి ముందు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన మైక్ సెట్ కొరకు 60 మంది అర్చకులు ఉన్నందున లాటరీ పద్ధతిలో బాల వినాయక ఆలయం (బాల నగరం )గంగవరం వారిని ఎంపిక చేసి, అతిధుల చేతులు మీదుగా మైక్ సెట్ అందించారు. అలాగే రామన్న పాలెం భజన బృందానికి భజన తాళాలు అందించారు ఈ కార్యక్రమంలో పల్లి లోవరాజు, దుచ్చరి కృష్ణం రాజు, వనముల మల్లేసు, బిజెపి మండల మహిళా కన్వీనర్ మచ్చల మంగ తల్లి, అప్పన్న బొజ్జి బాబు, వీరాస్వామి తదితర ఆధ్యాత్మిక గురువులు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబుకి
## శుభాకాంక్షలు తెలిపిన శుభాకాంక్షలు తెలిపిన ప్రగడ...

ఎలమంచిలి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (హౌసింగ్ కార్పోరేషన్ ) చైర్మన్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఆయన చాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు. ఈ కార్యక్రమానికి ప్రగడ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు...

# రోడ్డు పక్కనే భవన నిర్మాణ సామాగ్రి..
## చూసి చూడనట్టు వివరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..



ఎలమంచిలి, అక్టోబర్, 11, ప్రభాతవార్త

పట్టణములోని టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. నూతన గృహ నిర్మాణ యజమానులు నిర్మాణ సామాగ్రిని రోడ్డు పక్కనే వేస్తున్న టౌన్ ప్లానింగ్ సెక్రటరీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కనే గృహ నిర్మాణం జరుగుతోంది దీనికి సంబంధించిన సామాగ్రి(పిక్క, ఇటుకు, ఇసుక,) సిమెంట్ దిమ్మలు కూడా రోడ్డుకి పక్కనే వేయడంతో అటుగా వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వీధిలోకి వెళ్లాలన్న ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు నెలకున్నాయి టౌన్ ప్లానింగ్ అధికారులకు సమాచారం ఇచ్చిన భవన యజమాని పై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ వాపోతున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలంటూ పట్టణ ప్రజలు కోరుతున్నారు

## చేపపిల్లలు పెంపకంలో గిరిజన మత్స్య సహకార సంఘాలకు
# సలహాలు చెప్పే నాధులు దూరం...
### జిల్లాకు ఒకే ఏ. డి...ఒక మత్యశాఖ అభివృద్ధి ఆధికారి

రాజవొమ్మంగి అక్టోబర్, 11, ప్రభాతవార్త



తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే పనుల్లో చేపపిల్లలు పెంపకం ప్రధానంగా చెప్పవచ్చు. చేపలకు చాలా డిమాండ్ కూడా ఉంది. కాని మత్యశాఖలో అధికారులు కొరత వెంటాడుతోంది. గిరిజన మత్య సహకార సంఘాలకు సలహాలను చెప్పే నాధులు దూరంగా ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 22 మండలాలకు 18 సొసైటీలు ఉన్నాయి. ఇది కాకుండా రైతులు స్వచ్ఛందంగా చెరువులులో చేపపిల్లలు పెంచుకొంటామని జిల్లాలో 474 మంది గిరిజన రైతులు ధరకాస్తులు చేసుకొన్నట్లు మత్యశాఖ అభివృద్ధి అధికారి సీతారామరాజును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా తెలిపారు. ఈ దరకాస్తులను జిల్లాకలెక్టర్ వారికి పంపామన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గతంలో ఒక అధికారి ఉండి, రాజవొమ్మంగి, పందిరిమామిడి ప్రాంతాల్లో చేపపిల్లలు పెంపక కేంద్రాలను పర్యవేక్షణ విధులను నిర్వహించడం జరిగేది. ప్రమోషన్ పై ఆఅధికారి మచిలీపట్నం వెళ్లిపోవడం జరిగింది. రాజవొమ్మంగి, రంపచోదవరం, చింతూరు ప్రాంతాల్లో మండల స్ధాయి మత్యశాఖాధికారులు, అడ్డతీగలకు మత్యశాఖ అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. 11 మండలాల్లో రంపచోడవరం, పెదగెద్దాడ, ముసురిమిల్లి, గౌరీదేవిపేట, గంగవరం, రాజవొమ్మంగి, చికిలింత సచివాలయాల్లో మాత్రమే మత్యశాఖ సహాయకులు ఉన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో మత్యశాఖ భవనం నిరుపయోగంగా మారింది. రాజవొమ్మంగి మండలంలో అప్పలరాజుపేట, గింజర్తి, సింగంపల్లి, కొండలింగంపర్తి, ఉర్లాకులపాడు గ్రామాల్లో గిరిజనమత్య సహకార సంఘాలు ఉన్నాయి. 103 మంది గిరిజన రైతులు చేపపిల్లలు పెంపకానికి అర్జీలు చేసుకొన్నారు. వ్యవసాయ పనులు చేసుకొంటూ కొంత సమయాన్ని కేటాయిస్తే అదనపు ఆదాయాన్ని ఇచ్చే అత్యంత డిమాండ్ గల చేపలు పెంపకానికి ప్రోత్సహించడానికి అధికారులు అవసరం ఎంతైనా ఉంది.

## తిరుమల శ్రీవారు బ్రహ్మోత్సవాలలో
# నక్కపల్లి కోలాటం బృందం..

నక్కపల్లి, అక్టోబర్, 11, ప్రభాతవార్త



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4నుండి 14వరకు జరుగుచున్న సందర్బంగా నక్కపల్లికి చెందిన అన్నమయ్య కోలాటం కళాకారుల బృందం పాల్గొన్నారు. ఇప్పటికే ఈ బృందం పలు ఆధ్యాత్మిక,కార్యక్రమాల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు పొందారు. ఈ సందర్బంగా నక్కపల్లి పట్టణానికి చెందిన 25మంది మహిళలు పాల్గొని వివిధ రూపాల్లో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఈ సందర్బంగా కోలాట బృందం సభ్యులు మాట్లాడుతూ తిరుమల తిరు మాడ వీదులలో కోలాటం లో శ్రీవారు ప్రాంగణంలో పాల్గొనే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## అల్లూరి జిల్లాలో 40 మద్యం షాపులకు
# 1203 దరఖాస్తులు

పాడేరు, అక్టోబర్, 11, ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా లో ఉన్న 40 మద్యం షాపులకు ధఖాస్తులు చివరి రోజైన శుక్రవారం రాత్రి ఏడు గంటలకు జిల్లా వ్యాప్తంగా 1203 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న మూడు ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో అందిన దరఖాస్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు పట్టణంలో 4 షాపులకు 107 దరఖాస్తులు,హుకుంపేట ఒక షాపుకులో 45 దరఖాస్తులు,జి.మాదుగుల 2 షాపులకు 20 దరఖాస్తులు,పెదబయలు లో 2 షాపులకు 15 దరఖాస్తులు,ముంచ%శీ%గిపుట్టు ఒక షాపుకు 45 దరఖాస్తులు,అరకు లో 4 షాపులకు 98 దరఖాస్తులు,డంబ్రిగూడ 24 దరఖాస్తులు,అనంతగిరి ఒక షాపుకు 36 దరఖాస్తులు,చింతపల్లి మూడు షాపులకు 69 దరఖాస్తులు,జి కే వీధి 2 షాపులకు 26 దరఖాస్తులు,కొయ్యూరు ఒక షాపుకు 46 దరఖాస్తులు,రంపచోడవరం 3 షాపులకు 46 దరఖాస్తులు,దేవీపట్నం ఒక షాపుకు 22 దరఖాస్తులు,వై.రామవరం ఒక షాపుకు 12 దరఖాస్తులు,అడ్డతీగల 2 షాపులకు 35 ధఖాస్తులు,గంగవరం ఒక షాపుకు 23 దరఖాస్తులు,మారెడిమల్లి 47 దరఖాస్తులు, రాజవోమ్మంగి 2 షాపులకు 35 దరఖాస్తులు,చింతూరు 3 షాపులకు 127 దరఖాస్తులు,ఎటపాక 2 షాపులకు 135 దరఖాస్తులు,కూనవరం 62 దరఖాస్తులు,వై అర్ పురం 2 షాపులకు 88 దరఖాస్తులు వచ్చాయని జిల్లాలో మొత్తం 1203 దరఖాస్తులు అందాయన్నారు. 1203 దరఖాస్తుల తో ప్రభుత్వానికి 24 కోట్ల 6 లక్షల రూపాయలు దరఖాస్తుల రూపేణా ఆదాయం సమకూరినట్టైంది.

## సింహవాహనంపై త్రిశక్తి స్వరూపిణి

### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ శ్రీభరత్



మాధవధార, అక్టోబర్ 11, (ప్రభాతవార్త)

మాధవధార, సీతన్నగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. శుక్రవారం కావడం తో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ పెద్ద ఎత్తున్న ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని, దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం మహిషాసురమర్దని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని, శరన్నవరాత్రులలో తొమ్మిదో రోజు చాలా ప్రత్యేకమైనది. అమ్మవారు మహిషాసుర మర్దని దేవిగా దర్శనమిస్తారని, ఈరోజు అమ్మవారి అలంకారం మహిమాన్వితమైన మహిషాసుర మర్దని దేవి అవతారం. అమ్మవారు ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలంతో సింహవాహినిపై దుష్టశిక్షణ గావిస్తూ ఉంటుంది. తలచినంతనే సమస్త భయాలను పోగొట్టి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ప్రసాదించే మహిషాసురమర్దినీ దేవిని దర్శిస్తే సకల భయాలు తొలగిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సనపల కీర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## వైశాఖీస్పోర్ట్స్ పార్క్‌లో 'దసరా దాండియా' ఫెస్టివల్ ..ఆకట్టుకున్న మహిళల నృత్యం

మాధవధార, అక్టోబర్ 11, (ప్రభాతవార్త)



మురళీ నగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో 'దసరా వేడుకలు వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్, జనసేన డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, జోన్–5 కమీషనర్ బొడ్డేపల్లి రాము, ఉత్తర నియోజకవర్గం బీజేపీ నేతలు శ్యామల దీపిక, సునీల్ అగర్వాల్, పృథ్వి రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్క్ ఆవరణలో దసరా దాండియా ఫెస్టివల్, దాండియా, గర్బా నైట్‌తో నృత్యం కోలాహలంగా జరిగింది. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా దాండియా నృత్యం చేశారు. చిన్నారులు చేసిన నవ దుర్గ అవతారాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా వైశాఖి స్పోర్ట్స్ పార్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా దాండియా ఫెస్టివల్ సందడి సాగింది. ఫెస్టివల్‌లో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారు అన్నారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి కీర్తిస్తూ దాండియా నిర్వహించడం అభినందనీయమని ఎంపీ భరత్ కొనియాడారు. ఈ సందర్భంగా పార్క్ ఆవరణలో రుచికరమైన వంటకాల స్టాళ్లను ఏర్పాట్లు చేశారు. సుమారు 2000మంది వరకు పాల్గొని ఈ వేడుకలను ఆశ్వదించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రొయ్యల పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలని ధర్నా



ఆనందపురం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త)

మండలంలోని పందలపాక పంచాయితీ బాకురుపాలెంలో ఉన్న ఫాన్ మెరైన్ రొయ్యల పరిశ్రమ కాలుష్యం నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం ధర్నా చేశారు. కంపెనీ నుంచి విడుదల చేసే వ్యర్ధ నీటిని నేరుగా గెడ్డలోకి విడిచి పెట్టడం వలన భూగర్భ జలాలు కలుషితమై రోగాలు పాలవుతున్నామని చిన్నయపాలెం గ్రామస్తులు కంపెనీ గేటు ముందు ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. ముందుగా చిన్నయపాలెం నుంచి ర్యాలీగా నినాదాలు చేస్తూ కంపెనీ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు మాట్లాడుతూ కంపెనీ విడుదల చేసే వ్యర్థ నీరు వలన దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది అంటు రోగాలు ప్రబలుతున్నాయని చెప్పారు. కాలువలోని నీరు తాగడం వలన పశువులు అనారోగ్య పాలవుతున్నాయన్నారు. వ్యర్థ నీటిని శుద్ధం చేయడానికి కంపెనీలోనే ఫిల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బంది కలిగించే కాలుష్య నివారణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనచేపడతామన్నారు. సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ సీఫుడ్ కంపెనీలను సముద్ర తీరాలలో పెట్టాలని అటువంటిది గ్రామాల నడుమ పెట్టి పర్యావరణానికి హాని కలిగించే విధంగా చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా కాలుష్య నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి కృష్ణారావు కాలుష్య నివారణ చర్యలు చేపడతామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రవ్వసర్వేశ్వరరావు, చిన్నయపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీచ్‌లో మృతదేహాన్ని పోలీసులకు అప్పచెప్పిన జీవీఎంసీ లైఫ్ గార్డు

(విశాఖపట్నం - (ప్రభాతవార్త)



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని అప్పుఘర్ బీచ్‌లో గుర్తుతెలియని మృతదేహాన్ని జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ వెలికి తీసి పోలీసులకు అప్పచెప్పారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తెలిపారు. శుక్రవారం విశాఖ అప్పుఘర్ బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలియాడుతుండగా తెల్లవారుజామున 6 గంటలకు పవన్ కుమార్, బుజ్జి, నవీన్ అనే జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ గుర్తించి వెలికి తీసి పోలీసులకు అప్పచెప్పారని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ విశాఖ సుందర నగరంలో సముద్ర తీర అందాలను తిలకించేందుకు జీవీఎంసీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజల సందర్శనార్థమై కలిపిస్తోందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ లైఫ్ గార్డులను ఏర్పాటు చేసి నిత్యం నిఘా ఉంచినప్పటికీ కూడా ప్రజలు, విహార, తీర్థయాత్రికులు ఆటవిడుపుగా స్నానాలకు సముద్రంలోకి వెళ్లి తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారన్నారు.

## మహిషాసుర మార్ధినిగా అలంకరణ

ఆనందపురం, అక్టోబర్ 11, (ప్రభాతవార్త

సత్య కళ్యాణ్ గృహ సముదాయంలో ఎస్‌కె భక్తి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి పూజలు నిర్వహించారు. రమణ, సీతారత్నం దంపతులు సౌజన్యంతో మధ్యాహ్నం 500 భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం సోమరు 500 మందికి కోరాడ విజయబాబు అనూరాధ దంపతుల సౌజన్యంతో అల్పాహారం ఏర్పాట్లు చేశారు. శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ఘనంగా ప్రాంగణంలో మహా అన్నసమారాధన

### అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు బారులు తీరిన భక్త జనం -దుర్గమ్మ సేవలో మేయర్ గొలగాని దంపతులు

(విశాఖపట్నం - (ప్రభాతవార్త)



శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ విజయ దుర్గాదేవి తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య జలాభిషేకములు, విశేష అలంకరణ, అమ్మవారి అవతార హెూమము, సహస్ర కుంకుమార్చన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. మహెూత్సవాల సందర్భంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భారీ మహా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ దంపతులు గొలగాని హరివెంకట కుమారి, శ్రీనివాసరావు దంపతులు హాజరైయ్యారు. ముందుగా ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బరు, లక్ష్మి దంపతులు ఇతర ధర్మకర్త మండలి సభ్యులు మర్యాదలతో మేయర్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి దంపతులను శాలువతో సన్మానించారు. అనంతరం మేయర్ హరివెంకట కుమారి చేతుల మీదుగా భక్తులకు ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా అమ్మవారి శరన్నవరాత్రుల మహెూత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అందరిని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపిస్తున్న విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తల సేవలు గొప్పవన్నారు. లోక కల్యాణార్థం మహెూత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, పల్లకీసేవ, కలశ యాత్ర, సారె ఊరేగింపు, బతుకమ్మ సంబరాలు, అఖండ దీపారాధన తో పాటుగా భారీ ఎత్తున అన్న సమారాధన చేస్తున్న బంగారు కుటుంబీకులను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ఆమె కోరుకున్నారు. భారీ ఎత్తున జరిగిన అన్నసమారాధనకు సుమారు నాలుగు వేల మంది భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ, తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన అయిల్ ట్యాంకర్ -మెడికల్ విద్యార్థిని మృతి -మరొకరికి గాయాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ జూ సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో వైద్య విద్యార్థిని మృతి చెందగా ఆమె తల్లి తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం ఎండాడ నుండి హనుమంతవాక వైపు ఓ ప్రైవేటు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న నిషిత తన తల్లి కాంచనతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారు. జూ సమీపానికి చేరుకొనే సరికి వెనుక నుండి ఆయిల్ ట్యాంకర్ వారిని ఢీ కొట్టింది. దీంతో వైద్య విద్యార్థిని నిషిత తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. తల్లి కాంచనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన తల్లి కాంచనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు. తన కళ్ళముందే కూతురు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడానికి చూసి తల్లి హృదయం బోరున వినిపించింది. పండగపూటతో వైద్య విద్యార్థిని ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానికంగా విషాదం అలముకుంది.

## సోషల్ మీడియాలో వివాహితను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

(విశాఖ క్రైం -ప్రభాత వార్త):

సోషల్ మీడియాలో వివాహితను వేధిస్తున్న వ్యక్తిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నగరానికి చెందిన ఓ మహిళకు గుర్తు తెలియని ఇంస్టాగ్రామ్ అకౌంట్ నుంచి రిక్వెస్ట్ వచ్చింది. ఆమె ఆ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన తర్వాత అవతల నుంచి కవించే మాటలతో మెసేజ్లతో మంచిగా పరిచయం చేసుకొని తర్వాత ఫోన్ నెంబర్ అడిగి తెలుసుకున్నాడు. తర్వాత ఫోన్లో మాట్లాడి మంచి మాటలతో తనతో డ్రస్ రిమూవ్ చేసి వీడియో కాల్ మాట్లాడమని చెప్పి స్క్రీన్ షాట్ తీసుకొని, తర్వాత డబ్బులు కోసం ఆ ఫొటోస్ ని ఫ్యామిలీ మెంబర్స్ అందరికీ పంపిస్తానని బెదిరించడం ప్రారంభించాడు. ఆమె డబ్బులు ఇవ్వపోయేసరికి వాళ్ళ ఫ్యామిలీ మెంబర్స్ కి ఫేక్ వాట్సప్ అకౌంట్ నుంచి ఆ ఫోటోలను అసభ్యకరం మెసేజ్ తో అందరకి పంపించాడు. దానికి బాధితురాలు భయానికి గురై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్, సాంకేతిక సహాయంతో సదరు కేసులో దర్యాప్తులో బాగంగా విజయానగరంకి చెందిన రాళ్లబండి రాజేష్ (22)గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు శనివారం తెలిపారు. ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలోని టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే ఫొటోస్ ప్రైవేటుగా ఉంచుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హితవు పలికారు.

## స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

### విశాఖకు ఉక్కునగరం అనేపేరు స్టీల్‌ప్లాంట్ వలనే వచ్చింది : స్టీల్‌ప్లాంట్ తెలుగుప్రజల సెంటిమెంట్



విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ ని కేవలం రాజకీయం కోసం వాడుకుంటున్నారని, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యాటనలో బాగంగా స్టీల్‌ప్లాంట్‌కోసం చేసింది ఏమి లేదని ఆయన దుయ్యబట్టారు. శుక్రవారం బీచ్‌రోడ్డులో గల ఎమ్మెల్సీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ స్టీల్ ప్లాంట్ సమస్యను ప్రవేటీకరణకు సంబందించి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం శైలి ఏవిధంగా ఉందని ,ఏవిధంగా స్పందించారిని వీటిని గంధరగోళం చేస్తూన్నారని ఆయన ఆరోపించారు. విశాఖపట్నం ను ఉక్కునగరం అని పేరు వచ్చిందంటే కేవలం స్టీల్‌ప్లాంట్ వలనే అని ఆయన తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీరణ చేయడానికి వీలులేదని ఎన్నో నెలలుగా ఉద్యమాలు చేస్తూన్నా సంగతి గుర్తు చేసారు. తెలుగు ప్రజలు విశాఖస్టీల్ ప్లాంట్ ఒక సెంటిమెంట్ అని ఎన్నికల ముందు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూసుకుంటానని ఎన్నికల్లో మాట ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు సమాదానం చెప్పాకుండా ఉన్నారని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సమస్యలు పరిస్థితి ఏమిటని అడిగితే తనకు ఏమి అర్ధం కావటం లేదని అనడం విడ్డూరంగా ఉందని అనడం దానిగురించి ఆలోచనలు చేస్తూన్నామని చెప్పాడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గడిచిన మూడునెలలుగా ప్లాంట్ ఉద్యోగస్తులకు హౌస్‌రెంట్ ఎలవెన్స్‌లు ఆపేసారని, ఒక రాత్రిలో నే 4వేలు పైగా ఉద్యోగలను ఉదో ్యగం నుండి తీసేస్తున్నామని చెప్పారని ఆయన ఆరోపించారు. తెలుగు ప్రజలకు ఒక సెంటిమెంట్ ప్లాంట్ అని 32 మంది బలిదానంతో ఏర్పడిన ప్లాంట్ అని ఆయన గుర్తుచేసారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో అప్పటిలో ఇందిరాగాంధీ లాంటి వాళ్ళను మెడలు వంటి సాధించిన ప్లాంట్ అని తెలిపారు. సెయిల్‌లో విలీనం చెయ్యాలని కొంతమంది ఇప్పటికే డిమాండ చేస్తున్నారని శనివారం దసరా పండుగ ఉన్న ఇప్పటికీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదనిఆయన ఆవేదన వ్యక్తంచేసారు. కోవిడ్‌సమయంలో ఆక్సి జన్ అందించిన ప్లాంట్ అని గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ పోరాటం చేసిన వారికి అన్ని విదాలుగా సహకరించామని తెలిపారు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకోసం తమ పార్టీ నాయకులు అంతా కలసి నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. తమ తోపాటు సంఘాలను కూడ ఆహ్వానిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, దేవన్‌రెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) డిఎన్ఏ టెస్ట్‌కి సిద్ధం కావాలి

### శారదా పీఠం పై తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణలు

విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలందరికీ తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఠం ఉత్తరాధిపతిగా వ్యవహరిస్తున్న స్వాత్మానందేంద్ర సరస్వతి తన అక్క కుమారుడిగా ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం విశ్వసించలేదని తెలిపారు. స్వాత్మానందేమ్మరద సరస్వతిని ఎన్.ఎన్.పాల్ కుమారుడేనని ప్రజలు భావిస్తున్నారని బి.వి.రామ్ ఆరోపించారు. ఈ విషయంలో ఎస్.ఎన్,పాల్ స్పష్టత ఇవ్వాల్సి న బాధ్యత ఉందని అందుకు డిఎన్ఏ టెస్ట్ కు సిద్ధం కావాలని డిమాండ్ చేసారు. సింహాచలం దేవస్థానం ఉదో ్యగి శారదాపీఠం కీలకం శారదాపీఠం కార్యలాపాలలో సింహాచలం దేవస్థానం లో ఉద్యోగిగా పనిచేస్తున్న రమణమూర్తి అనే వ్యక్తి అత ్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏదో ఏమైన శారదా పీఠం పేరుతో ఎస్.ఎన్.పాల్ చేస్తున్న అక్రమాల పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని బి.వి.రామ్ విజ్రుప్తి చేశారు.

## ఎంపి శ్రీభరత్‌ను కలిసిన నాయిబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు నరవపైడిరాజు

జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త



చేతి వృత్తిదారులను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్వకర్మ యువజన పతకం లోన్స్ సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసం ఈ మధ్య కాలంలో విశాఖజిల్లా అద్యక్షులు నరవ పైడిరాజు, సిటి అధ్యక్షులు ఆతవ సుబ్బారావు కమిటి ఆధ్వర్యంలో విశాఖజిల్లాలో ఉన్న సుమారు రెండు వేల మంది నాయిబ్రాహ్మణులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. శుక్రవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్‌ని లాసన్స్‌బే కాలనీ ఆఫీసు వద్ద విశాఖజిల్లా అధ ్యక్షులు ఆతవ సుబ్బారావు కలిసి వెంటనే ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించాల్సిందిగా కోరారు.ఈ విషయమై స్పందించిన ఎంపి శ్రీభరత్ నాయిబ్రాహ్మణులు దరఖాస్తు చేసుకున్న అందరికి రుణాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపి శ్రీభరత్‌కు నరవపైడిరాజు కృతజ్ఞతలు తెలిపారు. ట్రైనింగ్ సమయంలో మూడు వేల రూపాయలు ఇస్తారని, వెంటనే 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని నాయిబ్రాహ్మణులంతా వినియోగించుకోవాలని కోరారు.

## స్వామి వివేకానంద సంస్థలో ఉచిత వైద్య సేవలు



జగదాంబ,అక్టోబర్ 11, ప్రభాతవార్త

స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల రెండో గురువారం శ్రీస్వామివివేకానంద సంస్థలో ఉచితంగా బిపి, షుగర్ తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారు. ఈనెల వైద్యశిబిరంలో డాక్టర్ అనసూయ పర్యవేక్షణలో శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణిచేసారు.షుగర్ వ్యాధిగ్రస్తులు శారీరక వ్యాయామం చేయాలని సూచించారు.ఈ వైద్యశిబిరంలో పుండరీ, ప్రసాద్‌నాయుడు, కమలప్రియ, మౌనిక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో పాటల తూటాలు

### -పోరాటాల చరిత్రలో ఘన నివాళులు

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో... పాటల తూటాలు పోరాటాల చరిత్రలో ఘన నివాళులు అర్పిద్దాం రండి ప్రజాగాయకుడు మజ్జి దేవీశ్రీ పిలుపు ఈనెల అక్టోబర్ 20వ తేదీన సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్నయాదిలో అను గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈసమాజం ఉన్నంతకాలం సజీవంగా ఉంటుందని దేవీశ్రీ అన్నారు. గొప్ప పాటలు రాసిన చరిత్ర గద్దర్ నేపధ్యంలో అనేక కళాబృందాలు ద్వారా గద్దర్ గొప్పతనాన్ని ప్రపంచంలోకి తీసుకెళ్లడంలో ముందుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ హాజరగుతారని తెలియజేశారు. గద్దర్ పాటు వినని వారంటూ ఉండరని అటువంటి ప్రజా యుద్ధ నౌక గద్దర్నీ ఒకరోజు స్మరించుకుందాం రండి అనితెలిపారు. ఈకార్యక్రమంలో అనేక కళా సంఘాల సంస్థలు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజా కళామండలి ప్రజానాత్యమండలి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రజా ఉద ్యమ అమర కళాకారుల వేదిక, జన చైన్య మండలి, విశ్వజన కళామండలి, ఉత్తరాంధ్ర సంగీత జానపద కళాపీఠం పర్యావరణ కళామండలి బహుజన కళా మండలి వివిద సంస్థలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నడపబడుతుందని ప్రజా గాయకుడు మజ్జి దేవీశ్రీ తెలియజేశారు. ఈకార ్యక్రమంలో చౌటపల్లిశేషు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 16 బస్సులపై కేసులు నమోదు




మాధవధార, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రైవేటు బస్సులపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా 16 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఉప రవాణా కమిషనర్ ఆదినారాయణ అన్నారు. ప్రైవేటుబస్సులపై అగనంపూడి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో మోటారు వాహన తనిఖీ అధికారులు సృజన, శ్రీనివాస్, సాయిరమేస్, పాల్గొన్నారు.

## సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..



విశాఖపట్నం, ప్రభాతవార్త



దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం. 108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహలను ప్రదక్షిణాల ద్వారా చేరుకొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని సారించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. విజయనగరానికి చెందిన కాష్వీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని సారిపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని బంగార్రాజు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యపరంగా మనం బాగుంటేనే సమాజం కూడా బాగుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు వయో రీత్యా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా మంచి ఆహారపు అలవాట్లే మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. ఆహార అలవాట్లు ప్రతి ఒక్కరు అవసరానికి అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కాష్వీ ఆసుపత్రి అధినేత డాక్టర్ ప్రవీణ్ నాయుడును, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజును టిడిపి నాయకులు, గ్రామస్తులు భారీ స్థాయిలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గేదెల రాజారావు, ఆల్తి శ్రీనివాసరావు, లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, బోను మహంతి ఆదినారాయణ, పి.వెంకటరావు, సారిపల్లి బాబూరావు, గోపాలకృష్ణమూర్తి ,జనసేన నాయకుడు మజ్జి రాంబాబు, కాష్వీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌర శక్తిపీఠంలో వైభవంగా చండీ సప్తశతి హోమం



**గరివిడి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దుర్గా శరన్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక సూర్యపీఠంలో గల శ్రీ విద్యా సౌరశక్తిపీఠంలో శుక్రవారం సామూహిక చండీ సప్తశతి హోమం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు వేద మంత్రో చ్చారణతో వేడుకగా జరిగింది. భక్తి ప్రపత్తులతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చండీ మాతను దర్శించుకున్నారు. సూర్య సదనం నిర్వాహకులు, వేద పండితులు వేమకోటి సూర్యనారాయణశర్మ నేతృత్వంలో వేదపండితులు మంత్రోచ్చారణతో హోమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్త జనావళి హోమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి ప్రాప్తులు లయ్యారు.

# సామాజిక భవనమా.. సిమ్మెంట్ గోడౌనా..?



**చీపురుపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్.అంబేడకర్ దక్కిన గౌరవానికి చీపురుపల్లి కేంద్రంలో కొందరు అధికారులు నిర్లక్ష్యం కారణంగా తూట్లు పడుతున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో సుమారు ఏడేళ్ళ క్రితం ప్రారంభించిన అంబేడ్కర్ సామాజిక భవన నిర్మాణం సగంలోనే నిలిచిపోవడంతో పాటు తాజాగా సిమ్మెంటు కూడా మార్చేశారు. అంబేడ్కర్ సామాజిక భవనం దుస్థితి పైన, సగంలో నిలిచిపోయిన నిర్మాణంపైన పక్కతోవ పట్టిన నిధులుపైన దళిత సంఘాలు నిలదీస్తున్నప్పటికీ సంబందిత అధికారులు నీళ్ల నమలడం విచిత్రంగా ఉందంటూ దళిత సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. చీపురుపల్లి పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయం ఎదురుగా జిల్లా పరిషత్ నిధులు నుంచి లక్షలాది రూపాయలు వ్యయంతో సుమారు ఏడళ్ళ క్రితం నిర్మాణం చేపట్టిన అంబేడ్కర్ సామాజిక భవనం ప్రస్తుతం సిమెంట్ గొడౌన్‌గా మారడం పట్ల పలు దళిత సంఘాల నేతలు ఆందోళన సిద్దమవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సామాజిక కార్యక్ర మాలకు ఉపయోగపడాల్సిన భవనం గుత్తేదారులకు గొడౌన్‌గా మారిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, పాలకులు నిర్లక్ష్యాన్ని పలువురు దుయ్యపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు దృష్టి సారించి సామాజిక భవన నిర్మానాన్ని పూర్తి చేయడంతో పాటు వాడుకలోకి తీసుకురావాలని దళిత సంఘాల నేతలు కోరుతున్నారు. సామాజిక భవన నిర్మాణ పనులు పనులలో నిలివేయడంతో పాటు సిమెంటు గొడౌన్‌గా మారిచన వైనం పట్ల వివరణ కోరుకుట సంబందిత డీఈ సంప్రదించిగా ఆయన అందుబాటులో లేరు.

# సంప్రదాయ కూచిపూడిలో రాణిస్తున్న చిన్నారి



**గుర్ల, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ఏడేళ్ళ ప్రాయంలో సంప్రదాయ కూచిపూడి నృత్యంలో రాణిస్తూ తాజాగా దుబాయ్ షార్జాలో తన నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుని అలరిస్తుంది. పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత ఆ చిన్నారికి వర్తిసుంది గతంలో మలేషియాలో కూడా తన నృత్య ప్రదర్శనతో అక్కడ తెలుగువారిని ఆకట్టుకుంది. అలాగే తాజాగా దుబాయ్‌లో జరిగిన నృత్యంతో అక్కడ తెలుగువారి ప్రశంసలు అందుకుంది. ఆ అమ్మాయి స్థానికంగా కూడా పలు ప్రదర్శనలు చేసింది. ఇది విశాఖపట్నం నగరానికి చెందిన చిన్నారి మౌక్తిక ఘనత వివరాల్లోకి వెళితే విశాఖపట్నం నగరానికి చెందిన బి.యోగి, సౌజన్య కుమార్తె చిన్నారి మౌక్తిక సంప్రదాయ నృత్యంలో రాణిస్తోంది. విశాఖ వ్యాలీ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న మౌక్తిక సంప్రదాయ నృత్యంలో ఇప్పటికే పలు ప్రదర్శనలు ఇచ్చింది. తాజాగా దుబాయ్ షార్జాల్లో నాట్యామరి అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశం తరపున చిన్నారి పాల్గొంది. అక్కడ తన నృత్య ప్రదరశనలతో అందరినీ ఆకట్టుకుని మన్ననలు పొందింది. భవిష్యత్‌లో సాంప్రదాయ నృత్యంలో మరింత రాణించి దేశానికి ఖ్యాతిని తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ సిద్దిదాత్రి దుర్గాదేవిగా దుర్గమ్మ



**లక్కవరపుకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీసీతారామ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 9వ రోజు దుర్గమ్మ శ్రీ సిద్ది దారతి దుర్గాదేవిగా పూజలు అందు కున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కా జోష్యులు శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో యాగశాలలో ఉదయం ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి జరిగిన పూజలలో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారంతో నవరాత్రి పూజలు పూర్తయ్యాయని శనివారం దసరా పూజలు నిర్వహించాలని ఆయన తెలిపారు. తొమ్మిది అవతారాల విశేషాలను భక్తులకు శ్రీహరిశర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిశర్మ సహాయక పూజారిగా మనోజ్ పాల్గొన్నారు.

# జూదం, కోడిపందాలు అడితే చర్యలు తప్పవు



**శృంగవరపుకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దసరా పండుగ నేపథ్యంలో జూదం, కోడిపందాలు ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని సిఐ వేచలపు నారాయణమూర్తి తెలిపారు. మండలలో అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా ఉంచామని గ్రామ సచివాలయం పరిధిలో మహిళ పోలీసులు కూడా ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా మద్యం బెల్ట్‌షాపులు నిర్వాహణపై కూడా నిఘా ఉంచామని సిఐ తెలిపారు.

# సంతోషిమాత ఆలయానికి వెండి ఆభరణాలు వితరణ

## - జరజాపుపేటలో గుండోజి సత్తిబాబు కుటుంబీకుల దైవభక్తి



**నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో నూతనంగా నిర్మించిన శ్రీసంతోషిమాత ఆలయానికి అదే గ్రామానికి చెందిన గుండోజి లక్ష్మణ ,సత్తిబాబు దంపతులు, గుండోజి లక్ష్మి, శంకర్ దంపతులు కలిసి సుమారు ఒక లక్ష 25వేల రూపాయిలు విలువైన వెండి ఆభరణాలు వితరణగా శుక్రవారం అందజేశారు. అమ్మవారికి వెండి కిరీటంతో పాటు కుడిచేతికి వెండి అభయహస్తం, ఎడమ చేతికి వెండి కుంకుమ భరిణి, వెండికాసుల పేరు (జడపాయ), ఒక పట్టుచీరను శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అందజేశారు. వీటిని సత్తిబాబు కుటుంబీకులు తమ ఇంటి నుంచి ఆలయం వరకు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటి ప్రతినిధులకు అందజేశారు. ఈ సంద ర్భంగా వెండి ఆభరణాలను అందించిన గుండోజి సత్తిబాబు కుటుంబీకులను, కడలి ప్రకాశరావు మాస్టార్ని గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ పెద్దలు ఎం.ఎం.నాయుడు, పోలుబోతు నారాయణమూర్తి, కాళ్ల రాజశేఖర్, అవనాపు మురళీకృష్ణ, ఉపాధ్యాయులు తాలాడ మహేష్, కడలి రమేష్, ఆలయ కమిటి ప్రతినిధులు సముద్రపు సత్తిబాబు, శంకరరావు, పెద్ద శ్రీను, కిరణ్, విజయభాస్కర్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోటలో ఆయుధ పూజ





**బొబ్బిలి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** బొబ్బిలి కోటలో ఆయుధపూజ అంగరంగవైభవంగా 16వ తరం రాజవంశీయులు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బొబ్బిలి కోటలో 16వశతాబ్దపు బొబ్బిలి యుద్దం నాటి ఆయుధాలకు అంగరంగవైభవంగా బొబ్బిలి యువరాజులు ఇర్‌విఎస్ సుజయ కృష్ణరంగారావు, తమ సోదరుడు, నేటి బొబ్బిలి ఎమ్మెల్యే, ఆర్‌విఎస్‌కెకె రంగారావు ఆల్లుడు తాంద్ర వినీత్ ఆయుధపూజులు నిర్వహించడం ఒక ప్రత్యేక చాటుకొంది. ప్రతి సంవత్సరం ధసరా ముందురోజు ఆయుధపూజలు చేయడం ఆనవాయితీగా చేసు కొన్న బొబ్బిలి రాజవంశీయిలు, ఈవైభవం చూడడానికి తండోపతండాలుగా ప్రజలు రావడం విశేషం. తాంద్ర పాపారాయుడు, మొదలగు పూర్వీకులు బొబ్బిలి యుద్దంలో వాడు ఆయుధాలకు పూజలు చేయంచడం ఇక్కడ ఉన్న ఆచారం. తండ్రి ఆర్‌వికె రంగారావు, తాత ఆర్ఎస్ఆర్‌కె రంగారావు చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ముందుగా కోటలోనించి బంగారు సింహసం బోయలు తో దర్బార్ మహాలకు మంగళ వాయుద్యాలుతో కోళాటాలతో తీసుకు వచ్చి ఈపూజలు నిర్వహాంచారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పుడు 16వ తరం వచ్చిందిపూర్వసాప్రదాయికు అనుగుణంగా ఈఆయుద పూజ నిర్వహి స్థామన్నారు. ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాపై రాజకీయంగా విరుచుకు పడినవారికి ఇటీవల నాఎన్నికతో గుణపాఠం ప్రజలు చెప్పారని అన్నారు. 2019లో బొబ్బిలిరాజులు తలోప్రక్కపారిపోతారన్న దివిన్నాం ఇప్పుడువారికి ప్రజలే గుణపాఠంచెప్పారు. ఈప్రాంతాన్ని నావంతు అభివృద్ధిచేయడానికి కృషిచేస్తానని ఆదేవుని కోరుకోన్నాని అన్నారు. ఈ కార్యక్రమం కుబొబ్బిలి ఆర్‌డిఓ విఎస్ఎస్ రామోహనరావు, డిఎస్పా శ్రీనివాసరావు, సిఐ కె.సతీస్‌కుమార్, ఎంపిడిఓ రవికుమార్ పాల్గొన్నారు.

# ఉయ్యాల మహాకామేశ్వరి దేవి ఆలయంలో మంత్రి పూజలు



**దత్తిరాజేరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని చౌదంతివలస గ్రామంలో వెలిసిన ఉన్న శ్రీ ఉయ్యాల మహాకామేశ్వరి దేవి ఆలయంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తండ్రి కొండలరావు ప్రత్యేక పూజలు చేపట్టారు. శిష్టి ఉదయ్ దంపతులు ఆధ్వర్యంలో వేద పండితులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరి దేవి అమ్మవారి దర్శనం చేసుకునన వారికి కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా గుర్తింపు ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని మరెన్నో శుభ విజయాలు జరగాలని అమ్మవారిని కోరుకున్నారు. గ్రామంలో ఉన్న భక్తులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు దుప్ప చంద్రశేఖర్ గ్రామ పెద్దలు సీతారాం వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విరేష్‌దేవ్‌ను కలిసిన ఎస్ఐ నారాయణరావు



**కురుపాం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్‌చంద్రదేశ్‌కు మర్యాదపూర్వకంగా కురుపాం సబ్ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు శుక్రవారం కలిసి పుష్పగుచ్చాన్ని అంద జేశారు. ఇటీవల కురుపాం ఎస్.ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కురు పాం స్టేషన్ పరిధిలో గల శాంతిభద్రతల కోసం చర్చించారు.

# అన్న సమారాధన గొప్ప సామాజిక సేవ కార్యక్రమం

## - డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు



**నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** అన్నసమారాధన గొప్ప సామాజిక సేవా కార్యక్రమం అని జనసేన పార్టీ నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని రెల్లివీధిలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటి అధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చనమల్లు వెంకట రమణ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నసమారాధన కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తుండాలని అన్నారు. దైవ ప్రసాదంగా భావించే అన్నప్రసాదాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందని చనమల్లు పేర్కొన్నారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహణ, అన్నసమారాధన కార్యక్రమాల నిర్వహణ సంస్కృతి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరం యువకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంచాన శ్రీనివాసరావు, , టిడిపి నాయకురాలు పొడుగు కృష్ణవేణి, ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ ఖాళీలకు

# 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి



**బలిజిపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** కేజీబీవీలో బోధనేతర సిబ్బంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ ఖాళీలకు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సామల సింహచలం తెలిపారు. మండలంలోని వంతరాంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న బోదనేర సిబ్బంది ఉద్యోగ నియామకాలకు ఈ నెల 15వ తేదీలోగా అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. కేజీబీవీలో చాకీదార్1, హెడ్‌కుక్1, అసిస్టెంట్‌కుక్ 1 మొత్తం మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఈ నియామకాలకు వయోపరిమితి ఓపెన్ కేటరిగీ అభ్యర్థులు 42 ఏళ్ళు, ఎస్.సి, ఎస్.టి బిసిలకు 47 సంవత్సరాలు వరకు దివ్యాంగులకు 52 ఏళ్ళు వయస్సు ఉనన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పోస్టులకు అర్హులైన ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని ఎంఈవో తెలిపారు.

# టమాటో ధరలకు రెక్కలు.. రైతు బజార్‌లో సబ్సిడీపై సరఫరా



**చీపురుపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** పట్టణంలో ఒక్కసారిగా టమాటోకు ధరలు పెరిగిపోవడంతో పంటలలో నిత్యం రూరలకు అవసరమైన టమాటా పళ్ల కొనుగోలు లేక సామాన్యులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని సబ్సిడీ ధరపైన రైతుబజార్ ద్వారా శుక్రవారం రైతు బజారల్లో టమాటాలను సంగం ధరకే టమాటోలను అందించారు. బహిరంగ మార్కెట్లో కిలో టమాటో సుమారు వంద రూపాయలు ఉండగా రైతుబజార్లో ఒక్కో వినియోగదారుడికి ఆదార్ కార్డుపైన కిలో టమాటో యాభై రూపాయలకే అమ్మడంతో రైతుబజారల్లో వినియోగదారులు గురువారం క్యూ కట్టారు. నిత్యం కూర వంటకాలు అవసరమైన టమాటోకు ఒక్కసారిగా ధర పెరిగిపోవడం పట్ల వినియోగదారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ఇద్దరు క్రీడాకారులు



**పాచిపెంట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** అండర్ 20 ఇయర్స్ కేటగిరిలో మెన్ ఐదువేల మీటర్స్ అండర్ మూడు వేల మీటర్స్ ముల్లు హాటీస్ అండర్ 18 బాయ్స్ కేటగిరిలో ఐదువేల రేస్ వాకింగ్లో సలెక్ట్ అయిన బుగత హరీష్కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. వీరి ఎంపికకు కృషి చేసిన కోచ్ నేతేటి శేఖర్‌కు పాచిపెంట గ్రామానికి చెందిన పలువురు క్రీడాకారులు అయిన కృషికి అభినందనలు తెలియజేశారు. నిరంతరం వీరి చేసిన కృషి ఫలితమే పాచిపెంట మండలంలో పలువురు నిరుద్యోగ క్రీడాకారులకు ఆర్మి, పోలీస్ వారి శాఖలో ఉద్యోగాలు సంపాదిస్తున్నారని ఆయనకు పలువురు అభినందించారు. ఈ నెల 17వ తేదీన నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో (అథ్లెటిక్స్) 35 సౌత్‌జోన్ చాంపియన్‌షిప్ నిర్వహించబుడను ఈ ఎంపికకు పాచిపెంట గ్రామానికి చెందిన వీరు హాజరువుతున్నట్లు కోచ్ శేఖర్ తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

# సంబరాలకు సన్నద్ధం



### గతం కంటే వైవిధ్యంగా, వినోద భరితంగా...
### మూడు రోజుల పాటు అలరించనున్న కార్యక్రమాలు

**విజయనగరం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :** సంగీత, సాంస్కృతిక, సాహిత్య నిలయమైన విజయ నగరం సంబరాలకు సిద్ధమైంది. శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు అంగరంగ వైభోగంగా ముస్తాబువుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో నిర్వహిస్తున్న మొట్టమొదటి ఉత్సవం కావడం తో అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికార యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేస్తున్న కార్యక్రమం విజయనగరం ఉత్సవాలు. స్థానిక సంప్రదాయం ఉట్టి పడేలా, సంస్కృతి వెల్లివిరిసేలా, విజయనగరం వైభవాన్ని చాటి చెప్పేలా విజ్ఞాన, వినోద కార్యక్రమాలతో సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రి, స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఉత్సవాల కమిటీలకు ఉత్సవాల నిర్వహణ పై పలుమార్లు సమీక్షలు చేసి పలు సూచనలు జారీ చేయడం జరిగింది. ఉత్సవాలను 12 వేదికల వద్ద నిర్వహించడానికి సిద్ధం చేయగా ప్రతి వేదిక వద్ద అధికారుల కమిటీ తో పాటు శాశ్వత సభ్యులను ఇంచార్జ్ లుగా వేయడం జరిగింది. ఈ ఏడాది ఉత్సవాలను ప్రతి ఒక్కరి మదిలో మధుర స్మృతిని మిగిల్చాలని ఇప్పటికే మంత్రి వర్యులు అధికారులకు సూచించారు. 14న తోలేల్లు, 15న సిరిమాను కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అమ్మవారి పండగ సందర్భంగా నిర్వహించే ఉత్సవ శోభ నగరం నలుమూలలా అలరించేలా స్వాగత ద్వారాలను, ప్రభుత్వ భవనాల పై, పార్క్ లలో, ప్రధాన కూడళ్ళ వద్ద మిరిమిట్లు గొలిపే లైటింగ్ ఏర్పాట్లను చేసారు. గతం కంటే భిన్నంగా, వైవిద్యంగా, ప్రత్యేకంగా ఈ ఏడాది కార్యక్రమాలలు రూపకల్పన చేయడం జరిగింది.

## 'శ్రీ పైడితల్లమ్మ' తొలేళ్ళు పండగతో

# పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం, అక్టోబర్11, ప్రభాత వార్త :** పట్టణంలో ఈ నెల 13న విజయనగరం ఉత్సవాలు, 14, 15 తేదీల్లో శ్రీ పైడిమాంబ తొలేళ్ళు, సిరిమానోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సవాలు, పండగ భద్రత, బందోబస్తు విధుల్లో నిమగ్నం కానున్నందున అక్టోబరు 14న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం'ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 11న ఒక ప్రకటనలో తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చి ఇబ్బంది పడవద్దని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో కోరారు.

# వెయ్యి సౌరదీక్షలు పూర్తి చేసిన సౌరయాగశాల



**పార్వతీపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** శ్రీసూర్య పీఠంలో వెయ్యి సౌరదీక్షలు పూర్తయిన సందర్భంగా సౌరయాగశాల మందు బాగాన విజయలోఙ్మ సూర్య ఉప స్థాన వేదిక మండపటం శుభారంభం జరిగింది. ముందుగా సువాసినీ అర్చనతో ఆవిష్కరించగా 1999 నుంచి 24 సంవత్స రాలు, నిరంతరాయంగా ప్రతీ ఆదివారం సౌరదీక్ష నిర్వహిస్తూ వేయి అదిత్య పంచాయతన అందనలు, క్షీరాభిషేకాలు, సౌర, సందర్శన హోమాలు పూర్తయిన దివ్య సందర్భంగా ఈ వేదిక నిర్మాణం చేశామని, ఒక మధుర జ్ఞాపిక ఈ మంటపని వేమకోటి నరసింహశాస్త్రి అన్నారు. వేమకోటి వివేకానంద్‌శర్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వైన్‌షాపులకు అనూహ్య స్పందన

**సాలూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** సాలూరు సర్కిల్‌లో ప్రైవేటు మద్యం వైన్‌షాపుల కోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ దరఖాస్తులు కోరగా అనుహ్య స్పందన లభించింది. ఆ వివరాలు సాలూరు పట్టణ ఎక్సైజ్ సిఐ దాస్ స్థానిక విలేకర్లకు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం సాలూరు, పాచిపెంట మక్కువ మండలాల్లో 13 మద్యం దుకాణాలకు సుమారు 346 దరఖాస్తులు వచ్చాయని అలాగే ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి దరఖాస్తు రెండు లక్షలు రుసుమ కాగా ఆరు కోట్ల 92 లక్షలు ఇంతవరకు అందిందని ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే లాటరీ ఈసి ప్రైవేటు మద్యం దుఖాణాలు ఎవరికి వచ్చాయని తెలియజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు వారి పదవులకు రాజీనామా




**గరుగుబిల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానాలు దర్మకర్తల మండలి సభ్యులు చైర్మన్, దర్మకర్తల మండలి సభ్యులు వారి పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పరాజయం చెందిన కారణంగా నైతిక బాధ్యత వహిస్తూ దేవస్థానం దర్మకర్తల మండలి చైర్మన్, దర్మకర్తల మండలి సభ్యులుగా ఉన్న అందరూ కూడా చైర్మన్, సభ్యులు పదవులకు రాజీనామా చేసినట్లు తెలియజేశారు. సదరు రాజీనామా పత్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణకు అందజేశారు.

# జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మెరిసిన నెల్లిమర్ల క్రీడాకారులు

**నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నగ్రోటా భగ్‌వాన్ పట్టణంలో జరుగుతున్న జాతీయ యూత్ , జూనియర్, సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో నెల్లిమర్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించి మరో సారి ఈ ప్రాంతానికి కీర్తిప్రతిష్టలు పెంచారు. మండలంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన క్రీడాకారుడు శనపతి గురునాయుడు జూనియర్ విభాగంలో పాల్గొని రజత పతకం సాధించాడు. కొండవెలగాడ కు చెందిన బెల్లాన హారిక సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని రజత పతకం సాధించింది. చంద్రంపేటకు చెందిన కె.అనిల్‌కుమార్ అనే క్రీడాకారుడు జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. చంద్రంపేటకు చెందిన మరో క్రీడాకారుడు కె.దినేష్‌కుమార్ కాంస్య పతకం సాధించాడు. నెల్లిమర్లకు చెందిన బెల్లాన చంద్రిక జూనియర్ విభాగంలో పాల్గొని రజత పతకం సాధించింది. బి.భార్గవి సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని రజత పతకం సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన వీరిని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీనరేంద్ర, కార్యదర్శి చల్లా రాము, రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి ధిన్బాభాబు, బడేటి వెంకటరామయ్య అభినందించారు. కోచ్‌లు చల్లా రాము, అల్లూరి శ్రీనివాసరావు, సిహెచ్.మధులను ప్రశంసించారు.

# తగ్గింపుధరలో నిత్యావసరాల విక్రయం ప్రారంభం



**విజయనగరం, అక్టోబరు 11, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు తగ్గింపు ధరల్లో నిత్యావసర సరకుల విక్రయాన్ని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్తానిక ఆర్అండ్‌బి రైతు బజార్‌లో శు క్రవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా పామాయిల్ ప్యాకెట్ ను(850 గ్రాములు) రూ.110 చొప్పున, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌ను(910 గ్రాములు) రూ.124 చొప్పున వినియోగదారులకు అందజేశారు. కిలో రూ.45 చొప్పున టమాట పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులోనే ఉన్నాయని, దీనికోసం ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ధరలు విపరీతంగా పెరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటు ధరల్లోనే సరుకులను అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఎస్ఓ మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి, మార్కెటింగ్ ఎడి బి.రవికుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం సర్కిల్‌లో మద్యం షాపులకు 242 దరఖాస్తులు



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం దుకాణాలకు 242 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ పి.డి.ప్రసాద్ చెప్పారు. శుక్రవారం గడువు ముగిసే సమయానికి ఇచ్ఛాపురం మున్సిపాలిటీ లో ఒక్కో షాపు నకు 44 చొప్పున రెండు షాపు లకు గాను 88 దరఖాస్తులు, మండలంలో మూడు షాపు లకు 59 దరఖాస్తులు, కవిటి మండలంలో మూడు షాపులకు 95 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అప్లికేషన్ల ద్వారా ప్రభుత్వంనకు 4 కోట్ల 84 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఈ నెల 14న లాటరీ నిర్వహిస్తారు.

## భక్తి గీతాలతో అలరించిన ఆర్కెస్ట్రా



**సంతబొమ్మాళి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
దండుగోపాలపురం ఎండల మల్లికార్జున ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాధా కృష్ణ ఆర్కెస్ట్రా విందైనా భక్తి గీతాలను ఆలపించి అలరించింది . ఎటువంటి సంగీత పరిజ్ఞానం లేని కంద్ర మత్స్య కార కుటుంబనుండి వచ్చి మొత్తం కుటుంబం ఒక టీంగా ఏర్పడి పలు ప్రదర్శనలు ఇచ్చి మన్ననలు పొందారు. గాయకులు నరసింహామూర్తి, రామారావు, గాయత్రీ, రాధా కృష్ణ ఆర్కెస్ట్రా బృందం శ్రీను, బాలు, తదితరులను ప్రోత్సాహక నగదుతో ముంచేత్తారు.

## సామాన్యులకు అందుబాటులోకి వంటనూనె ధరలు : ఎమ్మెల్యే కూన





**ఆముదలవలస, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
సామాన్యులకు అందుబాటులోకి వంటలు ధరలు ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం రైతు బజార్లో రైతు ధరలపై వంట నూనెల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో వంట నూనె ధరలు పెరగడంతో వినియోగదారులు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రజలకు రాయితీపై వంట నూనెను విక్రయించడం జరుగు తుందని వివరించారు. రైతు బజార్లో పామాయిల్ లీటర్ (850 గ్రాములు) రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ (910 గ్రాములు) రూ. 124 చొప్పున విక్రయించనున్నట్లు రవికుమార్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డు పై మూడు లీటర్లు పామాయిల్, ఒక లీటర్ సన్ఫవర్ ఆయిల్ చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇవ్వనున్నట్లు తెలిపారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్రమంతా ఒకే ధరపై అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ అవకాశాన్ని కార్డు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, డిటి హనుమంతు మురళీమోహన్, నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, కూన బానోజీరావు,కూన ఆంజనేయులు,బోర గోవిందరావు,గోండు రవి, ఐ. విశ్వనాథం, కూన రాము, ఎన్ని శ్రీదేవి, నాగళ్ళ మురళి, షాప్ యజమాని కింతిలి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కోర్ట్ భవనాలకు నిధులు మంజూరు చేయాలి



**టెక్కలి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రిమినల్ కేసెస్ వాదించుటకు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇటీవల నియమించబడిన మెండ లక్ష్మీనారాయణను తన స్వగ్రామం టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం కృష్ణచంద్రాపురంలో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి.వివేకానంద, కార్యదర్శి ఎస్.దివా కర్, న్యాయవాదులు పి.సాయిరాజు, పి.ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసేరు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణను శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివేకానంద మాట్లాడుతూ టెక్కలిలో నూతన కోర్ట్ భవనాలు ఆవశ్యకతను తెలియజేస్తూ నూతన కోర్ట్ భవనాలకు అవసరమైన అనుమతులు నిధులు మంజూరు చేయించుటకు తన వంతు కృషి చేయవల్సిందిగా లక్ష్మీనారాయణను కోరారు.

### బగదళ, గురండి గ్రామాల్లో

## సరస్వతి దేవి వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

### వార్షికోత్సవ కార్యక్రమాలకు రూ.30,000 ఆర్ధిక సహాయం చేసిన ఎమ్మెల్యే


**పాతపట్నం, అక్టోబర్11, ప్రభాత వార్త :**
పాతపట్నం మండలం బగదళ, గురండి గ్రామాల్లో శ్రీ సరస్వతి దేవి వార్షికోత్సవ కార్యక్ర మాలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు పాల్గొన్నారు. వార్షికోత్సవ మహోత్సవాలకు తనవంతుగా భగదల గ్రామానికి 15000 వేలు గురండి గ్రామానికి 15,000 వేలు మొత్తం 30,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## ఓం శాంతి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, అక్టోబర్11, ప్రభాత వార్త :**
పాతపట్నం ఓం శాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాత పట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవింద రావు పాల్గొన్నారు. అలాగే ఉత్సవాలకు తనవంతు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**శ్రీకాకుళం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
శనివారం అక్టోబర్ 12 తేదిన విజయదశమి పర్వదినం పురస్కరించుకుని దసరా పండగ మంచి విజయానికి చిరునామాగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.విజమహేశ్వర రెడ్డి శ్రీకాకుళం జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా, సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని, దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలు ప్రారంభించిన ప్రతీ పని విజయవంతం కావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం చేసిన టయోటా కిర్లోస్కర్ మోటార్

**అరసవల్లి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు.

## మహోన్నత వ్యక్తి రతన్ టాటా : గౌతు శిరీష



**కాశీబుగ్గ, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
వ్యాపార దిగ్గజం రతన్ టాటా అత్యంత విలువలు కలిగిన వ్యక్తని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తన నివాసంలో నివాళులు అర్పించారు. రతన్ టాటా వ్యాపారవేత్త కాదని మానవతా విలువలు ఎక్కువగా ఉన్న మహనీయుడని పేర్కొన్నారు. సంపాదనే కాదు సహకారం కూడా ప్రతీ ఒక్కరూ అలవర్చు కోవాలని తెలిపిన వ్యక్తి అని అతను ఒక సామాజిక శక్తి అని పేర్కొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలో పలువురు చేరిక



**వీరఘట్టం అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
వీరఘట్టం మేజర్ పంచాయతీలి నుండి వైయస్సార్సీపికి చెందిన సుమారు 100 మంది ముఖ్య కార్యకర్తలు శుక్రవారం మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి ఖండాపు వెంకట రమణ ప్రోత్సాహం తో పాలకొండ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు చేరిన వారిలో వీరఘట్టం కోట దుర్గ మోటార్ యూనియన్ అధ్యక్షులు చుక్కా శ్రీను, మాజీ ఎంపీటీసీ యాళ్ల అప్పల నరసమ్మ, మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ యాళ్ల ప్రసాద్, జన్నేటి దుర్గా ప్రసాద్, పల్లా అప్పలనాయుడు, బూర్లే కృష్ణ, గేదెల రాజు, పతివాడ శంకర్, కోనేటి సూర్యనారాయణ, పప్పల సాయి, వాకముళ్ల అప్పలరాజు, దుపానా రాజారావు (కళాసి సంఘ అధ్యక్షులు), మోసూరు శ్రీను, జీభిశెట్టి శంకర్, గుండా సత్యం వీరితో పాటు మందిరం వీధి, దొరలవీధి, రజక వీధి, బిసి కాలనీ, దుర్గపేట తదితర వీధుల నుండి సుమారుగా 100 మందివరకు తెలుగుదేశంలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామంతుల దామోదర్ రావు, జంపు చంద్రశేఖర రావు, గుమ్మడి సింహాద్రి, పోరెడ్డి వెంకట నాయుడు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలపై జనంలోకి మనం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాత వార్త :**
పోస్ట్ ఆఫీసు పొదుపు పథకాలపై ప్రజలకు అహగహన కల్పించేందుకు జనంలోకి మనం అనే కార్యక్రమం చేప్పట్టారు. డాక్ చౌపల్ అనే కార్యక్రమం ఇచ్ఛాపురం పట్టణంలో పోస్టల్ సబ్ పోస్ట్ మాస్టర్ జ్ఞానవతి మరియు సోంపేట సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నక్క శ్రీకాంత్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్. దీనబందు, పోస్ట్ మేన్ డేవిడ్ రాజు, కరణ్, రమేష్, మాధవ్ బెహరా, ధర్మరాజు, మన్మధ, మీరా పాల్గొన్నారు.

### సింగిల్‌గా ఉన్న ఇల్లునే టార్గెట్ చేస్తూ

## నేరాలకు పాల్పడుతున్న నిందితులు అరెస్టు



### జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం అక్టోబరు 11, ప్రభాత వార్త :
శ్రీకాకుళం జిల్లా పోలీసుకు సంబంధించి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో రోబరీ, చైన్ స్నాచింగ్ అను రెండు కేసులు, సోంపేట పోలీస్ స్టేషన్ చైన్ స్నాచింగ్ ఒక కేసులకు సంబంధించిన నలుగురు ముద్దాయిలు అరెస్టు చేయడం జరిగిందని శు క్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు సంబంధించి రెండు కేసులలో సుమారు 7 లక్షల 70 వేలు రూపాయల విలువగల 11 తులాల బంగారు ఆభరణాలు కేసు ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగిందని, అదేవిధంగా సోంపేట పోలీస్ స్టేషన్‌కు సంబంధించి ఒక కేసులో 4 1/2 తులాల బంగారు ఆభరణాలు ఒడిషా రాష్ట్రం బరంపుర్ లోగల మనప్పరం ఫైనాన్స్ లిమిటెడ్‌లో తాకట్టు ఉన్న కేసు సొత్తు రికవరీ నిమిత్తం వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిందితులు సింగల్ గా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ ఎ1 ముద్దాయి కిరణ్ కుమార్ తండ్రి రాజగోపాల్ ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ చేసి ఎవరూ లేని ఒక్కరు ఉంటున్న వృద్ధులు ఇల్లును ముందు రోజు గమనించి మరుసటి రోజు ఎ1 కిరణ్ ఎ2 ఉమామహేశ్వర లతో కలిసి ఎంచుకున్న ఇంట్లోకి ఎవరో ఒకరు మాత్రమే ఇల్లు అద్దెకు ఉన్నావని అడిగి ఏదో నెపంతో ఇంట్లో ప్రవేశించి సదురు మహిళలను బెదిరించి బంగారు ఆభరణాలు దొంగలించడం చేస్తుంటారు. ఎ2 ముద్దాయి ఉమా మహేశ్వరరావు మెలియపుట్టి పోలీస్ స్టేషన్లో పాత నేరస్తుడు అని, అదేవిధంగా వీరికి ఒక మహిళ కూడా నేరాలకు సహకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

**జిల్లా ఎస్పీ ప్రజలకు సూచన :**
జిల్లా ప్రజలు అనుమానం ఉన్న, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు తారాసిపడితే అట్టువారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు తెలపాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు నివాస గృహాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలు అరికట్టువచ్చని తెలిపారు.

## అన్నదానం మహాదానం

### - ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు






**ఎచ్చెర్ల, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
అన్నదానం మహాదానంతో సమానమని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. దేవీ నవరాత్రుల మహో త్సవంలో సందర్భంగా కుశాలపురంలో గురు వారం సూర శ్రీనివాసరావు, సరితారాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సకల ప్రాణకోటికి ఆకలి తీర్చే అన్నదానం చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. సుమారు మూడు వేల మందికిపైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. ప్రతీ ఏడాది కుశాల పురం గ్రామంలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా ఈ నెల 3వ తేదీ నుంచి అమ్మవారి అఖండ దీపార్చన, కుంకుమపూజలు, సరస్వతి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. 12న విజయదశమి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి విశేష హోమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 13న ఆదివారం ఏకాదశి కుంకుమ పూజ ఉద్వాసన, దేవి ఊరేగింపు, ముగింపు నిమజ్జన కార్యక్రమాలు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉంటుందన్నారు. కావున భక్తులు, గ్రామస్తులు ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కుమార్తెలు జ్యోతిప్రియ, జస్మిత పాల్గొన్నారు.

## టెక్కలి జిల్లా ఆసుపత్రిని సందర్శించిన రెవెన్యూ డివిజనల్ అధికారి



**టెక్కలి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
రెవెన్యూ డివిజనల్ అధికారి టెక్కలి శుక్రవారం టెక్కలిలోని జిల్లా ఆస్పత్రి సందర్శించారు. అలాగే ఓపి రిజిస్టర్ చెక్ చేశారు. ఆరోగ్య మిత్ర, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.

## కంచమ్మ తల్లి దేవాలయంకు విరాళాలు వెల్లువ



**కంచిలి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
స్థానిక ప్రజల ఇలవేల్పు శ్రీ కంచమ్మ తల్లి దేవస్థానానికి విరాళాలు వెల్లువగా అందించారు. కంచమ్మ తల్లి పూజ కమిటీ సభ్యులు తెలిపిన ప్రకారం కంచమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధి కొరకు శుక్రవారం కచ్చి అప్పలస్వామి,నవత దంపతుల 15000, కిల్లం శెట్టి సంతోష్ కుమార్ వారి స్నేహితులు 5002 రూపాయలు, రత్నాల ధర్మారావు కౌంటర్ బెంచ్, అలాగే సర్ప యశోద 2500, బొండాడ దివాకర్ లక్ష్మి దంపతులు 2500 రూపాయలు విరాళంగా అందజేశారు. వీరికి కమిటీ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారాలను నమ్మవద్దు : ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
వైసీపీ జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవ సభలో వైసీపీ నాయకులు చెప్పే కల్లబొల్లి కబుర్లు, దుష్ప్రచారాలను నమ్మవద్దని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజలను కోరారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్ర వారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబునాయుడు పాలనపై విమర్శించే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పలాసలో కొండలు మింగిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాకు ఎయిర్ పోర్టు రావడం కల అని, మూలపేట పోర్టు పనులు ప్రారంభం కావడం చెప్పడం అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు.

# శ్రీకాకుళం వార్త

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### - కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

### - బలగలోని బాలాత్రిపుర సుందరీ కాలభైరవ ఆలయాన్ని దర్శించుకున్న కేంద్రమంత్రి, ఎమ్మెల్యే శంకర్





**శ్రీకాకుళం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నగరంలోని బలగలోని బాలాత్రిపుర సుందరీ కాలభైరవ ఆలయాన్ని దర్శించుకున్న కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ నాగావళి నది ఒడ్డున ప్రశాంత వాతావరణంలో ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందడం ఆనందంగా ఉందని, ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించాలని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆలయాలకు వస్తుంటారని వారి మానసిక స్థితిని తెలుసుకొని వారిని సరైన మార్గంలో నడిచేలా ఆలయ అర్చకులు సూచనలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు గణేష్ గురుజీ కేందమంత్రితో మాట్లాడుతూ దేవీ శరన్నవ రాత్రులు సందర్భంగా ఆలయ ఆవరణలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ప్రతీరోజూ ప్రత్యేక, కుంకుమ పూజలు, లలితా సహస్ర పారాయణం, గాజులు, కలాలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అదే విధంగా ప్రతీ రోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నటు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న గోశాలను కేంద్ర మంత్రి పరిశీలించి ఆలయ నిర్వాహకులకు అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అమ్మవారి మొక్కులు తీర్చుకుని గణేష్ గురుజీ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బాలా త్రిపుర సుందరీదేవి అని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి గిరిజాశంకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్



**శ్రీకాకుళం, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
బాలికలు విద్యావంతులుగా ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అకాంక్షించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఐసిడిఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇటీవల కాలం లో వారిదే పైచేయి అవుతుండడం హర్షణీయమన్నారు. క్రీడలు, చదువు తదితర అంశాల్లో రాణిస్తుండడం గర్వకారణమని పేర్కొన్నారు. అయితే కొన్ని కుటుంబాల్లో ఇప్పటికీ బాలకలపై చిన్నచూపు చూస్తుండడం సరికాదన్నారు. ఐసిడిఎస్ పిడి బి.శాంతి శ్రీ మాట్లాడుతూ బాలికలు ఉన్నతంగా చదువుకొని దేశానికి గర్వ కారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిపొందిన వారికి బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను కాపాడుకుందాం పేరుతో ఉన్న పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించి సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని డే అండ్ నైట్ నుంచి ఏడు రోడ్ల జంక్షన్ వరకూ నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించగా శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డిఎస్డిఒ శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు, డిఐపిఆర్ఓ చెన్నకేశవ రావు ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### టెక్కలిలో సమస్యల పరిష్కారానికి,

## మౌలిక వసతుల కల్పనకు శాశ్వత పరిష్కారం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
టెక్కలిలో సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టెక్కలిలో పర్యటించిన ఆయన స్థానిక శ్రీనివాస్ నగర్, తొలుసూరుపల్లి రోడ్డులో మురుగు నీరు, వర్షపునీటి నిల్వల సమస్యలపై అధికారు లతో మాట్లాడారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### బాధితులకు ప్రభుత్వం అందించిన సేవలను జీర్ణించుకోలేకే

## వైసీపీ నాయకులు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు : ఎమ్మెల్యే గౌతు సిరీష



**కాశీబుగ్గ, అక్టోబర్ 11, ప్రభాత వార్త :**
ఎలక తోలు ఎంత ఉతికినా నలుపే అన్న చందంగా వైసీపీ నాయకుల పరిస్థితి ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీకాకుళం జిల్లా, పలాస నియోజకవర్గ కేంద్రంలోని ఆమె కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల విజయవాడ వరద బాధితులకు ప్రభుత్వం అందించిన సేవలను జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వరద బాధితులకు సాయంగా 203 కోట్లు అందిస్తే రూ.534 కోట్లు అవినీతి జరిగిందని తమ అనుకూల మీడియాలో కథనాలు రాయించుకుని ఇష్టానుసారంగా వ్యాఖ్యానిస్తుండడాన్ని తప్పుబట్టారు. గత ఐదేళ్లు ఎన్నో జిమ్మిక్కులు చేస్తే ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేసినా బుద్ధిరాలేదని వ్యాఖ్యానించారు. వరద బాధితుల సహాయక చర్యల్లో సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తరుణంలో హెలికాప్టర్ లో చక్కెర్లు కొట్టి వెర్రి నవ్వులు నవ్వి జగన్మోహన్ రెడ్డి వెళ్లిపోయారని దెప్పిపొడిచారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజా ధనాన్ని లూటీ చేసింది వైసీపీ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



12-9pg10fBVT.qxd:12-9pg10fBVT.qxd 1/1/02 6:27 AM Page 1



# ఇక బ్యాటింగ్ ట్రిక్స్ పనిచేయవు



## బంతి తడి చేస్తే పెనాల్టీ
## పాయింట్ల పంపిణీలోనూ మార్పు
### దేశవాళీ క్రికెట్‌లో మారిన కీలక నిబంధనలు

**న్యూఢిల్లీ:** భారత్‌లో రంజీ ట్రోఫీతో సహా దేశవాళీ క్రికెట్‌లోని పలు నిబంధనలను మార్పు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందులో బ్యాటింగ్, బౌలింగ్ నుండి పాయింట్ల పంపిణీ వరకూ నియమాలను మార్చింది. ఈ సారి బ్యాటింగ్ నిబంధనలకు సంబంధించి ఇక నుండి దేశవాళీ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ చాకచక్యం పనిచేయదు. ఇప్పటి వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విశ్రాంతి కోసం తమ ఇన్నింగ్స్‌ను మధ్యలో వదిలి విశ్రాంతి తీసుకోవడాని మైదానం నుండి బయటకు వెళ్లి, ఫ్రెష్ అప్‌అయి మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చేవారు. కానీ ఈ కొత్త సీజన్‌లో ఇలా చేస్తే తక్షణమే ఔట్‌గా పరిగణిస్తారు. రిటైర్‌అయి మైదానం వీడిన బ్యాట్స్ మెన్ మళ్లీ బ్యాటింగ్ చేయలేదు. దీనికి ప్రత్యర్థి జట్టు కెప్టెన్‌కు ఎలాంటి అభ్యంతరం లేకపోయినా, బ్యాట్స్‌మెన్‌ను ఔట్‌గా లెక్కలోకి తీసుకుంటారు. అంతేకాకుండా ఇక నుండి దేశవాళీ మ్యాచ్‌ల్లో కూడా సూపర్ ఓవర్ అమలు చేసే అవకాశం కల్పించింది. ఇక బౌలింగ్ విధానంలోనూ మార్పులు చేసింది. లాలాజలానికి సంబంధించి కఠినమైన చర్య తీసుకుంది. ఏదైనా జట్టు బంతిపై లాలాజలం ఉపయోగిస్తే, వెంటనే దానిని మార్చి కొత్త బంతిని వినియోగించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా తక్షణమే ఆ జట్టుపై ఫెనాల్టీ కూడా విధించబడుతుంది.

అలాగే పరుగులు నిలిపివేసే నింధనల్లో మార్పులు తెచ్చింది. బ్యాట్స్‌మెన్ ఒక పరుగు తర్వాత ఓవర్‌త్రో క్రమంలో బంతి బౌండరీకి చేరితే అప్పుడు 4 పరుగులు మాత్రమే స్కోరుకు జోడిస్తారు. ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 సందర్భంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ నిబంధనను మార్చినట్లు బోర్డు తెలిపింది.

అంతకు ముందుకు బ్యాట్స్‌మెన్ చేసిన పరుగులు, బౌండరీ పరుగులు రెండూ స్కోర్ బోర్డుకు జోడించేవారు. దీనికి ఇప్పుడు స్వస్తి చెప్పారు. కాగా సికె నాయుడు పోటీల్లో పాయింట్ల పంపిణీకి సంబంధించి కూడా మార్పులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 98 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే అది 4 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు పొందితే అప్పుడు స్కోరు 98 ఓవర్లలో 403 అవుతుంది. దీంతో మొత్తం 5 బ్యాటింగ్ పాయింట్లు పొందుతుంది.

అలాగే ముందుగా బ్యాటింగ్‌కు దిగిన జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 100.1 ఓవర్లలో 398 పరుగులకు ఆలౌట్ అయితే 4 బ్యాటింగ్ పాయింట్లు ఇస్తారు. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు 5 పెనాల్టీ పరుగులు సాధిస్తే అప్పుడు స్కోరు 100.1 ఓవర్లలో 403 పరుగులు అవుతుంది. కానీ 5వ బ్యాటింగ్ పాయింట్ లభించదు. ఇటు వంటి కీలక మార్పులు చేయడంతో ఆటగాళ్లలో గుబులు రేకెత్తిస్తోంది.



# పాక్ ఘోర పరాజయం
## 147 యేళ్ల టెస్టు చరిత్రలో అత్యంత చెత్త రికార్డు

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్‌లో పాకిస్థాన్ జట్టు తమ ఓటముల పరంపరను కొనసాగిస్తోంది. ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్‌లో 47 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. 267 పరుగుల వెనుకంజతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ 220 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో అఘా సల్మాన్ 63 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్పిన్నర్ జాక్ లీచ్ 4 వికెట్లు పడగొట్టగా, అట్కిన్‌సన్ 2 వికెట్లు, కార్సే 2 వికెట్లు సాధించారు. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 823 పరుగులకు భారీ స్కోరు చేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ 317 పరుగులుతో ట్రిపుల్ సెంచరీ చేసి మెరవగా, జో రూట్ 262 పరుగులతో డబుల్ సెంచరీ చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని చవిచూసిన పాకిస్థాన్ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టెస్టు చరిత్రలోనే తొలి ఇన్నింగ్స్‌లో 550 పరుగులకు పైగా చేసినప్పటికీ, ఆ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయిన తొలి జట్టుగా పాక్ నిలిచింది. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. పాకిస్తాన్ కంటే ముందు ఏ జట్టూ కూడా మొదటి ఇన్నింగ్స్‌లో అంత భారీ స్కోర్ సాధించి ఆ మ్యాచ్‌ను కోల్పోలేదు. అదే విధంగా గత 40 నెలలుగా పాకిస్థాన్ కనీసం ఒక్క టెస్టు మ్యాచ్‌లో కూడా గెలవలేదు. చివరిగా 2021లో రావల్పిండి వేదికగా దక్షిణాఫ్రికాపై టెస్టు మ్యాచ్ విజయాన్ని పాక్ నమోదు చేసింది. అప్పటి నుండి 11 మ్యాచ్‌లు ఆడిన పాక్ జట్టు 2 డ్రాలు, 9 ఓటములతో ఘోరంగా విఫలమైంది. అంతేకాకుండా ఈ ఓటమితో వరల్డ్ టెస్టు క్రికెట్ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ చివరి స్థానానికి పడిపోయింది.

## ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ టోర్నీలో.. భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఓటమిపాలయ్యారు. భారత్ స్టార్ లక్ష్య సేన్‌తో పాటు, కిరణ్‌జార్జి, మాళవిక, ఉన్నతి హుడా, ఆద్యా-సతీశ్ కుమార్, రుతూపర్ణ-శ్వేతాపర్ణ ద్వయం పరాజయం చెందారు. ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నమెంట్‌లో లక్ష్యసేన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగాడు. తొలి రౌండ్‌లో ప్రత్యర్థి డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గేమ్కే నుండి వాకోవర్ దొరకడంతో పాటు, లక్ష్యసేన్ నేరుగా ప్రికార్వర్టర్ ఫైనల్లో బరిలోకి దిగాడు. ఏడో సీడ్, చైనీస్ తైపీకి చెందిన చౌ టియెన్ చెన్‌తో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రికార్వర్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 21-19, 18-21, 15-21తో ఓడిపోయాడు. మరో భారత్ ప్లేయర్ కిరణ్ జార్జి కథ కూడా ముగిసింది. ఐదో సీడ్, ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీతో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 17-21, 8-21తో ఓటమి చవి చూశాడు

# విండీస్ మహిళల ఘన విజయం



## బెంబేలెత్తిన బంగ్లాదేశ్ టీమ్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ మహిళల ఆల్ రౌండ్ ప్రదర్శనకు బంగ్లాదేశ్ బెంబేలెత్తిపోయింది. దీంతో టి20 ప్రపంచ కప్‌లో భాగంగా దుబాయ్‌లో జరిగిన గ్రూప్ బి లీగ్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన కరేబియన్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 39 పరుగులు, 4 ఫోర్లు మాత్రమే చేసి రాణించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్పిన్నర్ కరిష్మా రమ్‌హరక్ (4-0-17-4) ఉచ్చులో బంగ్లా బ్యాటర్లంతా కుదేలయ్యారు.


అఫీ ఫ్లెచర్ 2 వికెట్లు తీసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 12.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 104 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్, ఓపెనర్ హెలీ మాథ్యూస్ 22 బంతోల్లో 34 పరుగులు, 6 ఫోర్లు, స్టెఫానీ టేలర్ 29 బంతుల్లో 27 పరుగులు చేసి తొలి వికెట్‌కు 7.3 ఓవర్లలో 52 పరుగులు జోడించి శుభారంభమిచ్చారు.

షెర్మయిన్ 16 బంతుల్లో 21 పరుగులు, డియాండ్రా డాటిన్ 7 బంతుల్లో 19 పరుగులతో నాటౌట్‌గాను మిగిలిన పనిని పూర్తి చేశారు. బాంగ్లా బౌలర్లలో నహీదా అక్తర్, మారుఫా అక్తర్ చెరో వికెట్ తీశారు.

## ఏసియన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏషియన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుషుల జట్టు కాంస్య పతకం దక్కించుకుంది. సెమీ ఫైనల్స్‌లో భారత్ 0-3 తేడాతో చైనీస్ తైపీ చేతిలో ఓటమిపాలైంది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో దిగ్గజ టేబుల్ టెన్నిస్ ఆటగాడు కమల్ 7-11, 10-12, 9-11తో ప్రపంచ నంబర్ 7 లిన్ యున్ జుపై ఓటమిచవి చూశాడు. ఆ తర్వాత జరిగిన గేమ్‌లో మానవ్ థక్కర్ 9-11, 11-8, 3-11, 11-13తో కావో చెంగ్ జుయిపై ఓడాడు. మూడో రౌండ్‌లో హర్మీత్ దేశాయ్ 6-11, 9-11, 7-11తో హువాం గ్ యన్ చెంగ్‌పై పరాజయంతో చైనీస్ తైపీ విజయం ఖరారైంది. ప్రతిష్టాత్మక టోర్నీలో భారత్ పురుషులు మహిళల జట్ల ప్రదర్శన పట్ల జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.